


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-1-2026 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 352 పేజీలు: 12 వెల: 6.50


**గాజా శాంతి మండలి**
**దావోస్ వేదికగా ట్రంప్ ప్రకటన** 9లో

**చంద్రునిపై హోటల్!**
**ముందుకొచ్చిన యుఎస్ స్టార్టప్**






# ప్రతి పెట్టుబడికి భద్రత!

**యువశక్తి, సమర్థ నాయకత్వం, పాలసీలతో పరిశ్రమల ఏర్పాటుకు భారత్‌లో అవకాశాలు**

**2025 దావోస్ ఎంఓయుల్లో ఇప్పటికే రూ. 2.50 లక్షల కోట్ల పెట్టుబడులు గ్రౌండింగ్**

**టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో సిఎం చంద్రబాబు**



గురువారం దావోస్‌లో సిఎం చంద్రబాబుతో భేటీ అయిన టాటాసన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్

**విజయవాడ,జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పెట్టే ప్రతి పెట్టుబడికి తమ ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. ముఖ్య మంత్రి చంద్రబాబుతో టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మర్యాదపూర్వక గురువారం భేటీ అయ్యారు. ఈసందర్భంగా యువశక్తి, సమర్థ నాయకత్వం, పాలసీలకారణంగా నేడు ప్రతీ రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు అవకాశాలు పెరుగుతున్నాయని చంద్రశేఖరన్‌తో సిఎం తెలిపారు. వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజ కంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను పంచుకున్న టాటా సన్స్ ఛైర్మన్ విశాఖలో టిసిఎస్ డెవల్మెంట్ సెంటర్, అమరావతి క్వాంటం వాలీ, కర్నూలులో తలపెట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై చర్చించారు. ఈ క్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణ, టాటా ట్రస్ట్ నుంచి ప్రత్యేకంగా అధికారులను పంపి దీనిపై చర్చిద్దామని చంద్రశేఖరన్ సిఎం చంద్రబాబుకు చెప్పారు. రాష్ట్రంలో టాటా గ్రూపు చేపట్టిన టూరిజం ప్రాజెక్టులు వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌ను కోరారు. రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్ సిటీలు నిర్మించే ఆలోచనలో ఉన్నామని ఈ రంగంలో పెట్టుబడులకు అవకాశాలను పరిశీలించాలని సిఎం కోరారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలన్నారు. అన్నింటినీ సమీక్షించి ప్రాజెక్టుల పూర్తికి సహకరిస్తామన్న టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ ఈ ఏడాది దావోస్ పర్యటనపై సిఎంని అడిగి చంద్రశేఖరన్ తెలుసుకున్నారు.

ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తోన్న మార్పులు, పారిశ్రామికవేత్తల ఆలోచనలు తెలుసుకునేందుకు దావోస్ వేదిక ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎపిని గ్లోబల్ బ్రాండ్‌గా నిలిపేందుకు, కొత్త పాలసీలపై మార్కెట్ స్పందన అంచనా వేయడానికి ఈ పర్యటన ఎంతో దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. 2025 దావోస్ పర్యటనలో నిర్వహించిన చర్చలఫలితంగా ఇప్పటికే రూ. 2.50 లక్షల కోట్ల పెట్టుబడులు ఎపిలో గ్రౌండ్ అయ్యాయని సిఎం వెల్లడించారు. ఈ ఏడాది దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రిని అడిగి చంద్రశేఖరన్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా >>2



గురువారం దావోస్‌లో క్యాప్ జెమిని సిఇఒ ఐమన్ ఎజట్‌తో భేటీ అయిన మంత్రి లోకేష్

## విశాఖలో ఇంటిగ్రేటెడ్ ఐటి డెవలప్‌సెంటర్ ఏర్పాటు చేయండి

**క్యాప్ జెమిని సిఇఒ ఐమన్ ఎజట్‌కి మంత్రి లోకేష్ విజ్ఞప్తి**

**విజయవాడ, జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** క్యాప్ జెమిని సిఇఒ ఐమన్ ఎజ్జట్‌తో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఐటి హబ్‌గా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఇంటిగ్రేటెడ్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్, జిసిసి, వర్టికల్ బిపిఎం కేంద్రాన్ని ఏర్పాటుచేయండి. డిజిటల్ టాలెంట్ పైప్‌లైన్ కో డెవలప్‌మెంట్, ఎమర్జింగ్ టెక్నాలజీ ల్యాబ్‌ల (ఎఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్) కోసం ఎపి విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం వహించండి. డీప్ టెక్, ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్‌లో స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్)తో కలిసి పనిచేయాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. క్యాప్ జెమిని సిఇఓ ఐమన్ ఎజ్జట్ స్పందిస్తూ... భారత్‌లో ఏఐ క్లౌడ్‌రెడీ వర్క్‌ఫోర్స్‌ను నిర్మించడానికి 45వేల మంది ఉద్యోగుల నియామక ప్రణాళిక రూపొందిం >>2

**సోషల్ మీడియాలో మైనర్లకు నిషేధం** 2లో



## జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**15 మంది మావోయిస్టులు మృతి**

**మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు**

**పతిరామ్ మాంజీపై రూ.5 కోట్ల రివార్డు**

**చర్ల, జనవరి22, ప్రభాతవార్త :** జార్ఖండ్ రాష్ట్రంలోని సింగ్‌భూమ్ జిల్లాలో కిరిభూమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు పతీరామ్ మాంజీ అలియాస్ పాటిల్ మాంజీ అలియాస్ అనల్ మాంజి తోపాటు మరో 14 మంది మావోయిస్టులు మృతిచెందారు. కొన్నేళ్లుగామావోయిస్టు కూటమిలో ఆనల్ కీలకంగా కొనసాగుతున్నాడు. భద్రతా బలగాలపై భారీ దాడులకు అతడే వ్యూహరచన చేసినట్లు సమాచారం. మావోయిస్టులఏరివేత కొనసాగుతున్న క్రమంలో చనిపోయిన మావోయిస్టుల సంఖ్య మరింతగా పెరుగుతోంది. కోబ్రా బెటాలియన్ 209తో ఈ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటికీ కాల్పులు కొనసాగుతున్నాయని ఆపరేషన్స్ ఐజి మైఖేల్ >>2



2లో

**మద్యం కుంభకోణం కేసు**
**విజయసాయి రెడ్డిపై ఇడి ప్రశ్నల వర్షం**

**ఏడు గంటలపాటు విచారణ**

**హవాలా, షెల్ కంపెనీలపై ఆరా**

**డిజిటల్ పేమెంట్స్ వసూళ్లపైనా..**

**మాజీ ఎంపీ స్టేట్‌మెంట్ రికార్డ్**

## డిసిసిబిలో 30 కోట్లు స్వాహా!

**నల్లపాడు శాఖలో భారీ ఆర్థిక మోసం**

**రెండు కేసులు.. ఐదుగురు నిందితుల అరెస్టు**

**గుంటూరు, జనవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి:** డిసిసిబి బ్యాంకులో అవకతవకలకు సంబంధించి బ్యాంకు అధికారులు ఇచ్చిన రెండు ఫిర్యాదులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సౌత్ డిఎస్పీ భానోదయ సమగ్ర దర్యాప్తు చేపట్టారు. ఈ రెండు కేసుల్లో బ్యాంకు ఉద్యోగులు, బ్యాంకు కమిటీ ఛైర్మన్, సభ్యులు, కోల్డ్‌స్టోరేజ్ యాజమానులు, మిర్చి వ్యాపారులు, నకిలీ మిర్చి రైతులు సుమారు 270 మంది నిందితులుగా ఉన్నారని పోలీసులు గుర్తించారు. ఈ రెండు కేసులకు సంబంధించి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులతోపాటు ముగ్గురు కోల్డ్‌స్టోరేజ్, మిర్చి వ్యాపారులను పోలీసులు అరెస్టు చేశారు. రెండు బృందాలతో ఈ రెండు కేసుల్లో దర్యాప్తు మరింత వేగవంతంగా సాగుతుందని ఎస్పీ తెలిపారు.

కాగా గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నల్లపాడు శాఖలో జరిగిన రూ.30 కోట్లకు పైగా భారీ ఆర్థిక మోసానికి సంబంధించి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సౌత్ డిఎస్పీ భానోదయ దర్యాప్తు చేపట్టి ఈరెండు ప్రధాన కేసులను నమోదు చేశారు. ఈ మోసంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, బ్యాంకు అప్పటి ఛైర్‌పర్సన్, కమిటీ సభ్యులు, కోల్డ్ స్టోరేజ్ యజమానులు, నకిలీ రైతులు కలిసి నేరపూరిత కుట్ర పన్ని, నకిలీ స్వయం సహాయక సంఘాలు, నకిలీ రైతులు, లేని మిర్చి నిల్వలపై తాకట్టు రుణాల మంజూరు చేయించి బ్యాంకు నిధులను అక్రమంగా దుర్వినియోగం చేసినట్టు దర్యాప్తులో తేలింది. దీనికి సంబంధించి మొదటి కేసుగా డిఆర్‌డిఎ, ఎంఇపిఎంఎ, జెఎండి పథకాల కింద నకిలీ స్వయం సహాయ సంఘాలు, నకిలీ రైతుల పేర్లపై రుణాలు, అలాగే ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా దీర్ఘకాలిక రుణాలు మంజూరు చేసి మొత్తం రూ, 22, 25, 54.309 మేరకు డిసిసిబి బ్యాంకుకు నష్టం కలిగిందని గుర్తించారు. ఈ కేసులో ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను అరెస్టు చేసి, జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించారు. అప్పటి డిసిసిబి బ్యాంకు నల్లపాడు బ్రాంచి మేనేజర్ దేవరకొండ అరుణకుమారి, డిసిసిబి బ్యాంకు సెంట్రల్ కమిటీ సభ్యుడు ధూమావత్ గోవింద్ నాయక్ ఉన్నారు.

కాగా రెండో కేసుకు సంబంధించి కోల్డ్ స్టోరేజ్‌ల్లో లేని మిర్చి నిల్వలకు సంబంధించి >>2

## చింతలపూడి పూర్తి చేస్తాం

**ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు నీరు అందిస్తాం**

**జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



గురువారం ఇరిగేషన్ శాఖపై సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల

**విజయవాడ.జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** చింతలపూడి ఎత్తిపోతల పథకంపై తమకు చిత్తశుద్ధి ఉందని, దీనిని పూర్తి చేయడం ద్వారా ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు నీరందిస్తామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి విజయవాడ క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. చింతలపూడి పనులను పూర్తి చేయాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ పథకానికి ఉన్న అడ్డంకులను అధిగమించేలా చంద్రబాబు చొరవతీసుకుంటున్నారని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో 40శాతంకు పైగా పనులు పూర్తి చేస్తే, వైసిపి పాలనలో పూర్తిగా పనులను నిలిపేశారని విమర్శించారు. ఎన్జీటి 3నెలల్లో పర్యావరణ అనుమతులు తీసుకోవాలని సూచించినా వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. జగన్ పాలనా నిర్లక్ష్యం కారణంగానే చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు నిలిచిపోయాయని ఆవేదన చెందారు. వరదల సమయంలో 90 రోజుల పాటు 53.50 టిఎంసిల నీటిని ఎత్తిపోసేలా గత టిడిపి ప్రభుత్వం ప్రాజెక్టుకు రూపకల్పన చేసినట్లు వివరించారు. ఇంత గొప్ప ఎత్తిపోతల పథకాన్ని జగన్ నిర్లక్ష్యం చేసి నీరుగార్చడం దారుణమన్నారు. చింతలపూడి పూర్తయితే పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాల మెట్టప్రాంతాలకు సాగు, తాగు నీరు సమస్య తీరుతుందన్నారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, ప్రాజెక్ట్ సిఇ, ఎస్ఇ, ఇఇ లు పాల్గొన్నారు.

## లోయలో పడ్డ ఆర్మీ వాహనం

**10 మంది సైనికులు మృతి**

**మరో ఆరుగురికి గాయాలు**

**ఉధంపూర్ ఆస్పత్రికి తరలింపు**

**కాశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘటన**

9లో



## కర్ణాటకలోనూ గవర్నర్ సీన్ రిపీట్

**రెండు వ్యాక్యాలు చదివి అసెంబ్లీ నుంచి వాకౌట్**

**బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం**

## ఈసారి స్మార్ట్ అగ్రికల్చర్ బడ్జెట్

**వ్యవసాయానికి రూ.1.50 లక్షల కోట్లు**

**2025-26 కంటే రూ.13 లక్షల కోట్లు ఎక్కువ**

**డిజిటల్ మార్కెట్‌ల బలోపేతమే లక్ష్యం**

**2026-27 అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదనలు**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** వచ్చే 2026-27 బడ్జెట్‌లో ప్రధానంగా సంప్రదాయ సాగు విధానాల నుంచి సాంకేతికత ఆధారిత స్మార్ట్ అగ్రికల్చర్ వైపు తీసుకెళ్లే మార్పును లక్ష్యంగా కేంద్రం పెట్టుకుంది. తాత్కాలిక సబ్సిడీలకు పరిమితం కాకుండా ఉత్పాదకత, స్థిరత్వం, మార్కెట్ ఆధారిత వృద్ధి దిశగా వ్యవసాయాన్ని తీసుకెళ్లే విధాన నిర్ణయాలు ఈ కొత్త బడ్జెట్‌లో రూపకల్పన చేస్తోంది. ఈ నేపథ్యంలో 2026-27 కేంద్ర అంచనా బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మద్దతును పెంచడానికిగాను దాదాపు రూ.1.50 లక్షల కోట్ల మేర కేటాయింపులు జరపనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత 2025-26 అంచనా బడ్జెట్‌లో కేంద్రం రూ.1.37 లక్షల కోట్లు కేటాయింపులు చేసింది. దీనికన్నా ఈ సారి రూ.13 లక్షల కోట్లు అదనంగా కేటాయించనున్నట్లు సమాచారం. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖలోని ఒక సీనియర్ అధికారి వెల్లడించిన వివరాలు ప్రకారం ఈసారి బడ్జెట్‌లో సబ్సిడీ సంస్కరణలు, డిజిటల్ వ్యవసాయం, క్లైమేట్ రెసిలియంట్ పద్ధతులు, కోల్డ్‌చైన్ ఫుడ్ ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన ప్రాధాన్యతలుగా ఉండనున్నాయి. పశుపోషణ, మత్స్య సంపద, ఉద్యానవనాల వంటి అనుబంధ రంగాలపై దృష్టి పెట్టడంద్వారా రైతుల ఆదాయాలను గణనీయంగా పెంచేందుకు చర్యలు చేపడుతుంది. కేంద్రబడ్జెట్ కోసం ప్రాథమిక నివేదికలు, అంచనాల ఆధారంగా కేటాయింపుల పెంపుదల, డిజిటల్ స్వీకరణ, వాతావరణ స్థితి స్థాపక పద్ధతుల ద్వారా వ్యవసాయ రంగం బలోపేతంపై దృష్టి సారిస్తోంది.


ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద ప్రత్యక్ష నగదు ప్రయోజనాల కింద ప్రస్తుతం ఇస్తున్న రూ.6 వేల ఆర్థిక సాయాన్ని రూ.8 వేలకు పెంచడం ద్వారా చిన్న, సన్నకారు రైతులకు మద్దతు ఇవ్వనుంది. అలాగే కొత్త బడ్జెట్‌లో వ్యవసాయ రుణాన్ని పెంచే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. పాడి పరిశ్రమ, మత్స్య, పశుసంవర్ధక రంగాలకు రుణాలను మరింత అందుబాటులోకి తీసుకు రావడంపై దృష్టి సారించి, పూచీకత్తు లేని రుణాల పరిమితిని పొడిగించనుంది. ముఖ్యంగా నకిలీ విత్తనాల అమ్మకాలను అరికట్టడం, రైతు లను నష్టాల నుండి రక్షించడానికి రూ.30 లక్షల వరకు జరిమానా మరియు 3 సంవత్సరాల జైలు శిక్ష విధించడం లక్ష్యంగా ప్రభుత్వం కొత్త విత్తన చట్టాన్ని ప్రవేశపెట్టనుంది. దీంతో పాటు, మెరుగైన నాణ్యత గల, తెగులు నిరోధక, అధిక దిగుబడినిచ్చే విత్తనాలపై జాతీయ మిషన్ వైపు ముందుకు సాగడం, మౌలిక సదుపాయాలు, శీతలీకరణ, గిడ్డంగులను పెంచడం. పంటకోత తర్వాత నష్టాలను తగ్గించడానికి అవసరమైన చర్యలు తీసుకోనుంది. మెరుగైన ధరల కోసం మరిన్ని మండీలను ఈనామ్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానించడం, సాంకేతికత, స్థిరమైన డిజిటల్ వ్యవసాయం (అగ్రిస్టాక్) అందుబాటులోకి తీసుకురానుంది. సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి రైతు డేటా, భూమి రికార్డులు మరియు మార్కెట్ ప్లాట్ ఫారమ్‌ల ఏకీకరణతో సహా డిజిటల్ కార్యక్రమాలకు నిధులను అందించడంలో ప్రధాన ప్రోత్సాహకాలు ఇవ్వనుంది.

## ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తా!

**స్పీకర్‌కున్న అభ్యంతరమేంటి?**

**మాజీ సిఎం వైఎస్ జగన్ ప్రశ్న**

**రీసర్వేలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ అంటూ విమర్శలు**



**విజయవాడ, జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** అధికార కూటమి ప్రభుత్వ అక్రమాలను, తప్పుడు పనులను సభలో ఎండగట్టాలంటే ప్రతిపక్ష హోదా తప్పనిసరి అని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ వ్యాఖ్యానించారు. తనకు ప్రతిపక్ష నేత హోదా కల్పిస్తే తప్ప అసెంబ్లీలో అడుగుపెట్టే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని విమర్శించారు. యేడాది తర్వాత పాదయాత్ర చేపట్టి ప్రజల్లోనే ఉంటానని పునరుద్ఘాటించారు. తన ఎమ్మెల్యేలు సభకు రాకపోవడంపై స్పీకర్ వ్యాఖ్యలకు జగన్ తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరమిచ్చారు. ఆంధ్రప్రదేశ్ >>2



## జగన్‌ది క్రిమినల్ క్రెడిట్ చోరీ

**మంత్రి అనగాని సత్యప్రసాద్**

**విజయవాడ, జనవరి 22 ప్రభాతవార్త ప్రతినిధి:** అబద్దాలను అలవాటుగా చేసుకున్న మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మరోసారి భూములు, రీ సర్వేపై అసత్యపు విషంకక్కారని రెవెన్యూ, శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రీసర్వేను2018లోనే జగ్గయ్య పేట మండలంతక్కెళ్లపాడు గ్రామంలో టిడిపి ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. అప్పుడే రీ సర్వేను అత్యాధునిక టెక్నాలజీతోచేసేందుకు ఆర్వోఆర్ చట్టంలో మార్పులు తీసుకువస్తూ గెజిట్ నోటిఫికేషన్ఇచ్చారని చెప్పారు. కానీ జగన్‌మాత్రం తానే రీ సర్వేను కనిపెట్టినట్లు క్రిమినల్ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని విమర్శించారు.

23-1pg2exHMNWJQE 2_23-1pg2exHMNWJQE.qxd 23/Jan/26 12:24 AM Page 1





గురువారం దావోస్‌లో మంత్రి లోకేష్‌ను సత్కరిస్తున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి

# దావోస్‌లో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో మంత్రి నారా లోకేష్ భేటీ

**విజయవాడ.జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** దావోస్ పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేష్.. అక్కడే ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్యారంగంలో సంస్కరణలు, ఐటీ రంగ అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ వంటి అంశాలపై వీరిద్దరూ చర్చించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాలు వేర్వేరుగా పోటీపడుతున్నప్పటికీ, పరస్పర సహకారం, సమన్వయంతో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నిలవగలవన్న నమ్మకాన్ని లోకేశ్ వ్యక్తం చేశారు. వీరిద్దరి భేటీకి సంబంధించిన ఫోటోలను మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.ఇక ఈసమావేశంలో మంత్రి నారా లోకేష్ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని మంగళగిరి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి కూడా మంత్రి లోకేష్‌ను ఆత్మీయంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ఎడ్యుకేషన్ మోడల్, దాని ద్వారా వస్తున్న ఫలితాలపై సిఎం రేవంత్ ఆసక్తిగా తెలుసుకున్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సిఎం రేవంత్ రెడ్డి మంత్రి లోకేష్‌కు వివరించారు. ముఖ్యంగా స్కిల్ డెవలప్మెంట్ రంగంలో టాటా సంస్థల సహకారంతో ఐటీఐలను ఆధునిక స్కిల్ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని మంత్రి లోకేష్‌ను ఆహ్వానించారు. అలాగే ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్కసారలమ్మ దేవస్థానం అభివృద్ధి పనుల గురించి సిఎం వివరించారు. కోట్లాది మంది భక్తులు దర్శించుకునే ఈ ప్రాంతంలో వందల కోట్ల రూపాయలతో రహదారులు, మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం చూపని చొరవతో ఆలయ ప్రాంతాన్ని ఆధునికంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడుల ఆకర్షణలో తెలుగు రాష్ట్రాలు పోటీపడుతూనే, ఒకదానికొకటి సహకరిస్తే దేశానికే ఆదర్శంగా నిలవగలవని ఇరు నేతలు అభిప్రాయపడ్డారు. విద్య, ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ వంటి రంగాల్లో పరస్పర అనుభవాలను పంచుకుంటూ ముందుకు సాగాల్సి న అవసరం ఉందని వారు పేర్కొన్నారు. పరస్పర సహకారంతోనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి సాధిస్తాయని, పెట్టుబడుల సాధనలో కొత్త దిశానిర్దేశం చేయగలవని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రతి పెట్టుబడికి భద్రత!

>> ముఖ్యమంత్రి స్పందిస్తూ... మూడు రోజుల పాటు నిర్వహించిన వేర్వేరు సమావేశాల ద్వారా గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ, ఎఐ, అగ్రికల్చర్, టూరిజం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న విజయాలను వివరించారు. గతంతో పోలిస్తే భారత్ పట్ల ప్రపంచ దిగ్గజ కంపెనీలు మరింత ఆసక్తి చూపుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. యువశక్తి, సమర్థ నాయకత్వం, అనుకూల విధానాల కారణంగా నేడు ప్రతి రంగంలో భారత్‌లో కంపెనీల స్థాపనకు విస్తృత అవకాశాలు పెరిగాయని సిఎం చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రపంచ దిగ్గజకంపెనీల ఆలోచనలు, తన అనుభవాలను టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ ముఖ్యమంత్రితో పంచుకున్నారు. విశాఖలో టిసిఎస్ డెవలప్‌మెంట్ సెంటర్, అమరావతిలో క్వాంటం వాలీ, కర్నూలులో ప్రతిపాదించిన సోలార్ పవర్ ప్రాజెక్టుల పురోగతిపై ఇరువురి మధ్య చర్చజరిగింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టే కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేకంగా టాటా ట్రస్ట్ నుంచి అధికారులను పంపి చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని చంద్రశేఖరన్ తెలిపారు. రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపడుతున్న టూరిజం ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలో మూడు స్పోర్ట్స్‌సిటీల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఈ రంగంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని టాటా గ్రూపును సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రంలో టాటా గ్రూప్‌నకు సంబంధించిన అన్నిప్రాజెక్టులను వేగవంతంచేయాలని సిఎం విజ్ఞప్తి చేయగా, వాటన్నింటినీ సమీక్షించి ప్రాజెక్టుల పూర్తికి సహకారం అందిస్తామని టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ హామీ ఇచ్చారు.

**4 రోజులు...36కు పైగా సమావేశాలు**

నాలుగు రోజుల దావోస్ పర్యటన ముగించుకుని గురువారం సాయంత్రం సిఎం చంద్రబాబు స్వదేశానికి బయల్దేరారు. శుక్రవారం ఉదయం 8.25 నిమిషాలకు హైదరాబాద్‌కు చేరుకున్న అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర సచివాలయానికి వెళ్తారు. మొత్తంగా నాలుగు రోజుల దావోస్ పర్యటనలో 36కు పైగా సమావేశాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఇజ్రాయెల్, యుఎఇ, స్విట్జర్లాండ్ దేశాల ప్రతినిధులతో 3 సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రపంచ ఆర్థిక సదస్సు వేదిక వద్ద ఆర్సెలార్ మిట్టల్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, గూగుల్ క్లౌడ్ సిఇఒ థామస్ కురియన్, ఐబిఎం సిఇఒ అర్వింద్ కృష్ణ సహా 16 దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. 9కిపైగా సెషన్స్, సమావేశాలకు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను మరింత విస్తరించేందుకు రాష్ట్రంలో అమలు చేస్తున్న వివిధ పాలసీలను అంచనా వేసేందుకు కూడా వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు దోహదం చేసిందని సిఎం అభిప్రాయపడ్డారు. తన పర్యటనలో యూరప్‌లోని తెలుగు ప్రజలతో మమేకం అవుతూ తెలుగు డయాస్పోరా ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపారు. దావోస్ వేదికగా జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులకూ ప్రత్యేక ఇంటర్వ్యూలు ఇచ్చారు.

## సామూహిక ఆత్మహత్యకు యత్నించిన కుటుంబం

**జగద్గిరిగుట్ట, జనవరి 22, ప్రభాతవార్త :** జగద్గిరిగుట్ట ఇబ్బందులు తాళలేక కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషాద సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సీఐ బి. వెంకటేశం తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీ చిత్తూరు జిల్లా మదనపల్లెకు చెందిన సతీష్‌కుమార్ కొన్నేళ్ల క్రితం నగరానికి వచ్చి ఆల్విన్ కాలనీ సమీపంలోని విజయనగర్ కాలనీలో భార్య ఆమని, కుమారుడు నితిష్‌కుమార్, కుమార్తె శ్రీ జావళి (18)తో నివాసముంటున్నాడు. సతీష్ కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తీవ్ర మనస్తాపానికి గురై కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాడు. రెండు రోజుల క్రితం దివ్యాంగురాలైన కుమార్తెను చంపేశారు. మిగితా ముగ్గురూ బుధవారం చేతులు కోసుకొని ఆత్మహత్యకు యత్నించారు. ఈ విషయాన్ని నితీశ్ తన స్నేహితుడు భాస్కర్‌కు సమా చారం అందించాడు. దాంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాణా పాయ స్థితిలో ఉన్న ముగ్గురిని స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా వారు చికిత్స పొందుతున్నారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.





గురువారం దావోస్‌లో బ్లాక్ స్టోన్ చైర్మన్ స్టీఫెన్‌తో మంత్రి లోకేష్ భేటీ

# సోషల్ మీడియాలో మైనర్లకు నిషేధం

## ఆస్ట్రేలియా తరహాలో ఆంక్షలు విధిస్తాం

## ఆదిశగా ఆలోచనలు చేస్తున్నాం

## దావోస్ వేదికగా మంత్రి లోకేష్ ప్రకటన

**విజయవాడ, జనవరి 23,ప్రభాతవార్తప్రతినిధి:** ఆస్ట్రేలియా తరహాలో 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆలోచిస్తోందని ఎపి మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఈ విషయాన్ని దావోస్‌లో ఎపి మంత్రి నారా లోకేష్ వెల్లడించారని ఓ వెబ్‌సైట్ ప్రస్తావించింది. పిల్లల భద్రత దృష్ట్యా కఠిన చట్టాలు తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ తరహా ఆంక్షలపై కేంద్రం ఇంకా స్పష్టత ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు చట్టపరమైన, సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం 16 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా వాడకుండా నిషేధం విధించింది. ఈ చట్టం ఇప్పటికే అమల్లోకి రావడంతో.. భారత్‌లో కూడా అమలు చేస్తే బావుంటుందనే వాదన తెరపైకి వచ్చింది. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్ట్రేలియా తరహాలోనే 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాను బ్యాన్ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు చర్చ జరుగుతోంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో.. ఎపి ఐటీ, విద్యాశాఖ మంత్రి ఈ విషయాన్ని తమతో చెప్పినట్లుగా లోకేష్ బ్లూమ్ బర్గ్ అనే న్యూస్ వెబ్‌సైట్‌తో పాటే మరికొన్ని వార్తాసంస్థలు వెల్లడించాయి.ఆస్ట్రేలియాలో ఉన్న అండర్16 చట్టాన్ని మేము అధ్యయనం చేస్తున్నాము. అవును మేము ఒక బలమైన చట్టాన్ని తీసుకురావాలని నమ్ముతున్నాము అని నారా లోకేష్ దావోస్‌లో జరిగిన ప్రపంచ ఎకనామిక్ ఫోరమ్‌లో వారితో చెప్పినట్లుగా బ్లూమ్ బర్గ్ తెలిపింది. కొంత వయస్సు (టీనేజర్లు) లోపు పిల్లలు సోషల్ మీడియాలో ఉండకూడదని నేను గట్టిగా భావిస్తున్నాను. వారు ఏమి చూస్తున్నారో వారికి అర్థం కాదు. భారతదేశంలో ఇప్పటికే మైనర్లు సోషల్ మీడియాను యాక్సెస్ చేయడానికి తల్లిదండ్రుల నుంచి నియంత్రణ ఉంది. అయితే ఈ విషయంలో విస్తృతమైన ఆంక్షలపై కేంద్రం ఇంకా ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు అన్నారు.

# ఐటి డెవలప్‌సెంటర్ ఏర్పాటు చేయండి

>> చినట్లు చెప్పారు. ఏఐఆధారిత నిర్వహణసేవలు, ఆటోమోటివ్, ఏరోస్పేస్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ ఆధునీకరణ, నియంత్రిత రంగాలకు సైబర్ భద్రతపై దృష్టిసారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఐమన్ ఎజ్జట్ చెప్పారు.

**మిక్స్డ్ యూజ్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెట్టండి**

బ్లాక్ స్టోన్ చైర్మన్, సిఇఒ, సహ వ్యవస్థాపకుడు స్టీఫెన్ ఎ.స్క్వార్జ్‌మాన్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఎంబసి ఆఫీస్ పార్క్స్, నెక్సస్ సెలక్ట్ ట్రస్ట్ వంటి సంస్థల ద్వారా విశాఖపట్నంలో గ్రేడ్ ఎ ఆఫీస్ స్పేస్, ఇంటిగ్రేటెడ్ మిక్స్‌డ్ యూజ్ డెవలప్‌మెంట్‌లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి. మ్యానుఫ్యాక్చరింగ్ లెడ్ సప్లయ్ చైన్స్, పోర్టు లింక్డ్ లాజిస్టిక్స్, రీజనల్ డిమాండ్‌ను లక్ష్యంగా చేసుకుని చెన్నై - బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (సిబిఐసి), విశాఖపట్నం- చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్ (విసిఐసి)ల పరిధిలో ఇండస్ట్రియల్, లాజిస్టిక్ పార్కుల అభివృద్ధిపై దృష్టిసారించండి. పెరుగుతున్న పట్టణీకరణ, వ్యవస్థీకృత రిటైల్ వృద్ధి, కార్యాలయాల ఆధారిత వినియోగాన్ని అందిపుచ్చుకోవడానికి, అమరావతితో సహా ఆంధ్రప్రదేశ్‌లోని ప్రధాన పట్టణకేంద్రాల్లో సంస్థాగతస్థాయి రిటైల్, బహుళవినియోగ ఆదాయాన్ని సృష్టించే వాణిజ్య సముదాయాల ఏర్పాటును పరిశీలించండి. తీరప్రాంత కనెక్టివిటీ, స్కేలబుల్ విద్యుత్ లభ్యత, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ హబ్‌గా ఉన్న విశాఖపట్నంలో హైపర్‌స్కేల్ డేటాసెంటర్ పెట్టుబడులను పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. బ్లాక్ స్టోన్ చైర్మన్ స్టీఫెన్ ఎ. స్క్వార్జ్‌మాన్ స్పందిస్తూ... పంచశీల్ రియల్టీతో కలిసి, నవీ ముంబైలో సుమారు 500 మెగావాట్ల హైపర్‌స్కేల్ డేటాసెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేస్తున్నామని, దీనిపై సుమారు రూ.20వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

**ఆర్‌టిఐహెచ్‌తో కలిసి స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించండి**

టెక్ మహీంద్ర సిఇఒ ఎండి మోహిత్ జోషీతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్‌లో భేటీ అయ్యారు. విజయవాడలో టెక్ మహీంద్ర ఐటీ క్యాంపస్ (5నుంచి 10వేలమంది ఉద్యోగులతో), విశాఖపట్నంలో డెలివరీ విస్తరణ పనులను వేగవంతం చేయండి. ఏఐ ఎంఎల్, క్లౌడ్ ఐఒటి, సైబర్ సెక్యూరిటీ, ఇండస్ట్రీ 4.0 కోసం విజయవాడ లేదా వైజాగ్‌లో టెక్ మహీంద్రా స్కిల్లింగ్ క్యాంపస్ ఏర్పాటు చేయండి. ఎపి బేస్డ్ టెక్నాలజీ స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం, స్కేల్ చేయడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టిఐహెచ్)తో భాగస్వామ్యం వహించండి. స్మార్ట్ మ్యానుఫ్యాక్చరింగ్, అడ్వాన్స్‌డ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్‌పై దృష్టిసారించి తిరుపతి ఐఐటీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి. టెక్ మహీంద్రా-స్ట్రేంజ్‌వర్క్స్‌తో అనుసంధానించిన అమరావతి క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయండి. ఏఐ ఎంఎల్, క్వాంటం టెక్నాలజీల్లో ఆచరణాత్మక శిక్షణ, అప్లైడ్ రీసెర్చ్, టాలెంట్ పైప్‌లైన్ కోసం ఎపిలోని విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మోహిత్ జోషి స్పందిస్తూ... టెక్ మహీంద్రా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రవ్యాప్త సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (ఎపిసిఎస్ఒసిని) నెలకొల్పిందని తెలిపారు. ఎపి తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని మోహిత్ జోషి పేర్కొన్నారు.

## 30 కోట్లు స్వాహా!

>> నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ రైతుల పేర్లపై తాకట్టు రుణాలు పొందటం ద్వారా రూ.8,34,46,000 మేరకు బ్యాంకు నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో ఎ1గా మిర్చి వ్యాపారి బచ్చనబోయిన రామచంద్రరావు, ఎ2గా రాఘవేంద్ర కోల్డ్ స్టోరేజ్ మేనేజర్ వణుకూరి వెంకటేశ్వరరెడ్డి, ఎ589గా రాఘవేంద్ర కోల్డ్‌స్టోరేజ్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శివ నాగిరెడ్డిలను అరెస్టు చేశారు. ఈ రెండు కేసుల్లో ఇప్పటి వరకు మొత్తం 270 మందిని నిందితులుగా గుర్తించగా, వారిలో అయిదుగురు ప్రధాన నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. మిగిలిన నిందితులపై దర్యాప్తు కొనసాగుతుందని గుంటూరు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు.

## మహిళా ప్రీమియర్‌లో గుజరాత్ జైంట్స్ గెలుపు

### 45 పరుగుల తేడాతో యూపివారియర్స్ ఓటమి

**వదోదర, జనవరి 22:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో 14 మ్యాచ్‌లో గుజరాత్ జైంట్స్ చెలరేగిపోయింది. 45 పరుగుల తేడాతో యుపి వారియర్స్‌జట్టుపై గెలిచి తన సత్తా చూపించింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ జట్టు ఎనిమిది వికెట్ల నష్టానికి 153 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన యూపి జట్టు 108 పరుగులకే పరిమితం కావడంతో గుజరాత్ మహిళలు 45 పరుగుల తేడాతో విజయం సాధించారు. గుజరాత్ జట్టులో సోఫీ డివైన్ 42 బంతుల్లో రెండు ఫోర్లు మూడు సిక్స్‌లతో 50 పరుగులుచేసి కీలక ఇన్నింగ్స్ ఆడింది. బెత్‌మూనీ 34 బంతుల్లో 38 పరుగులుచేసి రాణించగా దాని వ్యాట్ హాడ్జ్ 14, అనుష్కశర్మ 14, కష్వీగౌతమ్ 11 పరుగులుచేసారు. యూపి బౌలర్లలో క్రాంతిగౌడ్ 2, సోఫీ ఎకిల్‌స్టోన్ రెండు, దీప్తిశర్మ క్లోట్రయాన్ చెరొక వికెట్ తీసారు. యూపి వారియర్స్ హ్యాట్రిక్‌పై కన్నేసినా ఫలితం రాబట్టుకోలేకపోయింది. గుజరాత్ ఐదు మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలుసాధిస్తే ఇపుడు మూడో విజయం సాధించింది. లక్ష్యఛేదనలో యూపి 17.3 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌట్ అయింది. లిచ్‌ఫీల్డ్ 32, ట్రయాన్30 పరుగులుచేయగలిగారు. గుజరాత్ బౌలర్లలో రాజేశ్వరి గైక్వాడ్ మూడు, రేణుకాసింగ్,సోఫీ డివైన్ చెరొక రెండు వికెట్లు తీసారు. కష్వీగౌతమ్, ఆష్లీ గార్ట్‌నర్ తలొక వికెట్‌తీసారు.

## విజయసాయి రెడ్డిపై ఇడి ప్రశ్నల వర్షం

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన కేసులో మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఎదుట హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయంలో ముగ్గురు అధికారులతో కూడిన ఇడి బృందం.. రూ.3500 కోట్ల లిక్కర్ కుంభకోణంలో జరిగిన అవకతవకలపై మాజీ ఎంపీని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమంగా వచ్చిన నగదును విదేశాలకు తరలించడం, హవాలా, షెల్ కంపెనీలపై ఇడి ఆరా తీస్తోంది. డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు రూపకంగా ఎందుకు వసూలు చేశారని ఇడి ప్రశ్నించినట్లు సమాచారం. మద్యం పాలసీ రూపకల్పనపై మూడు సార్లు తన సమక్షంలోనే సిట్టింగ్‌లు జరిగాయని.. కానీ ఈ పాలసీతో తనకు సబంధం లేదని విజయసాయి రెడ్డి వాంగ్మూలం ఇచ్చినట్టు తెలుస్తోంది. విధాన నిర్ణయాల నుంచి రహస్య ఆర్థిక లావాదేవీలపై ఇడి ఆయనపై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఎపి సిట్ అధికారులు దర్యాప్తు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఇడి ఇసిఐఆర్ నమోదు చేసింది. ఈ స్కామ్‌లో భారీగా ఆర్థిక లావాదేవీలు జరిగాయని, షెల్ కంపెనీలకు అక్రమంగా నగదు తరలించారని, హైదరాబాద్ కేంద్రంగా మద్యం రూపకల్పన, భారీ స్థాయిలో అవినీతి జరిగిందని సిట్ గుర్తించింది. అయితే.. ఇందులో మనీలాండరింగ్ కోణం ఉందని ఇడి భావించింది. అందులో భాగంగానే విజయసాయిరెడ్డికి నోటీసులు పంపిన ఇడి.. వ్యక్తిగతంగా నేడు విచారణకు రావాల్సిందిగా పేర్కొంది.

# ఛత్తీస్‌గఢ్ స్టీల్‌ప్లాంట్‌లో భారీ పేలుడు

## ఏడుగురు మృతి, మరో పదిమందికి తీవ్రగాయాలు



**నయారాయ్‌పూర్, జనవరి 22:** స్టీల్ ప్లాంట్‌లో పేలుడు సంభవించింది. బొగ్గు కొలిమి అకస్మాత్తుగా పేలింది. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. మరో తీవ్రంగా పదిమంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బలోడా బజార్ జిల్లాలో గురువారం ఉదయం బకులాహిలోని రియల్ ఇస్పాట్ స్టీల్ ప్లాంట్ లో దుర్ఘటన జరిగింది. బొగ్గు కొలిమి ప్రాంతం చుట్టూ కొంతమంది కార్మి కులు శుభ్రపరిచే పనులు చేస్తుండగా అది పేలింది. మంటలు, దట్టంగా పొగలు చాలా దూరం వరకు కనిపించాయి. మండుతున్న బొగ్గు, అధిక వేడిమి వల్ల సుమారు ఏడుగురు కార్మికులు సజీవ దహనమయ్యారు. పది మందికిపైగా కార్మికులకు కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు పోలీసులు, అధికారులు ఆ స్టీల్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. కోల్డ్ ఫర్నేస్ పేలుడుపై దర్యాప్తు చేస్తున్నారు. ఆ ప్లాంట్‌లోని భద్రతా నిబంధనలను పరిశీలిస్తున్నారు. పేలుడు ధాటికి నల్లటిపొగ ఆకాశాన్ని కమ్మేసిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఫ్యాక్టరీలో మంటలు చెలరేగి భారీ ప్రమాదం జరిగిందని ప్రమాదానికి గల కారణాలను అన్వేషిస్తున్నట్లు జిల్లా అదికారులు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాల పాలయినవారిని అత్యవసర చికిత్సలకోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఫ్యాక్టరీలో భద్రతా లోపాలపైనా అధికారులు దర్యాప్తు_చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

23-01-2026, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం,ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం,ఉత్తరాషాఢ కార్తె
పంచమి తె.5.59
పూర్వాభాద్ర మ.2.33
వర్జ్యం : రా.7.06-9.14
దు.ఉ.8.56-9.41, 2) 12.42-1.27
శుభసమయం: ఉ.10.10-10.40,సా.5.30-6.00
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. ఇంటా బయటా అనుకూల కాలం. ఆభరణాలు కొనగోలు.

**వృషభం:** ఉద్యోగాలలో ఎదురైన ఆటంకాలను అధిగమిస్తారు. భూవివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**మిథునం:** అరుదైన ఆహ్వానాలు ఆశ్చర్యం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం:** కోర్టు కేసుల నుండి బయటపడుతారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**సింహం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు. పోటీ పరీక్షలలో విజయం.

**కన్య :** వృత్తి, ఉద్యోగాలలో మీ బుద్ధికుశలత బాగా లాభిస్తుంది. ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** సంతాన విషయమై ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తారు. క్రమశిక్షణను పాటించడం వలన లాభపడతారు.బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తారు.

**వృశ్చికం:** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూసేదిశగా ప్రయాణం సాగిస్తారు. వస్తు కొనుగోలు. నూతన కార్య క్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** ఒకానొక రహస్య సమాచారం తెలుసుకుంటారు. సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.వాహనసౌఖ్యం.

**మకరం:** జీవిత భాగస్వామితో చర్చలు జరిపి కొన్ని ముఖ్య నిర్ణయాలు చేస్తారు. యాత్రలు సంభవము.

**కుంభం:** విదేశీ వస్తువులు ఆకర్షణ నుండి బయటపడుటకు జాగ్రత్త వహించండి. ఆర్థిక పరిస్థితి అనుకూలం.సకాలంలో ఋణాలు తీరుతాయి.

**మీనం:** నూతన పెట్టుబడుల విషయంలో మెలుకువతో వ్యవహరించండి. వాహన సౌఖ్యం. కొన్ని అవ కాశాలు అప్రయత్నంగా కలిసివస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## గ్లోబల్ టాప్ వర్సిటీగా బ్రిటన్ ఆక్స్‌ఫర్డ్

### టాప్ 100 జాబితాలో బెంగళూరు ఐఐఎస్‌సి

**లండన్,జనవరి 22:** ప్రపంచ స్థాయిలో కంప్యూటర్ సైన్స్ పరంగా అత్యున్నత విద్యాప్రమాణాలున్న యూనివర్సిటీగా ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ నిలిచింది. అడ్వాన్సు కంప్యూటర్ విద్యలో యునైటెడ్ కింగ్‌డమ్ ఆధిపత్యాన్ని ఈ ర్యాంకింగ్ మరోసారి రుజువుచేసింది. 97.7 పాయింట్లతో ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ టాప్ ర్యాంకులో నిలిచింది. అమెరికా, యూరోప్ దేశాల్లోని అన్ని యూనివర్సిటీలకంటే ఆక్స్‌ఫర్డ్ టాప్‌లో నిలవడం గమనార్హం. అమెరికా, బ్రిటన్ దేశాలనుంచి ప్రతి ఐదింటిలో నాలుగు వర్సిటీలు టాప్ ర్యాంకుల్లో నిలిచాయి. ఈటిహెచ్ జ్యూరిచ్‌లో కూడా ఒక వర్సిటీ స్విట్జర్లాండ్‌నుంచి టాప్ ర్యాంకు సాధించింది. కంప్యూటర్ సైన్స్, రీసెర్చి ఇన్నొవేషన్‌లో వర్సిటీకి ఈ ర్యాంకు లభించింది. అలాగే పంజాబ్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ వైద్యవిద్య, ఆరోగ్యం కేటగిరీలో టాప్‌ర్యాంకులో సాధించింది. అలాగే బెంగళూరులోని ఐఐఎస్‌సి, అమిటి వర్సిటీ, జామియా మిలియా ఇస్లామియా వర్సిటీలు టాప్ గ్లోబల్ 100 యూనివర్సిటీల్లో స్థానం సాధించాయి. అయితే ఆసియాలోని చైనా, సింగపూర్, హాంకాంగ్, జపాన్, దక్షిణకొరియాలతో పోలిస్తే భారత్ ర్యాంకింగ్‌ల్లో వెనకబడింది.

# ప్రతిపక్ష హోదా ఇస్తే అసెంబ్లీకి వస్తా!

>> అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావడంపై వైసిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కీలక ప్రకటన చేశారు. ప్రతిపక్షహోదా ఇస్తేనే తనకు తగినంత సమయం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అసెంబ్లీలో ఏకైక ప్రతిపక్షంగా ఉన్న వైసిపికి ఆ హోదా ఇవ్వడానికి స్పీకర్‌కు ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. 'అసెంబ్లీలో ఉన్నది ఒక్కటే ప్రతిపక్షం, అది వైసిపి మాత్రమే. మిగతా పార్టీలన్నీ ప్రభుత్వంలో భాగస్వాములే. మరి మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వకుండా స్పీకర్ ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది ప్రజాస్వామ్యమా అని మీరు స్పీకర్‌ను ప్రశ్నించాలి" అని జగన్ అన్నారు. అసెంబ్లీకి హాజరుకాని ఎమ్మెల్యేలకు "పని చేయకపోతే జీతం లేదు" (నో వర్క్, నో పే) విధానం అమలు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిన్న లక్నో సదస్సులో సూచించిన నేపథ్యంలో జగన్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. వైసిపికి చెందిన 11 మంది ఎమ్మెల్యేలు 2024 నుంచి అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నారు.

**భూ సర్వేలో చంద్రబాబుది క్రెడిట్ చోరీ**

భూముల సమగ్ర రీసర్వే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారని జగన్ తీవ్రంగా ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం చేపట్టిన భూ రక్ష, భూ హక్కు పథకాలను చంద్రబాబు హైజాక్ చేశారని, ఈ బృహత్కార్యంలో ఆయన పాత్ర ఏమాత్రం లేకపోయినా ఘనతను దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. తన పాదయాత్ర సందర్భంగా రైతులు భూ వివాదాలు, టైటిల్స్ సమస్యలపై తన వద్ద గోడు వెళ్లబోసుకున్నారని, అందుకే 2019 మేనిఫెస్టోలో ఈ అంశాన్ని చేర్చామని గుర్తుచేశారు. తమ హయాంలో రూ.6,000 కోట్లు ఖర్చు చేసి, దాదాపు 40,000 మంది సిబ్బందిని నియమించి అత్యాధునిక టెక్నాలజీతో సమగ్ర భూ సంస్కరణలు చేపట్టామని, ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రశంసలు లభించాయని తెలిపారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక, రైతులకు గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని, వాటి రంగు మార్చి మళ్లీ ఇస్తూ మొత్తం ఘనత తనదేనని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ కొత్త పాస్‌బుక్‌లలో తప్పులు ఎక్కువగా ఉండటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయన్నారు. అంతేకాకుండా, ఈ పథకం అమలును ప్రశంసిస్తూ కేంద్రం ఇచ్చిన రూ.400 కోట్ల నిధులను కూడా టిడిపి నాయకత్వం పక్కదారి పట్టించిందని ఆరోపించడం సంచలనం రేపింది.

**ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు**

కూటమి ప్రభుత్వంలో అవినీతి పెరిగిపోయిందని జగన్ ఆరోపించారు. సంక్రాంతి జూదం, గ్రామాల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు, పైనుంచి కింది వరకు కమీషన్ల దందా నడుస్తోందని విమర్శించారు. ఇసుక ధరలు రెట్టింపు అయినా ప్రభుత్వ ఆదాయం పెరగలేదని, ఆ డబ్బు ఎక్కడికి పోతోందని ప్రశ్నించారు. అమరావతి పనుల్లో తమకు అనుకూలమైన కొద్దిమంది కాంట్రాక్టర్లకే అధిక రేట్లకు ప్రాజెక్టులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వ్యతిరేకత గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు, సరైన సమయంలో పాదయాత్ర చేస్తామని జగన్ తెలిపారు. ఏడాది తర్వాత పాదయాత్ర చేపట్టి, మరో ఏడాది పాటు ప్రజల మధ్యే రోడ్లపై ఉంటామని పార్టీ సమావేశంలో చెప్పినట్లు ఆయన స్పష్టం చేశారు.

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్



పతిరామ్ మాంజీ (ఫైల్)

>> రాజ్ వెల్లడించారు. కిరీబురు పోలీస్‌స్టేషన్ పరిధిలోని సారండా అటవీప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. కాగా అనల్ తలపై ఆరు రాష్ట్రాల్లో మొత్తం రూ.5 కోట్లవరకూ రివార్డు ఉంది. కొన్నేళ్లుగా కీలకంగా వ్యవహరించిన అనల్ మృతితో మావోయిస్టులకు షాక్ తగిలిందనే చెప్పాలి. మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం విధించిన గడువు మార్చి31తో ముగియనుంది.ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర బలగాలు మరింత దూకుడును పెంచాయి.ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నాయి.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఒడిశా, జార్ఖండ్‌లతో పాటు ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఇప్పటికే కూంబింగ్‌ను తీవ్రతరం చేయడంతో ఆ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం దాదాపుగా తగ్గింది.మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్య ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నా సంగతి విధితమే. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీలో ఉన్న పలువురు అగ్రనేతలు వయోభారంతో ఉన్నారు. వారే లక్ష్యంగా ఛత్తీస్‌గఢ్ అటవీ ప్రాంతం సహా సరిహద్దు రాష్ట్రాల్లో కూంబింగ్‌ను తీవ్రతరం చేశాయి భద్రతా బలగాలు. నిర్దేశించుకున్న లక్ష్యం కోసం కేంద్రం ఆ దిశగా అడుగులు వేస్తోంది.చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ని దండకారణ్యంలో అడపాదడపా మావోయిస్టు కార్యక్రమాలు జరుగుతున్నా గత ప్రభావం కనిపించడంలేదు.



# ఎల్లుండి ఏడుకొండల్లో 'మినీబ్రహ్మోత్సవం!

## - రేపటి నుండి 26వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు రద్దు

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** రెండురోజుల్లో కలియుగవైకుంఠం తిరుమల కొండపై (ఎల్లుండి) ఆదివారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలదేవుడు భక్తులకు దర్శనమివ్వనున్నాడు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. ఆదివారం రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై ఇప్పటికే జిల్లా యంత్రాంగంతో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్‌ఒ కెవి మురళీకృష్ణ, విజిలెన్స్,పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటు చేశారు. ఎల్లుండి ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేశారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేశారు.ఆ రోజు పూర్తిగా భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు.

**- అన్ని దర్శనాలు రద్దు:** ఆదివారం అన్ని ఆర్జిత సేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ఆ రోజు ఉదయం ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు.

ఒకరోజు మినీబ్రహ్మోత్సవం వీక్షించేందుకు తిరుమలకు అశేష సంఖ్యలో విచ్చేసే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని 24వతేదీ నుండి 26వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని కూడా నిలుపుదలచేశారు. భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలకోసం 14రకాల మెనూ తయారీ చేసినట్లు తెలిపారు. గ్యాలరీల్లోని భక్తులకు 85పుడ్‌కౌంటర్ల ద్వారా ఉదయం నుండి రాత్రి వరకు అందజేసేలా చూస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# ఆధ్యాత్మిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

## అరసవిల్లిలోనూ రథసప్తమి వేడుకలకు పూర్తి ఏర్పాట్లు

### మంత్రి ఆనం రామనారాయణ

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని, దావోస్ నుండి రాగానే సూర్య జయంతి వేడుకలపై మంత్రులతో సమీక్షిస్తారని రాష్ట్రదేవదాయశాఖమంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధిచేసేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి సంపూర్ణశక్తిసామర్థ్యాలు ఇవ్వాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. ఇప్పటికే తిరుమలలో వైకుంఠ ఏకాదశి దర్శనాలను ప్రశాంతంగా అందరికీ సంతృప్తిగా కల్పించిన టిటిడి పాలకమండలి, అధికారులు ఆదివారం రథసప్తమి వేడుకలకు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యారని తెలిపారు. ఒకరోజు అంధ్రబ్రహ్మోత్సవానికి ఏడువాహనాలపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఊరేగ నున్నందున అన్ని రకాల టిటిడి సిద్ధమైందని, సంతృప్తికర సౌకర్యాలు, ఏర్పాట్లు పూర్తిచే శారన్నారు. రాష్ట్రంలోని శ్రీకాకుళంజిల్లాలో కూడా అరసవిల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో కూడా రథసప్తమి వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు పట్టువస్త్రాలు సమర్పిస్తారని, అక్కడ ఏర్పాట్లు కూడా ఆయన పర్యవేక్షిస్తున్నారని మంత్రి ఆనం తెలిపారు. ఆ రోజు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కూడా ఆలయం వద్ద ఉండి భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేలా చూస్తారన్నారు. రాష్ట్రంలో హిందువుల సంప్రదాయాన్ని గౌరవిస్తూ సంక్రాంతి పండుగ కూడా అందరూ సంతోషంగా జరుపుకున్నారన్నారు. గురువారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి తిరుమలకు వచ్చిన దేవాదాయమంత్రి రామనారాయణరెడ్డి విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు.

# తిరుమల సమాచారం

## నేడు వసంత పంచమి శాస్త్రోక్తంగా వార్షిక విశేషపూజ



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వసంతపంచమి పర్వదినాన నేటిఉదయం వార్షిక విశేషపూజ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది వసంతపంచమి పర్వదినాన ఈ పూజను సర్కార్(ఏకాంతంగా)టిటిడి నిర్వహించనుంది. గతంలో ప్రతి సోమవారం ఉదయం దేవదేవుని ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి విశేషపూజ ,స్నపనతిరుమంజనం జరిపించేవారు. ఉత్సవమూర్తుల అరుగుదలను అరికట్టి భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఏడాదికోసారి మాత్రమే అభిషేకం నిర్వహించాలని జీయంగార్లు,అర్చకులు, ఆగమపండితుల సూచనలతో ఏడాదికోసారి జరిపించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈ విశేషపూజను శ్రీవారి ఆలయంలోని కల్యాణ మండపంలో వైభవంగా వేదోక్తంగా నిర్వహిస్తారు, చతుర్ధశ కళశావాహనంతో పుణ్యాహవచనం, వివిధ క్రతువులను నిర్వహి స్తారు. అనంతరం పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగియనుంది.

## సంక్షేమ పథకాలు పరిపూర్ణంగా అమలవుతున్నాయి

### - తిరుమలలో అసెంబ్లీ కమిటీ ఛైర్‌పర్సన్ గౌరుచరిత



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వం అమలుచేస్తున్న స్త్రీశిశు,వృద్ధుల సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయని శాసనసభ సంక్షేమ కమిటీ ఛైర్‌పర్సన్ ,ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతం అయ్యాయని, పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం బావుందన్నారు. తిరుపతి జిల్లాలో సంక్షేమ పథకాలు అద్భుతంగా అమలవుతున్నాయన్నారు. అధికారులు అంకితభావంతో పనిచేస్తున్నారని ఆమె అభినందించారు. గురువారం ఉదయం అసెంబ్లీ కమిటీ ఛైర్‌పర్సన్ చరితారెడ్డి, సభ్యులు ఎమ్మెల్యేలు గల్లామాధవి, విజయశ్రీ, పల్లె సింధూరరెడ్డి, నాగమాధవి, సత్యప్రభ,కల్పలత, గ్రీష్మప్రసాద్ తదితరులు తిరుమలకు వచ్చారు. విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి రూ.10లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పథకాలు,ట్రస్ట్‌లకు దాతలు విరాళాలందిస్తున్నారు. గురువారం చిత్తూరుకు చెందిన చింతల దివ్యాంత్‌రెడ్డి 10లక్షలు రూపాయలు విరాళాల డిడిని టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు.

## మంత్రి నారాలోకేశ్ పేరున అన్నప్రసాద వితరణకు రూ.44లక్షలు విరాళం



**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశంపార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయన పేరున తిరుమలలో అన్నప్రసాదం వితరణ జరగనుంది. శ్రీవారి భక్తులకు ఒకరోజు పూర్తిగా అన్నప్రసాదానికి అవసరమైన 44లక్షల రూపాయలు విరాళాల డిడిని గురువారం సాయంత్రం భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్‌ను కలిసిన దాత నేడు ఒకరోజు అన్నప్రసాదం నారాలోకేశ్ పేరున చేయించాలని కోరారు.

# ఎపి విద్యార్థులకు కేంబ్రిడ్జి కోర్సులు : మంత్రి నారా లోకేష్

## - యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి సమావేశం

**విజయవాడ,జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యావిధానాన్ని అభివృద్ధి చేసేందుకు పటిష్టమైన కార్యచరణను అమలు చేస్తున్నామని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థి సైతం తనలోని సృజనాత్మక శక్తికి పదును పెట్టే దిశలో నైపుణ్యత పెంచే దిశలో విద్య అందుబాటులోకి తెస్తామన్నారు.దావోస్ పర్యటనల్లో భాగంగా గురువాం కేంబ్రిడ్జి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డెబ్బీ ప్రెంటిస్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఏపీలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 810 తరగతుల విద్యార్థులకు వాతావరణ మార్పులు, సుస్థిరత, భవిష్యత్ నైపుణ్యాలపై కేంబ్రిడ్జి సర్టిఫైడ్ ఆన్‌లైన్ కోర్సులను ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలతో కలిసి జాయింట్ రీసెర్చ్, కరిక్యులమ్ డెవలప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎక్స్‌ఛేంజ్ కార్యక్రమాల కోసం ఒప్పందం చేసుకోవాలని ప్రతిపాదించారు. ఆంధ్రా యూనివర్సిటీ, ఐఐటీ తిరుపతి వంటి సంస్థలతో కలిసి ఏఐ, డేటా సైన్స్ వంటి అధునాతన రంగాల్లో పరిశోధనలు చేపట్టే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన డెబ్బీ ప్రెంటిస్, భారత్‌లో తాము ఇప్పటికే క్లైమేట్ ఎడ్యుకేషన్, డిజిటల్ స్కిల్స్‌పై దృష్టి సారించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలను




సానుకూలంగా పరిశీలిస్తామని, త్వరలోనే తమ నిర్ణయాన్ని వెల్లడిస్తామని చెప్పారు.

# పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత: హోంమంత్రి అనిత



హోం శాఖ బడ్జెట్‌పై సమీక్షిస్తున్న మంత్రి అనిత

**విజయవాడ,.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరులు, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు.పోలీసింగ్ నూతన సాంకేతికతను వినియోగించడం,క్షణాల్లో నేరాన్ని చేధించడం వంటి అంశాల్లో నైపుణ్యతను పెంచుకోవాలన్నారు.ఇందుకు అవసరమైన టెక్నాలజీకి వ్యయం చేయాల్సిన అంశంపై కీలకంగా ఆలోచించాలన్నారు.ఇందు కోసం కేంద్రం నుంచి సహకారం తీసుకోవాలన్నారు.హోం శాఖ వార్షిక బడ్జెట్‌పై హోం మంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీసు వ్యవస్థను ఆధునీకరించడమే లక్ష్యంగా బడ్జెట్ ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల రాకను వేగవంతం చేయాలని, నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అనిత అధికారులను ఆదేశించారు ఏపీఎస్‌పీ.,ఇతర విభాగాల అవసరాలపై కూడా చర్చించారు. పోలీస్ సిబ్బంది పనితీరును మెరుగుపరచేందుకు అవసరమైన వనరులు, మౌలిక వసతుల కల్పనకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. పోలీసు వాహనాలు, క్వార్టర్లు ఇతరంశాలపైన సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో ఏ డి జి పి మధుసూధన్ రెడ్డి, ఐజీ రవిప్రకాష్, స్పెషల్ సెక్రటరీ విజయకుమార్, ఈగల్ విభాగం డైరెక్టర్ ఐజీ రవికృష్ణ, ఐజీ రాజకుమారి, ఏపీఎస్పీపి, డి ఐ జి సత్యయేసుబాబు తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నంద్యాల లో ఘోర ప్రమాదం - ముగ్గురు సజీవదహనం

## నెల్లూరు నుండి హైదరాబాదు వెళ్లుతుండగా ప్రమాదం - 15 మందికి గాయాలు 21మంది సేఫ్

**నంద్యాల, జనవరి 22,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లా శిరువెల్ల మెట్ల వద్ద ట్రావెల్ బస్సు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు మృతి చెందగా, ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. ట్రావెల్ బస్సు టైరు పేలడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టింది. దీంతో ఇద్దరు డ్రైవర్లు, క్లీనర్ స్పాట్‌లోనే మృతి చెందారు. ఏఆర్‌బీసీవీఆర్ ట్రావెల్స్ బస్ నెల్లూరు నుంచి హైదరాబాద్ వస్తున్నప్పుడు ప్రమాదానికి గురైంది. ప్రమాదం సమయంలో బస్‌లో 36 మంది ప్రయాణికులు ఉన్నారు. అర్ధరాత్రి నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం శిరివెళ్లమెట్ట వద్దకు వచ్చేసరికి ఘోరం జరిగింది. చాలా వేగంగా వెళ్తున్న బస్సు టైరు పేలడంతో దాన్ని డ్రైవర్ అదుపు చేయలేకపోయాడు. దీంతో డివైడర్‌ను దాటి అవతలివైపునకు దూసుకెళ్లింది.. డివైడర్‌ను దాటిన బస్సు అవతలి రూట్‌లో వస్తున్న కంటైనర్‌ను ఢీ కొట్టి ఆగింది. ఈ ప్రమాదంలో ట్రావెల్ బస్సు డ్రైవర్, లారీ డ్రైవర్, లారీ క్లీనర్ స్పాట్‌లోనే మృతి చెందారు. ప్రమాదాన్ని గమనించిన మరికొన్ని వాహనాల డ్రైవర్లు, ఇతరులు పరుగుపరుగున వచ్చి బస్సు అద్దాలు పగలగొట్టారు.అందులో ఉన్న ప్రయాణికులను రక్షించారు. వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు లో మంటలు వ్యాపించాయి. అవి పూర్తిగా బస్సు లో వ్యాపించక ముందే ప్రయాణికులను రక్షించారు. దీంతో వారంతా ప్రాణాలతో బయటపడ్డారు.



వారంతా బస్ నుంచి దిగిన వెంటనే బస్సు , లారీ రెండూ కూడా పూర్తిగా అగ్నికి అహుతైపోయాయి. ప్రాణాలు కాపాడుకునేందుకు బస్ నుంచి దూకిన పలువురికి స్వల్ప గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను నంద్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ కుమార్ పరిశీలించారు. చనిపోయిన వారి మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బస్ ప్రమాదం గురించి తెలుసుకున్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రుల్లో కొందరు ఇదే ట్రోమాలో ఉన్నారని చెప్పారు. వారంతా కోలుకునే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

# త్వరలో 12 ప్రాంతాల్లో 1050 ఎలక్ట్రికల్ బస్సులు

## - ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

**శ్రీకాకుళం, జనవరి 22 ప్రభాతవార్త** రాష్ట్రంలో త్వరలో 12 ప్రాంతాల్లో 1050 నూతన ఎలక్ట్రికల్ బస్సులను తీసుకు రావడం జరుగుతుందని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు స్పష్టం చేశారు. గురువారం శ్రీకాకుళం జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా అరసవిల్లి శ్రీ సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని అనంతరం శ్రీకాకుళం బస్ స్టేషన్ మరియు శ్రీకాకుళం రెండవ డిపోలను సందర్శించినారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం రెండవ డిపో గ్యారేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎండీ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ ఆగస్టు 15న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకంపై సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఆధునిక బస్సులను తీసుకోవడంతో పాటు బస్ స్టేషన్లను ఆధునీకరించనున్నామన్నారు. బస్సుల్లో ఆకుపెన్సి రేషియోను పెంచి ఆదాయాన్ని పెంచే విధంగా ముందుకు వెళ్తున్నామన్నారు. ఆర్టీసీ ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్) అందవరపు అప్పలరాజు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, విజయనగరం జోన్1 విజయ గీత.

# అన్ని రకాల సేవలకు సిద్ధం

**తిరుమల,జనవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఒకరోజు ఏడువాహనసేవలు జరగనున్న అర్ధబ్రహ్మోత్సవంకు అన్ని రకాలుగా భక్తు లకు సేవలందించేందుకు టిటిడి అధికారులు, జిల్లా పోలీసుయంత్రాంగం, అన్ని విభాగాలు సిద్ధమయ్యారని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. 25వతేదీ ఆదివారం ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో వేచివుండే భక్తులకు అసౌకర్యం లేకుండా స్వామివారి దర్శనంతోబాటు మాఢవీధుల్లో వాహనసేవల వీక్షణను ప్రశాంతంగా ఏర్పాట్లు చేశామన్నారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామన్నారు.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr & 1st Floor, Sri Narayan Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

**O.A. 989/2025**

Summons under sub-section(4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rule, 1993.

Canara Bank, Ajithsingh Nagar Branch, Vijayawada
Vs
M/s Sree Nutritive Food Products and another

To

**D1: M/s Sree Nutritive Food Products, rep. by its Proprietor Ms Kodali Babu Sree,** business at Plot No.45, Aleap Industrial Estate, Surampalli, Nunna, Vijayawada-521212.

**D2: Ms Kodali Baby Sree, D/o Kodali Venkata Siva Prasad,** Hindu, aged about 25 years, resident of D.No. 21-11-7A, Gadde Baburao Road, Near Madhuranagar, Vijayawada (Urban), Krishna District-520011.

**PAPER PUBLICATION**

WHEREAS, **O.A 989/2025** is listed before Hon'ble Presiding Officer/ Registrar on **04-02-2026.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.22,84,212/-** (application along with copies of documents etc., annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:

(i) To show cause within thirty days o the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of propeties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained form dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer/ Registrar on **04-02-2026 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 19th day of January, 2026 at Visakhapatnam.**

**Signature of the Officer Authorised to issue summons**

# సర్వీస్ టీచర్లకు టెట్ మినహాయింపు!

**విజయవాడ.జనవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ పరంగా టెట్ మినహాయింపు చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తెలిపారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్‌ను ఎపిటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి హృదయ రాజు, ఎస్ చిరంజీవి సచివాలయంలో బుధవారం కలిశారు. శశిధర్‌తో చర్చించిన అంశాలను వారు మీడియాకు విడుదల చేశారు. ఇన్ సర్వీస్ టీచర్లకు ప్రభుత్వపరంగా మినహాయింపు చర్యలు తీసుకోవాలని శశిధర్‌ను కోరారు. పదో తరగతి 100 రోజుల ప్రణాళికలో ఉన్న లోపాలను వివరించారు. టెట్‌పై ప్రభుత్వపరంగా సుప్రీంకోర్టులో ఇప్పటికే రివ్యూ పిటిషన్ దాఖలు చేశామని శశిధర్ నాయకులకు వివరించారు. ప్రభుత్వ పరంగా కూడా మినహాయింపు ఇచ్చే అంశంపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలల్లో గణనీయంగా విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అందరం కలిసి కృషి చేద్దామన్నారు.

# శివనామస్మరణతో మారు మోగాలి: ప్లెక్సీలకు స్వస్తి చెప్పండి

## సామాన్యభక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకోండి - అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి: సమీక్ష సమావేశంలో కలెక్టర్

**శ్రీకాళహస్తి,జనవరి 22 ప్రభాతవార్త** భారత దేశంలోని పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్య క్షేత్రంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల మనోభావాలకు అనుగుణంగా నిర్వహించాలని తిరుపతిజిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వరన్ సూచించారు. వచ్చేనెల 10 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షా సమావేశం బ్రహ్మగుడి ఆవరణలో ఏర్పాటు చేసారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్‌పి సుబ్బరాయుడు, ఎఎస్‌పి రవిమనోహారాచారి,ఆలయ కార్యనిర్వహణాధికారి డి.బాపిరెడ్డి,ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వరన్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా మహాశివరాత్రి పర్వదినాన సామాన్యభక్తులకు సుదర్శనం కల్పించాలన్నారు. అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.అందుకుతగ్గట్టు క్యాలైన్లను ఏర్పాటు చేసుకోవాలని ఇంజనీరింగ్



సమావేశం అనంతరం నాయకులు,అధికారులు

అధికారులకు సూచించారు. గత ఏడాది శాఖల మధ్య సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతం చేసారు.అందుకు అభినందించారు. పట్టణమంతా 'శివనామస్మరణతో మారుమోగాలి' అని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల రోజులు ఫ్లెక్సీల సంప్రదాయానికి స్వస్తి చెప్పటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఇక బాల్యవివాహాలను జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.మంచి వాతావరణంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా పటిష్ట బందోబస్తును రూపకల్పన చేసుకొని ఆచరించాలని ఎస్‌పి సుబ్బరాయుడు సూచించారు. ఏ ఉత్సవాలైనా విజయవంతం కావాలంటే ఒక్కశాఖ పనిని చేస్తే సరిపోదని అందరు కలిసి కట్టుగా పని చేస్తేనే సాధ్యమౌతుందన్నారు. దేవస్థానం తరఫున వివిధ శాఖలకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తామన్నారు. అధికారులు సమన్వయంతో పని చేస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని ఛైర్మెన్ కొట్టెసాయి ప్రసాద్ అన్నారు.

వార్త

దూరదృష్టి లేని వ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్


# ఆదివాసులకు అనాదిగా అన్యాయమే?

ఆదివాసుల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పుకుంటున్నా, మరోకపక్క కనీస సదుపాయాలులేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్య సదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక పౌష్టికాహారం లోపించి, గిరిపుత్రులు అనేక వ్యాధులతోపాటు అంధులుగా మారుతున్నారనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరులుగా ఎదగాల్సిన దేశవ్యాప్తంగా లక్షలాది మంది గిరిజన బాలబాలికలకు గ్లోకోమా, కెటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారే అవకాశాలున్నాయని సమాచారం ఆవేదన కలిగిస్తున్నది. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధానమైనవి. అవే మూసుకుపోయి క్రమేపీ అంధత్వం ప్రాపిస్తే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంతదారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు తోటి మానవుడి దోపిడీతో గిరిజన ప్రాంతాలు నేటికీ అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడంలేదనే ఆరోపణలను తోసిపుచ్చలేం. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా వారి కోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటిడిఏ) ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది ఆదివాసులకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సు ఎక్కనివారే కాదు, చూడనివారు కూడా ఉన్నారంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అన్నింటికంటే ముఖ్యంగా విద్య, వైద్యం విషయంలో ఆ ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పొచ్చు. ప్రధానంగా సీజన్ మారినప్పుడల్లావారిపై విషజ్వరాలు విజృంభించడం ఎందరో అమాయకులు అసువులు బాయడం ప్రతియేటా సర్వసాధారణమైపోయింది. భారతదేశంలో ఏడువందల ఐదు విభిన్న తెగలకు చెందిన దాదాపు పదకొండు కోట్ల మంది వరకు గిరిజనులు ఉన్నారని దశాబ్దం క్రితం వెల్లడించిన అంచనాలు చెబుతున్నాయి. ఆరోగ్యం, పౌష్టికాహారం లాంటి కనీస మౌలిక వసతుల్లో కూడా ఆయా వర్గాలు వెనుకబడే ఉన్నాయి. ఆదివాసుల ఆరోగ్య పరిస్థితి అధ్యయనం చేయడానికి కేంద్రం పన్నెండేళ్లక్రితం ప్రముఖ గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు అభయ్‌బంగ్ నేతృత్వంలో కమిటీని నియమించింది. ఆ కమిటీ దేశవ్యాప్తంగా అనేక ఆదివాసుల ప్రాంతాలు పర్యటించి అధ్యయనం అనంతరం 2018లో నివేదికను సమర్పించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్పైశాతంపైగా ఆదివాసీ ప్రాంతాల్లో వెలుగు చూస్తున్నాయని ప్రతి నలుగురు గిరిజనుల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని స్పష్టం చేసింది. గిరిజనుల అనారోగ్యానికి మూలకారణమైన పొగాకు వినియోగం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. పదిహేను నుంచి యాభైనాలుగేళ్ల ఆదివాసుల్లో పొగాకు అధికం అవ్వడం కారణంగా క్షయతో పాటు ఇతర వ్యాధులు ప్రబలిపోతున్నాయని ఆ నివేదిక స్పష్టం చేసింది. మరోవైపు ఐదేళ్లలోపు ఆదివాసీ చిన్నారుల్లో నలభైశాతం సరైన పౌష్టికాహారం కొరవడి గిడసబారిపోతున్నారని పదహారు శాతం పిల్లల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని యునిసెఫ్ గతంలో తేల్చి చెప్పింది. భారతదేశంలో మొత్తం గిరిజనుల్లో ఎనభైమూడు శాతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, జార్ఖండ్, తదితర రాష్ట్రాల్లో ఉన్నారు. ఈశాన్య రాష్ట్రాలు జమ్మూకాశ్మీర్, బీహార్‌తోపాటు తమిళనాడులో 15.3శాతం ఆదివాసులు నివసిస్తున్నారు. వీరి అవసరాలకు తగ్గట్టుగా నేటికీ వైద్యసౌకర్యాలు లేవనేచెప్పొచ్చు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హంకాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యేకించివారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. గిరిజనుల కోసం కేటాయించిన నిధులు దారిమళ్లించి ఇతర ప్రాంతాలకు తరలించడం పరిపాటిగా జరుగుతున్నది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1970లో సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్‌రావును తొలిగిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలపడి ఉన్న హేమండర్స్ నివేదికను బయటకుతీసి ఆ సిఫారసులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటుకు నాంది పలికారు. వందలాది కోట్లరూపాయలు కేటాయించి గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలకు భవనాలు నిర్మించి డాక్టర్లను కింది స్థాయి ఉద్యోగులను నియమించారు. కానీ వారిని అక్కడికి పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు ఆ ప్రాంతాల్లో సరఫరా అవుతున్న మందులు నాసిరకం కావడంతో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీరాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా నేతలు వారి అభ్యున్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య, వైద్యం వంటి కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.



మనిషి తన హృదయంలోని మాధుర్యాన్ని చూపులలో, మాటలలో వెల్లడించాలి. మాలిన్యాల్ని మనసులోనే ప్రక్షాళన చేసేయాలి.

షేక్‌స్పియర్



చదువులో ఆనందాన్ని పొందితే, జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటావు.

మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## పెరిగిన వెండి,బంగారం ధరలు

వెండే కాదు పెళ్ళిళ్ళలో ముఖ్యమైన తాళి బొట్టుకు కావలసిన కనీసం అరతులం బంగారం కూడా కొనలేని దుస్థితిలో ఉన్న సామాన్య గృహస్తుడు సంసారాన్ని ఈడ్చుకు రావడం కూడా దుర్లభమే. ముందు రోజులు ఇంకా గడ్డుకాలమే. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఎప్పటికప్పుడు బాగా పెరుగుతున్నాయి. చిన్నచిన్న ఉద్యోగాలు చేసుకునే ప్రైవేటు సంస్థలలో పనిచేసే వారికి, కూలినాలి చేసుకుని రేపటి పనికోసం ఎదురు చూసే అభాగ్యులకు బంగారం, వెండి మాట ఎత్తడానికి కూడా నోచుకునే అదృష్టం లేకుండాపోయింది. దీని ప్రభావం అన్నిటిపైన పడుతుంది.

- ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

## ఆన్‌లైన్ సర్వీసెస్‌లో సాంకేతిక లోపం

తెలంగాణ మీసేవ మొబైల్ యాప్‌లోని టెంపుల్ ఆన్‌లైన్ సర్వీసెస్ విభాగంలో ఆన్‌లైన్ సేవలు ట్యాబ్ ఓపెన్ కావడం లేదు. ఈ ట్యాబ్ ద్వారా దేవాలయాలకు సంబంధించిన పూజా వివరాలు, సేవల సమాచారం ప్రజలకు అందుబాటులోఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఈ లోపం కారణంగా అనేక మంది భక్తులు, వినియోగదారులు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొం టున్నారు. కావున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ సాంకేతిక సమస్యను తక్షణమే పరిష్కరిం చి, మీసేవ యాప్ అన్ని విధాలుగా సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలి.

- సి.వి.ఆర్ కృష్ణ, హైదరాబాద్

## అంబేద్కర్‌పై వివక్ష ఎందుకు

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, చిన్న రాష్ట్రాల ప్రదాతడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌గారి విగ్రహాలపై కొందరు దుండగులు విచక్షణారహితంగా ప్రవర్తించి ధ్వంసం చేస్తున్న వారిపై దేశద్రోహానికి సమానమైన చట్టం చేసి శిక్షించాలి. అంబేద్కర్‌గారుఉన్నత విద్యలను అభ్యసించి, అనేక డిగ్రీలు పొంది, భారతదేశానికి రాజ్యాంగం రూపకల్పన చేయడం జరిగింది. కొన్నిచోట్ల కొంతమంది దుండగులు అంబేద్కర్ విగ్రహాలపై వివక్షత చూపుతూ కొన్ని రకాల అసభ్య ప్రవర్తన చేయడం జరుగుతుంది. అట్టివారిని గుర్తించి కఠినంగా శిక్షించడంలో భాగంగా దేశద్రోహానికి సమానమైన శిక్షలు విధించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

## పొగాకు.. యువతకు ముప్పు

పొగాకు వినియోగం కేవలం వ్యక్తిగత అలవాటు కాదు, అది కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను, ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తున్న తీవ్ర సామాజిక సంక్షోభం. క్యాన్సర్, గుండె, శ్వాసకోశ వ్యాధులకు ప్రధాన కారణమైన పొగాకు వల్ల ప్రతి ఏటా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పొగాకు పరిశ్రమద్వారా వచ్చే ప్రభుత్వ ఆదాయం కంటే, దానివల్ల కలిగే అనారోగ్యానికి చేసే వైద్య వ్యయం మరియు మానవ వనరుల నష్టంచాలారెట్లు అధికం. ముఖ్యంగా ఆకర్షణీయమైన ప్రకటనల ద్వారా యువతను ఈ వ్యసనానికి బానిసలుగా మార్చడం భవిష్యత్తు తరాల మనుగడకే ముప్పుగా మారింది. ఈ నేపథ్యంలో, పొగాకు ఉత్పత్తులపై కేవలం హెచ్చరికలు సరిపోవని, సంపూర్ణ నిషేధం దిశగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టమవుతోంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ట్రంప్‌కు నోబెల్ పిచ్చి

డోనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ ఇవ్వలేదు అని ఆగ్రహంతోనే ఇవన్నీ చేస్తున్నట్టు కనిపిస్తున్నది. అయితే ఎట్టకేలకు ఇరాన్‌పైన మాత్రం దండ యాత్రను ఆపివేశాడు. అయితే 8 యుద్ధాలు ఆపిన వాడికి నోబెల్ ఎందుకు ఇవ్వరు అనేదాక ఆయన స్వరం వెళ్ళింది అంటే ఆయనకు నోబెల్ పట్ల ఎంత ప్రీతి ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. అంత మాత్రమే కాదు కైలాష్ సత్యార్థి లాంటి వాళ్ళు నోబెల్ పట్ల ఇంత పిచ్చి ఉన్న నాయకుడిని చూడలేదు అంటే పరిస్థితి అర్థం అవుతుంది. నోబెల్ ఇవ్వలేదని ఇవ్వాళ గ్రీన్ ల్యాండ్ మీద దండెత్తిన వాడు రేపు ఇంకా ఏదో అవార్డ్ ఇవ్వకపోతే ప్రపంచం మొత్తం మీదికి దండెత్తుతా అంటే పరిస్థితి ఏమిటి?

-భారత అవినాష్, జనగామ

## సెలవులను పొడిగించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నెలకు ఎన్ని సెలవులు ఉంటాయి. ఒక సంవత్సరానికి ఎన్ని సెలవులు ఉంటాయి. అధికారుల అండదండలతో చాలామంది ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎక్కువగా సెలవులు వాడుకుంటున్నారు. క్యాజువల్ లీవులు విపరీతంగా పెడుతున్నారు. వికలాంగులకు అందరికంటే 10 సెలవులు అధికంగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలి. వారికి ఒక సంవత్సరంలో మిగిలిన సెలవులను తర్వాత వచ్చే సంవత్సరంలో వాడుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తైవాన్‌పై యుద్ధమేఘాలు

**తైవాన్ చిన్న దేశమే అయినా పలురంగాల్లో బాగా అభివృద్ధి చెందిన దేశం. ఐక్యరాజ్య సమితి గుర్తించకపోయినా ఆర్థికబలం, ఆయుధ బలంతోపాటుగా పలుఅంశాల్లో తైవాన్ తన ప్రత్యేకతను ప్రపంచా నికి నిరూపించుకుంది. చైనా నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, విస్తరణవాదంతో కాకుండా ప్రజాస్వామ్య వాదంతో పని చేయాలని చెబుతున్నా, తైవాన్‌పైచైనా కోపంతో రగిలిపోతున్నది. తైవాన్‌పై చైనా దాడికి తెగబడితే పలుదేశాలు అండగా నిలబడతాయని పూర్తిగా నిర్ధారణకురాలేము. తైవాన్ తనకుతాను స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నప్పటికీ, అక్కడ ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టబద్ధమైన స్వయం పాలన కొనసాగుతున్నప్పటికీ, ఇప్పటికీ తైవాన్‌ను ప్రపంచ దేశాలు పూర్తిస్థాయిలో గుర్తించ లేదు. కేవలం 12దేశాలు మాత్రమే తైవాన్ ఉనికిని గుర్తించాయి. ఇప్పటికైనా తైవాన్‌ను చైనా ప్రత్యేకదేశంగా గుర్తించాలి. ఇలాంటి అభివృద్ధి చెందుతున్న, ఉత్తమ ప్రజాస్వామ్య దేశమైన తైవాన్ అస్థిత్వాన్ని కాపాడాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఆధునిక యుగంలో యుద్ధాలు అనాగరికానికి, అరాచక వాదానికి పరాకాష్ట. మధ్య యుగాల నాటి చరిత్రను పునరావృతం చేసి, ప్రజలను చీకటి యుగంలోకి నెట్టే ఆటవిక చర్యలను వేగవంతం చేయడానికి బలమైన దేశాలు కంకణం కట్టుకున్న చందంగా నేటి ప్రపంచ పరిస్థితులు అగుపిస్తున్నాయి. యుద్ధాలతో ప్రపంచాన్ని భస్మీపటలం చేసే ఉన్మాద చర్యలకు సామ్రాజ్యవాద శక్తులుప్రయత్నించడం బాధ్యతారాహిత్యం. తైవాన్‌పై డ్రాగన్ దేశం దాడిచేసి, ఆక్రమించుకోబోతుందనే వార్తలు పతాక శీర్షికల్లో ప్రచురింపబడుతున్నాయి. అన్ని సమాచార, ప్రసార, ప్రచార, సాంఘిక మాధ్యమాల్లో తైవాన్ పేరు మారుమోగిపోవడం చూస్తున్నాం. ఒక సమస్య తరువాత మరొక సమస్య ప్రపంచ దేశాలను కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఒక వైపు ఇరాన్ అమెరికాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, మాటల యుద్ధం ఏ క్షణంలోనైనా భారీ యుద్ధానికి దారితీసే పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో ప్రపంచ దేశాలను వణికిస్తున్న మరో సంఘర్షణకు చైనాతెరతీసింది. తైవాన్‌పై దాడికి తెగబడుతున్నది. తూర్పు ఆసియాలో వాయవ్య పసిఫిక్ మహా సముద్రంలో భూసరిహద్దులు లేని ద్వీప దేశమైన తైవాన్‌ను ఆక్రమించుకుని, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలో విలీనం చేసితూర్పు ఆసియాలో తిరుగులేని శక్తిగా ఎదగాలని చేసేప్రయత్నంలో భాగమే చైనా చేపట్టిన 'జస్టిస్‌మిషన్' ప్రధానోద్దేశ్యంగా భావించాలి. జస్టిస్ మిషన్ పేరుతో చైనా ఇప్పటికే తైవాన్‌ను చుట్టిముట్టింది. ఈ నేపథ్యంలో తైవాన్‌తో కుదిరిన ఒప్పందం ప్రకారం తైవాన్‌కు ఆయుధాల సరఫరా వేగవంతం చేయాలని అమెరికా సెనేట్ కోరింది. ఇప్పటికే తైవాన్ తన దేశ రక్షణకోసం3.5లక్షల కోట్లు కేటాయించింది. తైవాన్ చైనాలో అంతర్భాగమని, తైవాన్‌ను ఆక్రమించుకుంటామని జిన్‌పింగ్ హెచ్చరించగా, ప్రజాస్వామ్య దేశమైన తైవాన్ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటామని ఆ దేశ అధ్యక్షుడు లై చింగ్‌టె ప్రకటించడమే కాకుండా, ఇందుకు అమెరికా సహాయాన్ని అర్థించడం కూడా జరిగింది. దక్షిణ కొరియా, జపాన్ వంటి పలు దేశాలు తైవాన్‌కు అండగా నిలబడే అవకాశాలున్నాయి. అమెరికా అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధంగా వెనిజులాపై దాడిచేసి ఆ దేశ అధ్యక్షుడైన నికోలస్ మదురోను నిర్బంధించిన తర్వాత తాము కూడా తైవాన్‌ను ఆక్రమించుకుంటే తప్పేంటనే ఆలోచన చైనాలో అంకురించింది. తైవాన్ అంశం చిలికి చిలికి గాలివానలా మారి పెనుయుద్ధానికి దారితీసే అవకాశాన్ని తోసిపుచ్చలేం. ఇప్పటికే తైవాన్ జలసంధి చుట్టూ చైనా వందలాది యుద్ధ విమానాలను, పదుల సంఖ్యలో యుద్ధనౌకలను మోహరించినట్టు వార్తలు వెలువడ్డాయి. తైవాన్ చుట్టూ చైనా సైనిక, నౌకా వైమానిక విన్యాసాలు చేయడం పట్ల అమెరికా అభ్యంతరం చెబుతూ ఈ చర్యను ఖండించింది. తైవాన్ భూతల, గగనతలాల్లో చైనా యుద్ధ విన్యాసాలు చేస్తున్నది. అసలు ఈ పరిస్థితులు ఏర్పడడానికి కారణమేమిటి? తైవాన్‌ను తన దేశ అంతర్భాగంగా చైనా పేర్కొనడానికి కారణమేమిటి? తైవాన్ తనను తాను స్వతంత్ర దేశంగా ఎందుకు భావిస్తున్నది? చైనా తైవాన్ మధ్యలో అమెరికా ఎందుకుజోక్యం చేసుకుంటున్నదనే విషయాలపై అవగాహన కలగాలంటే చరిత్ర పుటలను తిరగేయాలి. అప్పట్లో చైనాలో చెలరేగిన అంతర్యుద్ధంలో చైనా ప్రధాన భూభాగంపై కమ్యూనిస్టులు పట్టుసాధించారు. 1949లో చైనాలోని కువో మింటాంగ్ ప్రభుత్వం పతనంతో మావో జెడాంగ్ నేతృత్వంలో పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఆవిర్భవించింది. మావో చేతికి చైనా అధికారపగ్గాలు రావడంతో సివిల్‌వార్‌లో ఓడిపోయినసైనికులు, నాయకులు, వ్యాపారులు, లక్షలాది మంది ప్రజలు తైవాన్



కు పలాయనం చిత్తగించి, అక్కడ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుని ఇప్పటి వరకు శాంతి, సామరస్యాలతో మనుగడ సాగిస్తున్నారు. చైనా ప్రధాన భూభాగం'పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా' (పి.ఆర్.సి)గాను, తైవాన్ 'రిపబ్లిక్ ఆఫ్ చైనా' (ఆర్.ఓ.సి)గాను పిలువబడుతున్నది. 1949నుండి 1975వరకు చియాంగ్ కై షేక్ ఆధ్వర్యంలో తైవాన్ గణనీయమైన ప్రగతి సాధించింది. అతని మరణానంతరం కూడా తైవాన్ అనేక రంగాల్లో ముందంజలో దూసుకుపోవడం గమనార్హం. నేడు ప్రపంచంలో తైవాన్ అత్యంత బలమైన ఆర్థిక వ్యవస్థలు గల దేశాల్లో 20వ స్థానంలో ఉంది. వన్ చైనా పాలసీ ప్రకారం తైవాన్‌ను ఏ దేశమూ స్వతంత్ర దేశంగా గుర్తించకూడదు. తైవాన్‌కు సంబంధించిన విషయాలను చైనాతో మాత్రమే అధికారికంగాసంప్రదించాలి. అమెరికా చైనాల మధ్య 1972,1979,1982వ సంవత్సరాల్లోమూడు కమ్యూనిక్ ఒప్పందాలు కుదిరాయి. వన్ చైనా పాలసీని ఉల్లంఘించి, తైవాన్‌కు అమెరికా ఆయుధాలను సరఫరా చేయడం, ప్రత్యక్ష ఒప్పందాలు కుదుర్చుకోవడం పట్ల, 'త్రీ కమ్యూనిక్స్'ను ఉల్లంఘించడం పట్ల చైనా తీవ్రఅభ్యంతరం చెబుతున్నది. తైవాన్ స్వతంత్రంగా వ్యవహరించడం తమకు ముప్పుగా భావించిన చైనా తాజాగా తైవాన్ ఆక్రమణకు రంగం సిద్ధం చేసింది. చైనా ప్రధాన భూభాగం నుండి దక్షిణ సముద్ర తీరానికి 180 కిలోమీటర్ల దూరంలో ఉన్న తైవాన్ దేశం ఒక వ్యూహాత్మక ప్రాముఖ్యత గలదేశం. పసిఫిక్ మహాసముద్రంలో తైవాన్‌ను చైనా ప్రధాన భూభాగం నుండి వేరు చేసే 'తైవాన్ స్ట్రయిట్' చైనా తైవాన్‌ల మధ్య ఉద్రిక్తతలకు కారణం. ఈశాన్యంలో తూర్పు చైనా, నైరుతిలోదక్షిణ చైనా సముద్రాలను కలిపే తైవాన్ జలసంధి ప్రస్తుతం రణరంగంగా మారింది. బలమైన చైనాతో కలవకుండా, తైవాన్ ప్రజలు స్వతంత్ర జీవనం సాగించడానికే ఇష్టపడతారు. చైనా ప్రభుత్వ పోకడలను, చైనా సామ్రాజ్యవాదాన్ని తైవాన్ ప్రజలు అంగీకరించడం లేదు. చైనాలో కమ్యూనిస్టు పాలన వాస్తవంగా నియంతృత్వ పునాదులపై ఆధారపడి కొనసాగుతున్నది. స్వేచ్ఛపై అనేక పరిమితులుంటాయి. చైనా ప్రభుత్వ రహస్యాలు బాహ్య ప్రపంచానికి తెలియనీయకుండా పత్రికా వ్యవస్థపై ఉక్కుపాదం మోపడం జరుగుతున్నది. చైనా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించినా, ప్రపంచంలో అమెరికా తర్వాత బలమైన ఆర్థిక శక్తిగా అవతరించినా ప్రజాభిప్రాయానికి విలువ లేకపోవడం, స్వేచ్ఛను అణగద్రొక్కడం లాంటి చర్యలతో చైనా పట్ల పలు ప్రపంచ దేశాలకు సానుకూల దృక్పథంలేదు. మావో జెడాంగ్ నుండి జిన్‌పింగ్ వరకు చైనా నియంతృత్వ దేశంగానే పరిగణించబడుతున్నది. వ్యూహాత్మక, ఆర్థిక, రాజకీయ, భౌగోళిక, రక్షణ ప్రయోజనాల రీత్యా తైవాన్ చైనాకు ఎంతో ప్రాధాన్యత గల ద్వీపం. తైవాన్‌తో రక్షణ ఒప్పందాలు కుదుర్చుకుని, ఆసియాలో సైనిక మనుగడ సాగించాలని కలలుకంటున్న అమెరికాను నిలువరించడానికి తైపీపై యుద్ధానికి బీజింగ్ సన్నద్ధమవుతున్నది. అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా లాంటి దేశాలు చైనాకు వ్యతిరేకంగా తైవాన్‌కు మద్దతు పలకడం చైనాకు ఆగ్రహం కలిగించింది. తైవాన్ ప్రజలు సుభిక్షంగా జీవిస్తున్న తరుణంలో చైనా సైనికచర్యకు పూనుకోవాలనుకోవడం తూర్పు ఆసియాలో అశాంతికి ఆజ్యంపోసినట్టే కాగలదు. 2.3కోట్ల జనాభా గల తైవాన్ పై141 కోట్లజనాభా కలిగి, బలమైన ఆర్థిక, ఆయుధ సామర్థ్యం గల చైనా యుద్ధానికి సిద్ధపడడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించడమేనన్న అభిప్రాయం కూడాఏర్పడింది. తైవాన్‌ను ఒక దేశంగా కాకుండా ఒక ప్రావిన్స్‌గానే చైనా పరిగణిస్తున్నది. తైవాన్ జలసంధిలో పెరుగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా తైవాన్ రక్షణ సామర్థ్యాన్ని మరింతగా బలోపేతం చేయడానికి ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తైవాన్ చిన్న దేశమే అయినా పలురంగాల్లో బాగా అభివృద్ధిచెందిన దేశం. ఐక్యరాజ్య సమితి గుర్తించకపోయినా ఆర్థికబలం, ఆయుధ బలంతోపాటుగా పలుఅంశాల్లో తైవాన్ తనప్రత్యేకతను ప్రపంచానికి నిరూపించుకుంది. చైనా నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, విస్తరణవాదంతో కాకుండా ప్రజాస్వామ్య వాదంతో పని చేయాలని చెబుతున్నా, తైవాన్‌పైచైనా కోపంతో రగిలిపోతున్నది. తైవాన్‌పై చైనా దాడికి తెగబడితే పలుదేశాలు అండగా నిలబడతాయని పూర్తిగా నిర్ధారణకురాలేము. తైవాన్ తనకుతాను స్వతంత్ర దేశంగా ప్రకటించుకున్నప్పటికీ, అక్కడప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టబద్ధమైన స్వయంపాలనకొనసాగుతున్నప్పటికీ, ఇప్పటికీ తైవాన్‌ను ప్రపంచ దేశాలు పూర్తిస్థాయిలో గుర్తించలేదు. కేవలం 12దేశాలు మాత్రమే తైవాన్ఉనికిని గుర్తించాయి. ఇప్పటికైనా తైవాన్‌ను చైనా ప్రత్యేకదేశంగా గుర్తించాలి. ఇలాంటి అభివృద్ధి చెందుతున్న, ఉత్తమ ప్రజాస్వామ్య దేశమైన తైవాన్ అస్థిత్వాన్ని కాపాడాలి. ●

# స్వామి దర్శనంలో సమానత్వం సాధ్యమేనా?

తరిగోపుల నారాయణస్వామి

ఆధ్యాత్మిక క్షేత్రాలు అనగా భక్తి, సమానత్వం, వినయం, త్యాగం వంటి విలువలకు ప్రతీకలుగా ఉండవలసినవి. కోట్లాది మంది భక్తుల విశ్వాసానికి కేంద్రబిందువైన తిరుమల తిరుపతి దేవస్థానం వంటి క్షేత్రాలు సామాన్య భక్తుని మనసులో దేవుని సన్నిధిని ప్రత్యక్షంగా అనుభూతి కలిగించాలి. కానీ నేటి పరిస్థితులు సామాన్య భక్తుడికి తీవ్రమైన పరీక్షగా మారుతున్నాయి. స్వామివారి దర్శనం కోసం ఇరవై నాలుగు గంటలు, నలభై ఎనిమిది గంటలు క్యూలైన్లలో వేచి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో వచ్చే భక్తులకు ఇది శారీరకంగా మాత్రమే కాక మానసికంగా కూడా తీవ్రమైన వేదనగా మారుతోంది. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా దర్శన విధానాలలో పెరుగుతున్న అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా వీఐపీ దర్శనాల సంఖ్య నియంత్రణ లేకుండా పెరగడం వలన సామాన్య భక్తుడి అవకాశాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. హోదా కలిగిన వ్యక్తులు తరచుగా దర్శించుకోవడం ఒక సాధారణ వ్యవహారంగా మారిపోయింది. అంతేకాకుండా వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సిఫారసు లేఖలతో వచ్చే వారికి కూడా అదే ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడటం మరింత ఆందోళనకరమైన విషయం. దీని వలన దర్శన వ్యవస్థ భక్తి ఆధారంగా కాకుండా పలుకుబడి, పరిచయాల ఆధారంగా నడుస్తున్నదన్న భావన ప్రజల్లో బలపడుతోంది. భగవంతుని దృష్టిలో అందరూ సమానులనే భావనహిందూ ధర్మానికి మూలసిద్ధాంతం. దేవుని ముందు రాజు, పేదవాడుఅనే తేడా లేదని మన శాస్త్రాలు స్పష్టంగా బోధించాయి. అటువంటి ధార్మిక నేపథ్యంతో చూసినప్పుడు ప్రత్యేక హోదాల ఆధారంగా దర్శనాల విభజన జరగడం ధర్మసూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తోంది. దేవాలయం సామాజిక హోదాల ప్రదర్శన వేదికగా మారకూడదు. ఇక్కడ ఒకఅత్యంత కీలకమైన అంశాన్ని గంభీరంగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒకసారి స్వామివారి దర్శనం పొందిన భక్తులకు కొంత నిర్దిష్ట కాలం తర్వాత మాత్రమే మరల దర్శన అవకాశం ఇవ్వాలనే విధానం తప్పనిసరిగా అమలులోకి రావాలి. పదే పదే, వారానికోసారి లేదా నెలకు పలుమార్లు అదేవ్యక్తులు దర్శించుకోవడం వలన లక్షలాదిమంది భక్తులు ఒక్కసారి దర్శనం కోసం కూడా దీర్ఘకాలం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దర్శనం అనేది వ్యక్తిగత అలవాటు కాదు, అది సమూహానికి చెందిన పవిత్ర అవకాశం అనే భావనను తిరిగి బలపరచాలి. నేటి పరిస్థితుల్లో సామాన్య భక్తుడు దర్శనం పొందాలంటే తన భక్తిని కాకుండా తన అదృష్టాన్ని పరీక్షించుకోవాల్సిన స్థితి నెలకొంది. ఇది ఆధ్యాత్మిక అనుభూతిని తీవ్రంగా దెబ్బతీస్తోంది. సిఫారసు లేఖల సంస్కృతి భక్తి విలువలను మసకబారుస్తోంది. దేవుడి సన్నిధిలో సమానత్వం ఉండాల్సిన చోట అధికారుల దగ్గర చేరుకునే సామర్థ్యమే ముఖ్యమన్న భావన సమాజంలో వ్యాపిస్తోంది. హైందవ సంప్రదాయంలో దేవాలయం సమానత్వానికి, సామాజిక ఐక్యతకు ప్రతీక. అక్కడ కులం, వర్గం, హోదా వంటి భేదాలు ఉండకూడదు. కానీ నేటి ఆచరణలో ఇవన్నీ దర్శనాల వద్ద స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆధ్యాత్మిక చరిత్రను పరిశీలిస్తే మహానుభావులంతా తమను తాము దేవుని ముందు అతి చిన్నవారిగా భావించారు. అలాంటి వినయం నేటి దర్శన వ్యవస్థల్లో కనుమరుగవుతున్నది. దేవస్థాన పాలకులు, ప్రభుత్వాలు ఈ అంశాన్ని అత్యంత బాధ్యతతో పరిగణించాలి. దర్శనవిధానాలలో పారదర్శకత, సమానత్వం తీసుకురావడం అత్యవసరం. ఒకసారి దర్శనం పొందినవారికి కాలపరిమితి విధించడం, వీఐపీ దర్శనాలను నిజంగాఅత్యవసర సందర్భాలకు మాత్రమే పరిమితం చేయడం వంటి సంస్కరణలు అమలైతే సామాన్య భక్తుడికి న్యాయం జరుగుతుంది. భక్తుడు దేవాలయానికి వచ్చేది ప్రశాంతత కోసం కానీ గంటల తరబడి వేచిఉండడం, శారీరక ఇబ్బందులు పడడంవలన ఆ ప్రశాంతత కరిగిపోతోంది. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే భవిష్యత్తులో భక్తి భావం క్రమంగా తగ్గిపోయే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. దేవాలయాలు భక్తి కేంద్రాలుగా కాకుండా అధికార కేంద్రాలుగా మారితే అది ఆధ్యాత్మికంగా సమాజానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. అందుకే ఇప్పుడు సమాజం మొత్తం ఆలోచించాల్సిన సమయం వచ్చింది. దేవుడు అందరికీ సమానుడైతే దర్శన అవకాశాలు కూడా సమానంగా ఉండాలని మౌలిక సూత్రాన్ని తిరిగి స్థాపించాల్సిన అవసరం ఉంది. సామాన్య భక్తుడి కన్నీరు, అలసట, నిరాశలను పాలకులు గుర్తించినప్పుడే నిజమైన ఆధ్యాత్మిక సంస్కరణలు సాధ్యమవుతాయి. అప్పుడే దేవాలయాలు తిరిగి భక్తి, విశ్వాసాల కేంద్రాలుగా నిలుస్తాయి. ఇది కేవలం ఒక దేవస్థానానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు, ఇది మన ఆధ్యాత్మిక విలువల భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న. దీనిపై సమాజం చైతన్యంతో స్పందించాల్సిన అవసరం ఉంది. ●

# స్వర్ణ ధరల నీడలో ఆయుర్వేదం

తిప్పర్తి శ్రీనివాస్

దేశీయ సంప్రదాయ వైద్య విధానాలలో ఆయుర్వేదానికి ప్రత్యేక స్థానంఉంది. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ వైద్యశాస్త్రం కేవలం చికిత్సకే పరిమితం కాకుండా జీవన విధానంగా, ఆరోగ్య సంరక్షణ పద్ధతిగా భారతీయ సమాజంలో లోతుగా నాటుకుపోయింది. 'సర్వే సంతు నిరామయాః' అన్న భావనను ఆచరణలో పెట్టిన ఆయుర్వేదం, ఒకప్పుడు గ్రామీణ ప్రజలకు అత్యంత చేరువైన వైద్యవిధానం. అయితే నేటి పరిస్థితుల్లో బంగారం, వెండి వంటి లోహాల ధరలు విపరీతంగా పెరగడంతో ఆయుర్వేద ఔషధాల ఖర్చు కూడా ఆకాశాన్ని తాకుతోంది. ఈ పరిణామం ఆయుర్వేదాన్ని పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారుస్తుందా? అన్న ప్రశ్న తీవ్రంగా ఆలోచింపజేస్తోంది. ఆయుర్వేదంలో బంగారం, వెండి వంటి లోహాలకు ప్రత్యేకమైన ఔషధ ప్రాముఖ్యత ఉంది. స్వర్ణ భస్మ, రాజత భస్మ వంటి తయారులు రోగ నిరోధక శక్తిని పెంచడంలో, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలో కీలకపాత్ర పోషిస్తాయని ఆయుర్వేద గ్రంథాలు పేర్కొంటాయి. ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం కోసం ఇచ్చే స్వర్ణ ప్రాశనంలో బంగారం కీలక అంశం. అలాగే నరాల వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలు, మానసిక ఆరోగ్యసమస్యల చికిత్సలో ఈ భస్మలకు ప్రాధాన్యం ఉంది. కానీ అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో బంగారం, వెండి ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, ఈ ఔషధాల తయారీ ఖర్చు భారీగాపెరిగింది. దీని ప్రత్యక్ష ప్రభావం ఆయుర్వేద వైద్యం ఖర్చులపై పడుతోంది. ఒకప్పుడు తక్కువ ఖర్చుతో లభించిన ఆయుర్వేద మందులు, నేడు మధ్యతరగతి ప్రజలకు కూడా భారంగా మారుతున్నాయి. పేద ప్రజల సంగతి చెప్పనవసరం లేదు. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రుల్లో కొంతవరకు ఉచిత చికిత్స అందుతున్నప్పటికీ, అవసరమైన అన్ని ఔషధాలు అందుబాటులో ఉండడం లేదు. ప్రైవేటు ఆయుర్వేద ఆసుపత్రులు, ఫార్మసీలలో ధరలు మరింత ఎక్కువగా ఉండటంతో పేదలు ఆయుర్వేద వైద్యానికి దూరమవుతున్నారు. ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఇది సామాజిక ఆరోగ్యానికి సంబంధించిన సమస్య. ఆధునిక వైద్య విధానాలతో పోలిస్తే ఆయుర్వేదం దుష్ప్రభావాలు తక్కువగా ఉండే, సహజ చికిత్స పద్ధతి. అలాంటి వైద్య విధానం పేదలకు అందకుండాపోవడం అంటే, ఆరోగ్య అసమానతలు మరింత



పెరగడమే. ఒకవైపు సంపన్నులు ఖరీదైన ఆయుర్వేద చికిత్సలు పొందుతుంటే, మరోవైపు పేదలు తక్కువ నాణ్యత గల ప్రత్యామ్నాయాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈసమస్యకు ప్రభుత్వవిధానాల పాత్రకూడా కీలకం. ఆయుష్ మంత్రిత్వశాఖ ద్వారా ఆయుర్వేదాన్ని ప్రోత్సహిస్తున్నామని చెప్పుకుంటున్నప్పటికీ, భూమి స్థాయిలో పేదలకు అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. బంగారం, వెండి వంటి లోహాల ధరల పెరుగుదల వల్ల ఏర్పడిన ఖర్చును భరించేందుకు ఆయుర్వేద ఔషధ తయారీదారులకు ప్రత్యేక సబ్సిడీలు ఇవ్వడం, ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రుల్లో స్వర్ణ, రాజత భస్మ ఆధారిత మందులను ఉచితంగా లేదా తక్కువ ధరకు అందించడం వంటి చర్యలు అవసరం. అదే సమయంలో ఆయుర్వేద వైద్యులు, పరిశోధకులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే, తక్కువ ఖర్చుతో సమాన ఫలితాలు ఇచ్చే ప్రత్యామ్నాయ ఔషధ సూత్రాలను అభివృద్ధి చేయడం కాలానుగుణ అవసరం. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, లోహాల వినియోగాన్ని తగ్గిస్తూ లేదా సమర్థవంతంగా వినియోగించే విధానాలపై పరిశోధన జరగాలి. అలా చేసినప్పుడే ఆయుర్వేదం 'ఎలైట్ మెడిసిన్'గా కాకుండా 'పబ్లిక్ మెడిసిన్'గా నిలుస్తుంది. మరోవైపు ప్రజల్లోనూ అవగాహన పెరగాలి. ఆయుర్వేదం అంటే తప్పనిసరిగా ఖరీదైన స్వర్ణ భస్మలే కావాలన్న భావనతప్పు. ఆహార నియమాలు, జీవన శైలి మార్పులు, స్థానికంగా లభించే ఔషధ మొక్కల వినియోగం వంటి అంశాలు కూడా ఆయుర్వేదంలో అంతే ముఖ్యమైనవి. వీటిని ప్రోత్సహించడం ద్వారా చికిత్స ఖర్చును తగ్గించవచ్చు. మొత్తానికి బంగారం, వెండి ధరల పెరుగుదల ఆయుర్వేద వైద్యాన్ని పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారుస్తున్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అయితే ఇది అనివార్యమైన పరిస్థితి కాదు. సరైన ప్రభుత్వ విధానాలు, శాస్త్రీయ పరిశోధనలు, సామాజిక బాధ్యత కలిగిన వైద్య దృక్పథం కలిసివస్తే, ఆయుర్వేదాన్ని మళ్లీ ప్రజల వైద్యంగా నిలబెట్టవచ్చు. లేనిపక్షంలో, భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన ఈ పురాతన వైద్య శాస్త్రం, కొద్ది మందికే పరిమితమైపోయే ప్రమాదం ఉంది. ఈ విషయంలో ఇప్పుడే చైతన్యం అవసరం లేదంటే ఆయుర్వేదం పేరు మాత్రమే మిగిలి, ప్రజల ఆరోగ్యానికి దూరమయ్యే పరిస్థితి తలెత్తుతుంది. ●

# రెండేళ్లుగా నిర్మాణం పూర్తికాని బస్‌షెల్టర్లు

**ఎ కొండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామం వద్ద విజయవాడ తిరువూరు ఎ కొండూరు జాతీయ రహదారి-30పై ఎన్ఎస్‌పి కాల్వ వద్ద కాకపోవడంతో ఈ ప్రాంత ఎస్సీ ఎస్టీ గిరిజన తండా గ్రామాల ప్రజలు ప్రయాణీకులు విజయవాడ తిరువూరు వెళ్లేందుకు బస్సులకోసం ఎండలో వానలో నిరీక్షణ చేయాల్సి రావడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా గత



మాన్‌సింగ్ తండా వద్ద గత ఎంపి హయాంలో మంజూరైన బస్‌షెల్టర్లను గుత్తేదార్ నిర్మాణం పూర్తి చేయకుండా బేస్‌మెంట్ ఫిల్లర్స్ వరకు నిర్మాణం పూర్తి చేసి సుమారు రెండేళ్ల కావస్తున్నా అసంపూర్తి నిర్మాణం పూర్తి విజయవాడ ఎంపి హయాంలో మంజూరై అసంపూర్తి నిర్మాణంలో ఉన్న ఈ రెండు బస్‌షెల్టర్ల నిర్మాణం పూర్తి చేసి ప్రయాణీకుల ఇబ్బందులు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఎంపిఎఫ్‌సి గోడౌన్ ప్రారంభానికి నోచుకోక రైతుల అవస్థలు

**ఎ కొండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం గ్రామంలో రూ.40లక్షలు వ్యయంతో రైతుల కోసం



నిర్మించిన ఎంపిఎఫ్‌సి గోడౌన్ నిర్మాణం గత రెండేళ్లుగా నత్తనడకన నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి నోచుకోకపోవడం వల్ల చీమలపాడు రామచంద్రాపురం కృష్ణారావుపాలెం గ్రామాల్లోని వివిధ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గోడౌన్ నిర్మాణం కొరకు రూ.40లక్షలు ఖర్చుపెట్టిన నిర్మించిన ఈ గోడౌన్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదార్ ఇష్టానుసారంగా నాసిరకం పనులతో నిర్మాణం పూర్తి చేయడం నిర్మాణం పూర్తయినా గోడౌన్‌ను అందుబాటులోకి తీసుకురాకపోవం వల్ల రైతులు పండించిన ధాన్యం ఇంకా ఇతర వాణిజ్య పంటల నిల్వలకు గోడౌన్ లేక తుఫాన్ వర్షాల సమయంలో ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వర్గాల సన్నచిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇకనైనా ఈ గోడౌన్‌ను వెంటనే ప్రారంభించి రైతులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత సన్న చిన్నకారు రైతులు కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# విద్యుత్ పోల్స్ ఏర్పాటులో దెబ్బతిన్న కృష్ణావాటర్ పైప్‌లైన్

## - నిలిచిపోయిన కృష్ణా జలాలు

**ఎ కొండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో ముఖ్యంగా కిడ్నీ ప్రభావిత గ్రామాల్లోని ప్రజలకు రూ.50కోట్ల జలజీవన్ నిధుల వ్యయంతో నిర్మించిన జలజీవన్



మిషన్ పైప్‌లైన్‌కు ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల గ్రామం వద్ద విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసే గుత్తేదార్ అవగాహనలో అధికారులు విద్యుత్ స్థంభాల ఏర్పాటుకు అవగాహన లోపంతో ట్రాక్టర్‌తో డ్రిల్లింగ్ చేసి గోతులు తీయడం వల్ల అనేక గ్రామాల్లో గురువారం కృష్ణాజలాల సరఫరా నిలిచిపోవడంతో ఆయా వర్గాల కిడ్నీ రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ విద్యుత్ పోల్స్ ఏర్పాటు కోసం ఎ కొండూరు విసన్నపేట రాష్ట్ర రహదారి పక్కన ఈ డ్రిల్లింగ్ ద్వారా పోల్స్ కొరకు వేసే గోతుల పక్కన ఈ కృష్ణవాటర్ పైప్‌లైన్ 350 ఎంపి పైప్‌లైన్ కుమ్మరికుంట్ల తండా వద్ద ఈ డ్రిల్లింగ్‌లో దెబ్బతిని కృష్ణావాటర్ వృధాగా పోతుండడంతో కుమ్మరికుంట్ల, రేపూడి తండా, ఎల్ఐజి తండా, లింగ్యా తండా, పాత రేపూడి, కొత్త రేపూడి, ఎ కొండూరు తండా, చైతన్య నగర్, మత్రియా తండా, అట్లప్రగడ, పాత కొండూరు, జానల గడ్డి, కంభంపాడు, గొల్లమందల, గొల్లమందల తండా గ్రామాలకు కృష్ణావాటర్ సరఫరా గురువారం నుండి నిలిచిపోయింది. ఈ కృష్ణా వాటర్ పైప్‌లైన్‌ను అవగాహన రాహిత్యంతో నష్టపర్చిన విద్యుత్ పోల్‌న్స ఏర్పాటు గుత్తేదార్‌పై చర్యలు తీసుకొని పాడైపోయిన కృష్ణవాటర్ పైప్‌లైన్‌ను వెంటనే బాగుచేసి కృష్ణాజలాల సరఫరాకు చర్యలు తీసుకుని ఆదుకోవాలని పై గ్రామాల కిడ్నీ ప్రభావిత గ్రామాల ప్రజలు ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# నేడు అంతర్గత జలమార్గాల వృద్ధి మూడో సమావేశం

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్త :** వివిధ రాష్ట్రాల్లో అంతర్గత జల రవాణాను మరింత అభివృద్ధి చేసేందుకు ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల కి సంబంధించి కొత్త కార్యక్రమాలను ప్రారంభించే లక్ష్యంతో అంతర్గత జలమార్గాల అభివృద్ధి మండలి (ఐడబ్ల్యూడీసీ) మూడవ సమావేశం జనవరి 23న కేరళలో కొచ్చిలో కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ అధ్యక్షతన ఒకరోజు జరగనుందని ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐడబ్ల్యూఏఐ) ఛైర్మన్ సునీల్ పలివాల్ తెలిపారు. ఈ సమావేశానికి ఆ శాఖ సహాయమంత్రి శంతను ఠాకూర్, ఏపి మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులు పాల్గొంటారన్నారు.

# శివ్ నాడార్ విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు అడ్మిషన్లు ప్రారంభం

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం మొదటిగా చట్టబద్ధం చేసిన చెన్నైలోని శివ్ నాడార్ విశ్వవిద్యాలయం 202627 విద్యా సంవత్సరానికి తన అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లకు అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు సంస్థ ప్రతినిథులు ప్రకటించారు. జనవరి 15 నుంచి విశ్వవిద్యాయలం పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. సీట్ల సంఖ్య, పరీక్షా విధానం, సిలబస్, స్కాలర్‌షిప్ తదితర వివరాలు ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. పరిశ్రమ డిమాండ్లకు అనుగుణంగా కొత్తగా అందుబాటులోకి వస్తున్న కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదల

**అమరావతి, జనవరి 22, ప్రభాతవార్త :** జెనిత్ బ్లాక్ ఎడిషన్‌ను మార్కెట్లో విడుదల చేశామని బ్లెండర్స్ ప్రైడ్ పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంవో దేబాశ్రీ దాస్ గుప్తా తెలిపారు. ఆకర్షణీయమైన నలుపు రంగుతో మెరుగైన విలాసం, విలక్షణతకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. పేర్కొన్నారు. ఈ జెనిత్ బ్లాక్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకమైన స్టోర్స్‌లో మాత్రమే లభిస్తోందన్నారు.

# ఇంటి వద్ద నుంచే ఫోన్ ద్వారా పురపాలక సేవలు పొందండి

## గుంటూరు నగర కమిషనర్ మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, జనవరి 22 ( ప్రభాత వార్త ) : ప్రతి ఒక్కరూ ఖీ పురమిత్ర యాప్ ఖీ ను డౌన్లోడ్ చేసుకుని ఇంటి వద్ద నుంచే ఫోన్ ద్వారా అన్ని రకాల పురపాలక సేవలను పొందాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ సూచించారు. ఈ పురమిత్ర యాప్ ద్వారా 122 రకాల పురపాలక సేవలు, గ్రీవెన్స్ లు, బిల్లుల చెల్లింపులను చేతిలోని ఫోన్ ద్వారా ఇంటి వద్ద నుంచి పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రతిరోజు ఆఫీసుల చుట్టూ తిరిగే పని లేకుండా సులభతరంగా ఈ యాప్ ద్వారానే సేవలను పొందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు ఇచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కార స్థితి ఎప్పటికప్పుడు తెలుసుకునే స్థితి ఉందన్నారు. ఇప్పటికే 55 వేల 265 మంది యాప్ను డౌన్లోడ్ చేసుకున్నారని మిగతా ప్రతి ఒక్కరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

# విజయవాడ వార్త

# జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 22,ప్రభాతవార్త:** సిపి రాజశేఖరబాబు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా గురువారం వాహన తనిఖీలను నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో



ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా విజిబుల్ పోలీసింగ్,ఆకస్మిక వాహన తనిఖీలను నిర్వహించారు. అక్రమ మద్యం,గంజాయి,నిషేధిత గుట్కా,అక్రమ నగదు,ఇతర చట్ట వ్యతిరేక రవాణాను నియంత్రించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.హెల్మెట్ ధరించని వారు,సీట్ బెల్ట్ పెట్టని వారు,ట్రిపుల్ రైడింగ్,రాష్ డ్రైవింగ్,రిపీటెడ్ చలానాలు ఉన్న వాహనదారులను గుర్తించి వారికి అవగాహన కల్పించారు.

# సిద్దార్థలో 23,24 తేదీలలో జాతీయస్థాయి పరిశథనా సమ్మేళనం

పెనమలూరు జనవరి22,ప్రభాతవార్త : విద్యార్థుల్లో పరిశోధన,ఆలోచన నైపుణ్యత, ఆవిష్కరణలపట్ల ఆసక్తి పెంపొందించుకోవటానికి ఇటువంటి జాతీయస్థాయి వేదికలు దోహదపడ నుండి 2వేల మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించబోతున్నారు.విద్యార్థులకు వారి విద్యాప్రయాణంలో ఒక మైలురాయిగా ఈ సమ్మేళనం నిలువబోతుందని తెలిపారు.




తాయని సిద్దార్థ డీమ్‌డ్‌టుబి యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ పి.వెంకటేశ్వరరావు తెలిపారు. కానూరు సిద్దార్థ యూనివర్సిటీలో ఈనెల 23,24తేదీలలో ఈసిఈ,సిఎస్ఈ,ఐటి,ఎంబిఏ విభాగాల సంయుక్త ఆథ్వర్యంలో అంతర్జాతీయ పరిశోధన సాంకేతిక సమ్మేళనం2026 నిర్వహించనున్నారు.ఈ మేరకు గురువారం యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవిదేశాల విద్యార్థులు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకొని అంతర్జాతీయస్థాయికి తమ విద్యా ప్రమాణాలను పెంచుకోవాలని కోరారు.అనంతరం సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో డీన్ డి.వెంకటేశ్వరరావు, రిజిస్ట్రార్ ఎం.రవిచంద్,ఐటి విభాగాధిపతి,సదస్సు కన్వీనర్ ఎం.సునీత, సిఎస్ఈ విభాగాధిపతి డి.రాజేశ్వరరావు, ప్లేస్‌మెంట్ అధికారి కె.శ్రీనివాస్ అధ్యాపకబృందం పాల్గొన్నారు.

# స్టెరాయిడ్ల వాడకంతో కంటి చూపుకు ముప్పు

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్త :** భారతదేశంలో స్టెరాయిడ్ల వినియోగం పెరిగిపోతుండటం సెకండరీ గ్లాకోమాఖి అనే ప్రమాదకరమైన కంటి సమస్యకు ప్రధాన కారణమవుతోందని, ఇది శాశ్వత అంధత్వానికి దారితీస్తుందని డాక్టర్ అగర్వాల్స్ ఐ హాస్పిటల్ డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అలర్జీలు, చర్మ వ్యాధులు, శ్వాసకోశ సమస్యలకు వాడే స్టెరాయిడ్లు, ప్రిస్క్రిప్షన్ లేకుండా దొరికే కంటి చుక్కల మందులు దీర్ఘకాలం వాడితే కంటిపై ఒత్తిడి పెరిగి కంటి నాడికి దీర్ఘకాలిక నష్టం వాటిల్లుతుందన్నారు. దీనిపై అవగాహన



కార్యక్రమంలో దేశవ్యాప్తంగా డయాబెటిక్ రోగులకు ఉచిత గ్లాకోమా పరీక్షలను ఫిబ్రవరి 15, 2026 వరకు అందిస్తున్నామన్నారు.

# ప్రియుడి పై మోజుతో భర్తను చంపిన భార్య

**దుగ్గిరాల మండలం,జనవరి22(ప్రభాతవార్త):** ప్రియుడిపై మోజుతో కట్టుకున్న భర్తనే కడతేర్చిన భార్య.భర్తను చంపిన అనంతరం రాత్రంతా పోర్న్ వీడియోలు చూస్తూ కూర్చున్న సైకో భార్య. పోలీసుల కథనం ప్రకారం,గుంటూరు జిల్లా దుగ్గిరాల మండలం చిలువూరు లో రెండు రోజులు క్రితం అనుమాస్పద స్థితిలో మృతిచెందిన లోకం శివనగరాజు అనే వ్యక్తి.ఇతనికి 2007లో లక్ష్మీ మాధురి అనే మహిళతో వివాహం జరిగి ఇద్దరు పిల్లలతో కలిసి జీవనం సాగిస్తున్న శివనగరాజు, ఐతే గతంలో పెళ్ళికిముందు లక్ష్మీ మాధురి,విజయవాడలోని ఒక సినిమా థియేటర్లో టికెట్ కౌంటర్లో పనిచేస్తున్న క్రమంలో గోపి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడి, అతనితో వివాహేతర సంబంధం పెట్టుకుంది.భర్త చేస్తున్న ఉల్లిపాయల వ్యాపారం నచ్చక, అతన్ని హైదరాబాద్‌లో గోపి నిర్వహిస్తున్న కారు ట్రావెల్స్‌లో ఉద్యోగం చేసేందుకు పంపి, గోపీతో అక్రమసంబంధం నడుపుతుంది.ఇటీవల శివనగరాజు సొంత గ్రామానికి తిరిగి రావడంతో, అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఎలాగైనా అతని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించు కున్న లక్ష్మిమాధురి బిర్యానీ వండి, భర్తకు పెట్టే బిర్యానీలో 20 నిద్రమాత్రలు పొడిచేసి కలిపింది. భర్త గాఢ నిద్రలోకి వెళ్లాక,ప్రియుడు గోపీని ఇంటికి పిలిచి, అతనితో కలిసి భర్తను హత్యకు పథకం వేసింది.ప్రియుడు గోపి ఛాతిపై కూర్చోగా, భర్త మొహంపై దిండు పెట్టి అతనికి ఊపిరి ఆడకుండా చేసి, హత్య చేసింది.గోపి వెళ్లిపోయాక రాత్రంత పోర్న్ వీడియోలు చూస్తూ గడిపింది. నాగరాజు మరణవార్త తెలియడంతో అతని తండ్రి, పోలీసులకు ఫిర్యాదు చేయటంతో, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు, లక్ష్మి మాధురిని విచారించగా, తొలుతగుండెపోటుతో మరణించాడు అని నమ్మించే ప్రయత్నం చేసింది.చివరకు మృతుడి చెవులోంచి రక్తం రావడం గమనించిన పోలీసులు భార్య శివ మాధురిను విచారించగా హత్య చేసినట్టు తేలింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గురువారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండల పరిధిలోని చింతలపూడి ఎమ్మెల్యే స్వగృహంలో ఈ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 29మంది లబ్దిదారులకు రూ.18,74,734 అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, బండ్లమూడి బాబూరావు, గణిపిశెట్టి రామకృష్ణ, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ పిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, దొప్పలపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ ను కలిసిన మేయర్

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 22 ( ప్రభాత వార్త ) :** కోటప్పకొండ లోని త్రికోటేశ్వర స్వామిని దర్శించుకుని గుంటూరు నగరానికి వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని గురువారం గుంటూరు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మర్యాద పూర్వకంగా కలిశారు. డిప్యూటీ సీఎం పవన్ కు గులాబీ పువ్వు అందించి మేయర్ స్వాగతం పలికారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ స్థానం నిలుపుకోవాలి : అర్జునరావు

**విజయవాడ కార్పొరేషన్,జనవరి 22,ప్రభాతవార్త:** స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ స్థానం నిలుపుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు పేర్కొన్నారు. గురువారం ప్రధాన కార్యాలయంలోని నూతన భవనంలోని మీటింగ్ హాలులో ప్రజారోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25లో విజయవాడకు సూపర్ స్వచ్ఛ్ లీగ్ సిటీ పురస్కారం అందుకోవడం గర్వకారణమని,దానికి ముఖ్య కారణం సిబ్బంది చేసిన శ్రమ అని అభినందించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025-26లో కూడా విజయవాడను ఉత్తమమైన స్థానం మనం నిలుపుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టూల్ కిట్‌ని వివరించారు. దానికనుగుణంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని విజయవాడను ఉత్తమమైన స్థానంలో నిలిపేందుకు నిరంతర కృషి




అవసరమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ,డాక్టర్ గోపాలనాయక్,శానిటరీ సూపర్‌వైజర్లు,సెక్రటరీలు పాల్గొన్నారు.

# పీహెచ్‌సీకి ఐడిబిఐ బ్యాంకు వైద్యపరికరాల వితరణ

**పెనమలూరు జనవరి22,ప్రభాతవార్త :** పేదవర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ఐడిబిఐ బ్యాంకు సహకారంతో మౌలిక సదుపాయాలు వైద్యపరికరాలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేయడం అభినందనీయమని పెనమలూరు ఆసుపత్రులు,పాఠశాలల్లో మౌలికసదుపాయాలు ఏర్పాటుచేయడంద్వారా పేదవర్గాలకు మరింత ప్రయోజనకరంగా ఉంటుందని తెలిపారు. సిఎస్ఆర్ గ్రాంట్ రూపంలో అందించిన ఐడిబిఐ బ్యాంకుసిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.



ఎమ్మెల్యే బోడేప్రసాద్ అన్నారు. పెనమలూరు పీహెచ్‌సీ ఆసుపత్రికి 3లక్షల రూపాయల వైద్యపరికరాలు గురువారం ఐడిబిఐ బ్యాంకు అధికారులు అందజేసారు.దాతల సహకారంతో ప్రభుత్వ సంస్థలు అందంగా ప్రభుత్వ బ్యాంకు అధికారులను స్ఫూర్తిగా తీసుకొని వ్యాపారస్తులు,స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అనుమోలు ప్రభాకరరావు,కోయా ఆనందప్రసాద్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్ఫూర్తిగైడ్స్ పంపిణీ

**కంకిపాడు జనవరి22,ప్రభాతవార్త :** కూటమిప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన విద్యావ్యవస్థ పునరుద్ధరణలో భాగంగా ఆదేశాలమేరకు నూతన టెక్నాలజీని విద్యకు జోడిస్తూ నూతన విద్యావ్యవస్థకు శ్రీకారంచుడుతూ ప్రత్యేకంగా తీర్చిదిద్దనున్నారని



ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు స్ఫూర్తిగైడ్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం విద్యపట్ల కూటమిప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని మాజీ ఎమ్మెల్సీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటి మరియు విద్యాశాఖామంత్రి నారాలోకేష్ తెలిపారు.గురువారం ఉయ్యూరు జెడ్‌పిహెచ్ స్కూల్లో విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ విద్యార్థులకు స్ఫూర్తి గైడ్‌లను పంపిణీచేసారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పడవల మధుసూదనరావు, ఉయ్యూరు జెడ్‌పీహెచ్ స్కూల్ ఛైర్మన్ ఆరేపల్లి శివసాయి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారమైన బ్రతుకుబండి

**పెనమలూరు జనవరి22,ప్రభాతవార్త :** మిద్దెలు మేడలు అవుతున్నాయి. పేదవాడి బ్రతుకు మారడంలేదు.ఎన్నికాలాలు గడిచిన, సంవత్సరాలు దొర్లిపోయిన తమ జీవితంలో మార్పులేదు,తమ బ్రతుకులలో భారం తగ్గలేదు. గురువారం ఉదయం కానూరు వద్ద కనిపించిన దృశ్యమిది. తెల్లగతెలవారకముందే జీవననావ ప్రారంభమైంది. కుటుంబపోషణ నిమిత్తం భారమైన బండిని లాగుతూ ఉన్న వ్యక్తి యొక్క బ్రతుకుబండి గాథ.



# పశువులకు వైద్యశిబిరం

**తిరువూరు, జనవరి 22, ప్రభాతవార్త :** తిరువూరు మండలం కోకిలపాడు, రోలపడి గ్రామాల్లో తిరువూరు ఏడి కిషన్ సింగ్, డాక్టర్ అభిలాష్, డాక్టర్ శ్వేత ఆధ్వర్యంలో గురువారం పశువులకు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో గొర్రెలు, మేకలు నివారణ అదేవిధంగా గేదెల్లో ఆవులు గుడి పరీక్షలు ఎదగ రావడానికి, గుడ్డుమూతు, కట్టని ఆవులకి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది నాగేంద్ర, స్వప్న, వెంకటేశ్వరావు, సాగర్, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆప్కో చేనేతలను అమెజాన్ ద్వారా కస్టమర్లతో అనుసంధానం

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్త :** భారతదేశ చేనేత నేత కార్మికులకు మద్దతు ఇచ్చేందుకు ఆప్కో, అధీకృత, అధిక నాణ్యత గల చేనేత ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందిస్తున్నట్లు అమేజాన్ ఇండియా ప్రతినిథులు తెలిపారు. రియల్‌టైమ్ ఆర్డర్ ట్రాకింగ్, ఆటోమేటెడ్ చెల్లింపులు కార్యాచరణ అంశాలను క్రమబద్ధీకరించడంతో చేనేతలకు డిజైన్లను మెరుగుపరచడానికి, కలెక్షన్లను విస్తరించడానికి, నాణ్యత, స్థిరత్వాన్ని పెంచడానికి ఆప్కోకు మద్దతునిస్తున్నామన్నారు.

# మధుమేహం మేనేజ్‌మెంట్ అడ్డంకుల పట్ల ఇన్నోవేషన్

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్త :** మధుమేహం మేనేజ్‌మెంట్ అడ్డంకుల పట్ల ఇన్నోవేషన్ ఆధారిత అవగాహనకు ఎక్స్‌పర్టులు పిలుపునిస్తున్నారు. హుతలె ధి చేంజ్ పేరుతో ఒక ఇనిషియేటివ్‌ని లాంచింగ్‌ను బాలీవుడ్ యాక్ట్రెస్ రవీనా టండన్ చేశారు. 10 కోట్ల మంది భారతీయులు ఈ రోగముతో బాధపడుతున్నారని మన దేశమును ప్రపంచపు మధుమేహాపు రాజధాని అని పిలుస్తుండడం ఆందోళనకరమని ఈ రోగులు భయము, సిగ్మా లేదా వారి పరిస్థితి పట్ల అవగాహన లేక మరియు లభ్యతలో వున్న ఆస్టన్లు తెలియక చికిత్సను ఆలస్యం లుదా వదిలీ వేస్తున్నారని కన్సల్టెంట్ ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ వై. ఐశ్వర తెలిపారు.

# అత్యంత వైభవంగా వెంకటేశ్వర స్వామి49వ కళ్యాణ మహోత్సవం

**అమరావతి, జనవ0 22, ప్రభాతవార్త :** అమరావతి మండల పరిధిలోని మల్లాది గ్రామం నందు మహిమ గల మర్రిచెట్టుగా ప్రసిద్ధిగాంచిన పద్మావతి అండాల్ సమేత వట వృక్షాంతర్గత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 49 తిరునాళ్ల మహోత్సవం గురువారం నిర్వహించారు. 50 సంవత్సరాలలో అడుగుపెడుతున్న సందర్భంగా అత్యంత ఘనంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయం అర్చకులు శ్రీనివాస చార్యులు అత్యంత వైభవంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వటవృక్షానికి చుట్టూ దీపారాధన చేసి ప్రదర్శన చేశారు. ఆలయ కమిటీ వారు ఎలాంటి అసౌకర్యాలకు లేకుండా సకల సదుపాయాలు భక్తులు కల్పించారు. వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పల్నాడు జిల్లా వార్త



# కోటప్పకొండలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక పూజలు

## రూ.3.90 కోట్లతో నిర్మించిన నూతన రహదారికి ప్రారంభోత్సవం

నరసరావుపేట, జనవరి 22 ప్రభాతవార్త : ప్రసిద్ధ శైవ క్షేత్రమైనకోటప్పకొండలో కొలువై ఉన్న శ్రీత్రికోటేశ్వరస్వామిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గురువారం భక్తిశ్రద్ధలతో దర్శనంచేసుకున్నారు. కోటప్పకొండలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ జానసైదా, జనసేన ఇంచార్జీ సయ్యద్ జిలానీ తదితరులు పవన్ కళ్యాణ్ కు స్వాగతం పలికారు. అనంతరం ఘాట్ రోడ్డు మార్గం ద్వారా కొండపైకి చేరుకున్నారు.



కొండపై వేంచేసి ఉన్న శ్రీ త్రికోటేశ్వర స్వామి పాదాభిషేకసేవలోఉపముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఆలయఅర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు దంపతులు ఉప ముఖ్యమంత్రి పవన్



కళ్యాణ్ ను ఘనంగా సత్కరించారు. దర్శనానంతరం కోటప్పకొండ నుంచి కొత్తపాలెం వరకు రూ.3.90 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన రహదారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. కోటప్పకొండకు వచ్చే భక్తుల రాకపోకలకు ఈ రహదారి మరింత సులభతరం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు. ముఖ్యంగా మహాశివరాత్రి రోజున జరిగే తిరునాళ్ల సమయంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రమాదాల నివారణకు ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. శ్రీ త్రికోటేశ్వర స్వామి ఆలయం లక్షలాది భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చొరవతో రూ.3.90 కోట్లతో నూతన రహదారి ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ రహదారి వల్ల కోటప్పకొండకు తిరునాళ్ల సమయంలో వచ్చే భక్తులకుట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయనిఅన్నారు. కోటప్పకొండలో భక్తుల సౌకర్యం కోసం అన్ని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తుందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, కోటప్పకొండ కేవలం ఒక పుణ్యక్షేత్రమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక విశ్వాస కేంద్రమని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర క్షేత్రాలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. త్వరలోజరిగేమహాశివరాత్రి తిరునాళ్లను దృష్టిలోఉంచుకుని అన్ని శాఖల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల, జాయింట్ కలెక్టర్ సంజన సింహా, ఎస్పీ కృష్ణారావు, డి.ఎఫ్.ఓ కృష్ణ ప్రియ, మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె. శివశ్రీనివాస్ రావు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటప్పకొండ-కొత్తపాలెం రోడ్డును ప్రారంభించిన డిప్యూటీ పవన్ కళ్యాణ్

నరసరావుపేట జనవరి 22 ప్రభాత వార్త ::రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి వారి భక్తులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కోటప్పకొండ కొత్తపాలెం గ్రామాల మధ్య పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించిన నూతన రహదారిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం కోట్పకొండ క్షేత్ర దర్శనం అనంతరం కొండ దిగువన ఉన్న శివస్థూపం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రోడ్డుపై నడుస్తూ నాణ్యతను పరిశీలించారు. రూ. 3.9 కోట్ల నిధులతో 8 కిలోమీటర్ల మేర ఈ నూతన రహదారిని నిర్మించారు. గత అసెంబ్లీ సమావేశాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ అరవింద్ బాబు భక్తుల సౌకర్యార్థం ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని





పవన్ కళ్యాణ్‌కు అర్జీ ఇచ్చారు. శివరాత్రి ఉత్సవాలలోపు రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కోటప్పకొండ కొత్తపాలెం మధ్య నిర్మించిన ఈ రోడ్డుతో శివరాత్రి ఉత్సవాలకు వచ్చే సుమారు లక్షన్నర మంది భక్తుల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. కొత్తపాలెం గ్రామ పరిసరాల్లోని రైతులకు, గోనేపూడి పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఇబ్బందులు తొలగనున్నాయి. రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా గోనేపూడి పాఠశాల విద్యార్థులు పవన్ కళ్యాణ్‌ను కలిసి తమ కోసం రహదారి సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. గోనేపూడి జిల్లా పరిషత్ పాఠశాలకు క్రీడా మైదానంతోపాటు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు, జనసేన నరసరావుపేట ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలాని, జిల్లా కలెక్టర్ శ్రీమతి కృత్తికా శుక్లా తదితరులు పాల్గొన్నారు. త్రికోటేశ్వర స్వామి దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో కొండ చుట్టూ గిరిప్రదక్షణ మార్గం నిర్మాణానికి సంబంధించి రూపొందించిన లే అవుట్ ని పరిశీలించారు. పల్నాడు రేంజ్ డీఎఫ్ఓ శ్రీమతి జి. కృష్ణప్రియ అటవీ మార్గంలో రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన ప్రదేశాన్ని చూపించారు. అటవీశాఖ నుంచి ఇవ్వాల్సిన అనుమతుల ప్రక్రియను వివరించారు. కోటప్పకొండ గిరిప్రదక్షణకు వచ్చే భక్తుల సంఖ్య రాను రాను పెరుగుతున్న నేపథ్యంలో త్వరితగతిన గిరిప్రదక్షణ మార్గం నిర్మాణ ప్రక్రియ పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం కోటప్పకొండ ఘాట్ రోడ్డులో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనవిహారి జింకల పార్కును పవన్ కళ్యాణ్ సందర్శించారు. పార్కులోనికి వెళ్లి జింకలకు స్వయంగా ఆహారం అందించారు. ఈ జింకల పార్కులో మచ్చల జింకలు ఉన్నాయని, జింకల సంరక్షణకు, వాటికి ఇబ్బందులు కలగకుండా పర్యాటకుల సందర్శనకు ఏర్పాట్లు చేసినట్టు అటవీశాఖ అధికారులు ఆయనకు వివరించారు. వనవిహారి పార్కుకు అనుసంధానంగా ఉన్న అటవీ భూబాగాన్ని పార్కులో ఉన్న వివిధ రకాల పక్షి జాతుల వివరాలు తెలియజేశారు. పార్కులో ఉన్న వృక్ష జాతుల వివరాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను పవన్ కళ్యాణ్ అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్క్ సందర్శన నిమిత్తం ఏర్పాటు చేసిన ట్రైన్ ను పరిశీలించి, దాని నిర్వహణ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా చంద్రబాబు, లోకేష్ దావోస్ పర్యటన

నరసరావుపేట జనవరి 22 ప్రభాతవార్త ::గ్రీన్ ఎనర్జీ రంగంలో 2029 నాటికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ల పర్యటన సాగుతుందని అన్నారు. దావోస్ పర్యటనలో ఆంధ్రప్రదేశ్ జాక్ పాట్ లా



పెట్టుబడులను ఆకర్షించిందని ఆయన వివరించారు. ఎన్నికల హామీలో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని.. ఆ దిశగానే దావోస్ పెట్టుబడుల సదస్సులో దిగ్గజ వ్యాపార సంస్థలను ఆకర్షించే దశగా మంత్రి లోకేష్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కేవలం 18 నెలల కాలంలోనే రూ 15 లక్షల కోట్ల పెట్టుబడులు 15 లక్షల ఉద్యోగాలు సాధించడం ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు నిదర్శనమన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి గొట్టిపాటి జనార్ధన్ బాబు, నాయకులు ఖలీల్, రమేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చి నిర్మాణం పట్ల టీడీపీ అభ్యంతరం
## అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నారని డీఆర్‌వోకు ఫిర్యాదు



రొంపిచర్ల,జనవరి 22 ప్రభాత వార్త: : జిల్లా ఎస్పీ కార్యాలయం ఎదుట నిర్మిస్తున్న ఆర్చిని టిడిపి నాయకులు గంగుల పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం అడ్డుకున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అనధికారికంగా ఆర్చి నిర్మాణం చేపట్టారని ఆరోపిస్తూ, వెంటనే పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి మురళిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్పీ కార్యాలయం వంటి అత్యంత కీలకమైన ప్రభుత్వ కార్యాలయం ఎదుట అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని, దీని వల్ల భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఈసిలో రౌండ్ టేబుల్ సమావేశం

నరసరావుపేట టౌన్, జనవరి 22 ప్రభావం : :నరసరావుపేట ఇంజనీరింగ్ కాలేజీ (ఎన్ఈసి) లో ఉమ్మడి పరిశోధన మరియు విద్యా కార్యక్రమాలపై అంతర్జాతీయ సహకార రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతంగానిర్వహించామని, ఇది ప్రపంచ విద్యా భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి గురువారం తెలిపారు. ఈ సెషన్ కు మలేషియాలోని కర్టిన్ విశ్వవిద్యాలయంలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ మరియు అధిపతి డాక్టర్ ఎం. మోహన్ రెడ్డి రిసోర్స్ పర్సన్ గా హాజరయ్యారు. అంతర్జాతీయ అనుభవం మరియు ప్రొఫెషనల్ అక్రిడిటేషన్లతో నిష్ణాతుడైన డాక్టర్ మోహన్ రెడ్డి స్థిరమైన అంతర్జాతీయ పరిశోధన సహకారాలను నిర్మించడంపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. సంస్థాగత బలాలను సమలేఖనం చేయడం, సాధారణ పరిశోధన ఆసక్తులను గుర్తించడం మరియు ప్రభావవంతమైన ఫలితాల కోసం ప్రపంచ నిధుల అవకాశాలను ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆవిష్కరణ, బహుళ విభాగ పరిశోధన మరియు ప్రపంచ విద్యా నిశ్చితార్థాన్ని పెంపొందించడంలో సంస్థ యొక్క నిబద్ధతను ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, డీన్లు, అన్ని ఇంజనీరింగ్ విభాగాల హెచ్.ఓ.డి లు రౌండ్ టేబుల్ చర్చలలో పాల్గొన్నారు.

## ‘తల్లిదండ్రులకు సేవ చేస్తే భగవంతుడికి సేవ చేసినట్టే’




సత్తెనపల్లి టౌన్, జనవరి 22, ప్రభాతవార్త: తల్లిదండ్రుల పట్ల బిడ్డలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని వారితో ప్రేమగా చూసుకోవాలని తల్లిదండ్రులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లేనని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు. జన చైతన్య సమితి ఆధ్వర్యంలో సిస్టర్ వాడపల్లి హనీ జన్మదిన సందర్భంగా సత్తెనపల్లి లోని ఆదరణ వృద్ధుల అనాథ శరణాలయంలో గురువారం హనీ తల్లిదండ్రులు రాధమ్మ, వెంకటేశ్వర్లు సహకారంతో అన్నదానం చేశారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ నిరాదరణకు గురవుతున్న వృద్ధులతో కలసి ఉండడం ఎంతో తృప్తిగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కళ్యాణి వృద్ధులతో కలసి కేకు కట్ చేయించి అందరికీ తినిపించారు.

## జగ్గమ్మకు నివాళులర్పించిన వైకాపానేత డాక్టర్ ‘గజ్జల’



సత్తెనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: ముప్పాళ్ళ మండలం లంకెల కూరపాడు గ్రామంలో యర్రం సత్యనారాయణ రెడ్డి అత్త మల్లిరెడ్డి జగ్గమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని జగ్గమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి తదితరులు

## వైవి సుబ్బారెడ్డిని కలిసిన ‘చిట్టా’, ‘గజ్జల’



సత్తెనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల వైకాపా కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డిని పార్టీ మీడియా ప్యానలిస్ట్ చిట్టా విజయభాస్కరరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సత్తెనపల్లి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి, గంగదాసు శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

## సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల దావోస్ పర్యటన విజయవంతం
## ఏపీకి పెట్టుబడుల వెల్లువ: యువతకు భారీగా ఉపాధి,ఉద్యోగాలు
## రాష్ట్రాభివృద్ధికి జగన్ గొడ్డలిపెట్టు
## అధికారంపై పగటి కలలు కంటున్న జగన్: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,జనవరి22,ప్రభాతవార్త: సీఎం చంద్రబాబు నాయుడు,ఐటీ శాఖమంత్రి నారా లోకేష్ బాబు దావోస్ పర్యటన విజయవంతమైందని ప్రభుత్వ చీఫ్‌విప్,సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్‌తో కలసి జీ.వీ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీ.వీ మాట్లాడుతూ ప్రపంచంలోనే దిగ్గజ సంస్థలు నేడు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకుగాను ఏపీ సీఎం చంద్రబాబు,మంత్రి లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబునాయుడు కృషిని ప్రజలు ఎప్పటికీ మరువలేరన్నారు. ప్రపంచవ్యాప్తంగా విదేశీ




పెట్టుబడిలో 25శాతం ఏపీలో పెట్టేందుకు ముందుకు వస్తున్నారని,26 లక్షల కోట్లు పెట్టుబడులు రానున్నాయని తద్వారా 20 లక్షల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు తెలిపారు. ఎన్డీఏ కూటమి నాయకత్వంలో లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్ర యువతకి మంచి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని వివరించారు. మూడేళ్లు కళ్ళు మూసుకోండి అధికారం మనదే అంటున్న జగన్ అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుంటే జగన్ మాత్రం ఓర్చుకోలేక జగన్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఒక్క అవకాశం అని ప్రజలు అధికారం ఇస్తే జగన్మోహన్ రెడ్డి జే టాక్స్‌తో రాష్ట్రాన్ని లూటీ చేశారని విమర్శించారు. జే టాక్స్ తో రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు కూడా పక్క రాష్ట్రాలకు పారిపోవాల్సిన పరిస్థితి నాడు నెలకొందని ప్రజలు మర్చిపోరని చెప్పారు. ప్రజా సమస్యలు పట్టకుండా అసెంబ్లీకి రాకుండా వైసిపి ఎమ్మెల్యేలు జీతాలు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే జగన్,వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వచ్చి సమస్యలపై మాట్లాడాలని అన్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాల మేరకు కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తుందన్నారు. డీఎస్సీ ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర యువత ఛీ కొడుతుందన్నారు. నేడు యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ అన్ని విధాలుగా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని విమర్శించారు.

## ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ

వినుకొండ,జనవరి22,ప్రభాతవార్త: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని వినుకొండ పట్టణంలోని షాదీ ఖానా వేదికగా శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఉపకార వేతనాలు (స్కాలర్‌షిప్స్),పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ



ఆంజనేయులు,గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ ముఖ్య అతిథులుగా పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. జీ.వీ మాట్లాడుతూ మైనారిటీ వర్గానికి చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లను అందజేస్తుందన్నారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నసీర్ తెలిపారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, ముస్లిం పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## డిప్యూటీ సిఎం పవన్ పర్యటన దృశ్యమాలిక



## విద్యార్థి విజ్ఞప్తికి స్పందించిన డిప్యూటీ సీఎం: లాప్ టాప్ అందించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట,జనవరి 22 ప్రభాతవార్త ::కోటప్పకొండ పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి విజ్ఞప్తికి తక్షణమే స్పందించి లాప్ టాప్ ను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ద్వారా ఇప్పించిన సంఘటన



ఇది.నరసరావుపేట నియోజకవర్గంలోనికోటప్పకొండకు విచ్చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోటప్పకొండ ఘాట్ రోడ్ లో కారులో ప్రయాణిస్తున్న సమయంలో పమిడిపాడు గ్రామానికి చెందిన అనిల్ సాయి అనే స్టూడెంట్ లాప్ టాప్ కావాలని అర్జీ ఇవ్వటం జరిగింది. తిరుమల కాలేజీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న అనిల్ సాయి ఇచ్చిన అర్జీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హెలికాప్టర్ లో ప్రయాణిస్తున్న సమయంలో పరిశీలించి, విద్యార్థి వివరాలు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ దృష్టికి తీసుకువచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళగిరి క్యాంప్ ఆఫీసుకు చేరుకునే లోపు స్టూడెంట్ అనిల్ సాయికి శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ లాప్ టాప్ అందజేశారు. ఒక అర్జీ ఇచ్చిన వెంటనే స్పందించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ద్వారా లాప్ టాప్ ఇప్పించటం పై విద్యార్థి సంతోషాన్నివ్యక్తంచేశాడు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటన విజయవంతం చేసిన పోలీసులకుమరియుఅధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేదలకు అన్నదానం



సత్తెనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: పట్టణంలోని యానాది కాలనీలో గురువారం మధ్యాహ్నం శీలం ఏడుకొండలు (మయూరి శిల్క్స్ కొండలు) ఆర్థిక సహాయంతో ఆయన భార్య మల్లేశ్వరి, కుమారుడు డాక్టర్ హనుమ, డాక్టర్ జ్యోతి దంపతుల కుమార్తె మీనాక్షి జన్మదిన సందర్భంగా నిరుపేదలకు ఉచితంగా భోజనం అందించారు. దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ దాతలకు, కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు, సేవలు అందించిన సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పోతుగంటి రామకోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు దమ్మాలపాటి బాల వెంకటేశ్వర్లు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాచరికపు పోకడలు... ప్రచారపిచ్చితోనే సర్వేరాళ్లు, పాసు పుస్తకాలపై తన బొమ్మలు వేయించుకున్న జగన్

### భూ సమసలను ప్రాధాన్యతక్రమంలో పరిష్కరిస్తున్నాం

### 2027 నాటికి రీసర్వే సమస్యలకు ముగింపు పలుకుతాం : మంత్రి అనగాని

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: రాచరికపు పోకడలతో పాటు.. తనలోని ప్రచారపిచ్చివల్లే జగన్ భూహద్దులు నిర్ణయించే సర్వే రాళ్లు, రైతుల పట్టాదార్ పాస్ పుస్తకాలపై తన బొమ్మలేసుకున్నాడని అనగాని తెలిపారు. తవ్వకాల్లోని పురావస్తు విశేషాల్లో రాజుల చరిత్ర బయటపడినట్టు.. భవిష్యత్ లో తన గురించి ముందు తరాలు చెప్పుకోవాలన్న కాంక్షతోనే జగన్ పిచ్చిచర్యలకు పాల్పడ్డాడన్నారు. రాష్ట్రంలోని భూ సమసలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామని, 2027 నాటికి భూముల రీసర్వే తప్పకుండా పూర్తిచేస్తామని ఆయన స్పష్టంచేశారు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో చిలకలూరిపేటలో జరుగుతున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో భాగంగా నాలుగోరోజు సాయంత్రం పోటీలకు ప్రత్యేక అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ ముళ్లపూడి బాపిరాజులు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని సాదరంగా ఆహ్వానించి మాజీమంత్రి ప్రత్తిపాటి.. ఎడ్ల పందేల నిర్వాహకులు.. పత్తిపాటి ఫౌండేషన్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు. సన్మానం అనంతరం అనగాని, ముత్తుముల, ముళ్లపూడి ఎడ్లపందేలకు విచ్చేసిన రైతులు.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ లో వ్యాపారం చేసేటప్పుడు.. పుల్లారావును కలిసి, రాజకీయాలపై నాకున్న ఆసక్తిని తెలియచేస్తే, ఆయన ఎంతగానో ప్రోత్సహించారని సత్యప్రసాద్ నాటి ఘటనను గుర్తుచేసుకున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులుగా 4 సార్లు, సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, వ్యవసాయమంత్రిగా పనిచేసిన ఆయన అనుభవం..తమకెంతో ఉపయోగపడిందన్నారు. రాష్ట్రం.. ప్రజలకోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కష్టం ఈ క్షణం కూడా దావోస్ పర్యటనలో పెట్టుబడుల కోసం ముఖ్యమంత్రి శ్రమిస్తున్నది మనందరి కోసం, రాష్ట్రం కోసమని, గత పాలకులు రాష్ట్రాన్ని 30 ఏళ్లు వెనక్కు తీసుకెళితే, తిరిగి అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చంద్రబాబు, లోకేశ్ లు పనిచేస్తున్నారని సత్యప్రసాద్ వివరించారు




**రైతులు..వారి జీవన విధానమంటే ప్రత్తిపాటికి ఎంతో మక్కువ : ముత్తుమల అశోక్ రెడ్డి (శాసనసభ్యులు)**

రైతులు, వారి జీవన విధానమంటే ప్రత్తిపాటి పుల్లారావుకి ఎంతో మక్కువని, వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు రైతులు కోరిన యాంత్రీకరణ పరికరాలు, వివిధ రకాల పనిముట్లను వెంటనే అందచేశారని అశోక్ రెడ్డి తెలిపారు.

**ప్రత్తిపాటి మంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతులకు మేలు చేశారు : ముళ్లపూడి బాపిరాజు (పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్):** తనకు గురు సమానులైన ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల పందేలను కళ్లారా చూడటం నిజంగా చెప్పలేని ఆనందాన్ని కలిగించిందని ముళ్లపూడి బాపిరాజు తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావు వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు మా జిల్లా రైతుల పక్షాన ఏమికోరినా కాదనకుండా చేశారని బాపిరాజు గుర్తుచేశారు.

## ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు గుంటూరులో భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: ప్రాతూరులోని ఏపీ నాటక అకాడమీ కార్యాలయంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు గుంటూరులో నిర్వహించనున్న భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం-2026 కు సంబంధించిన ముందస్తు సమాచారం బ్రోచర్‌ను ఏపీ నాటక అకాడమీ చైర్మన్, కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ అధికారికంగా ఆవిష్కరించారు. నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, న్యూఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ రంగ్ మహోత్సవ్‌లో భాగంగా, వేదిక (తెలుగు నాటక సమాఖ్య సంస్థ), యడ్లపాడు ఆధ్వర్యంలో ఈ అంతర్జాతీయ నాటక మహోత్సవం నిర్వహించబడుతున్నట్లు వేదిక అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు తెలిపారు. భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం-2026 ఫిబ్రవరి 6, 7, 8, 9, 10 తేదీల్లో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా నిర్వహించనున్నట్లు వివరించారు. వేదిక సభ్యులు గుదే పాండురంగారావు, పోపూరి నాగేశ్వరరావు, ముత్తవరపు పద్మారావు, నటులు-దర్శకులు పొగర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'ని కలిసిన ఆర్టీసీ డిఎం

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: చిలకలూరిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గా యద్దనపూడి వేణు నూతనంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు, డిపో మేనేజర్ యద్దనపూడి వేణుని శాసన సభ్యులు పుల్లారావు అభినందించారు, ఈ కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాసరావు, అద్దంకి వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్లు, మువ్వా సుబ్బారావు, థామస్, నక్కా శ్రీను, రమేష్, శ్రీను నాయక్, సాంబిరెడ్డి మరియు పలువురు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు...



## పట్టాదారు పాసు పుస్తకాల మంజూరుకు ఈ కేవైసీ తప్పనిసరి

నాదెండ్ల, జనవరి 22, ప్రభాతవార్త:సాతులూరు, గణపవరం గ్రామాల పరిధిలోని రైతులు పట్టాదారు పాసు పుస్తకం పొందేందుకు ఈ కేవైసీ చేయించుకోవాలని తహశీల్దార్ కుటుంబరావు తెలిపారు. మండలంలోని సాతులూరు, గణపవరం గ్రామాలలో బుధవారం రైతులకు నిర్వహించిన ఈ కేవైసీ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు



## డిప్యూటీ సిఎం పవన్‌కు 'మర్రి' స్వాగతం

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా ఈరోజు పవిత్ర కోటప్పకొండకు విచ్చేసిన సందర్భంగా హెలిపాడ్ వద్ద శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఉప ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలసి ఘన స్వాగతం పలికారు.



## నేటి నుంచి కల్యాణ వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు



చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: ఈ నెల 23వ తేదీ నుంచి 29వ తేదీ వరకు చిలకలూరిపేట లో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న ట్లు దేవస్థానం కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలకలూరిపేట లో మొట్టమొదటి సారిగా దేవస్థానం లో బ్రహ్మోత్సవాలు వైభవంగా కన్నుల పండుగగా, రమణీయంగా, కామనియం గా నిర్వహిస్తున్న మని పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు జరుగే ఈ క్రతువు లో చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి స్వామివారి ని దర్శించుకుని పూజల్లో పాల్గొనాలని వారు కోరారు

## ఆడపిల్లలకు సర్వైకల్ క్యాన్సరు వ్యాక్సినేషన్

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట మరియు ప్రతిపాటి ఫౌండేషన్ సహకారంతో 1015 మంది ఆడపిల్లలకు సర్వైకల్ క్యాన్సరు వ్యాక్సిన్ వేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వందనా భల్లా మరియు రోటరీ క్లబ్ ఆఫ్ ఢిల్లీ, రోటరీ క్లబ్ ఆఫ్ ఫరీదాబాద్ మరియు సీరం ఇన్స్టిట్యూట్ వ్యాక్సిన్ ను పిల్లలకు ఫ్రీగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆడపిల్లలకు 30 లక్షల రూపాయల హెచ్ పి వి వ్యాక్సిన్ ను అందజేసినందు కు వందన భల్లాని ప్రత్తిపాటి పుల్లారావుఅభినందించారు. కార్యక్రమానికి పూర్తి సారథ్యం వహించిన వద్లమాని గారు కె అనిల్, కె వినీత, టి రాజశేఖర్ , కె ఎస్ ఆర్ కే ప్రసాద్ ,కే సాంబశివరావు ,కార్యక్రమం సక్సెస్ఫుల్గా జరిగేలాగా చూశారు. కార్యక్రమానికి రోటరీ పండరీపురం ప్రెసిడెంట్ బోనం వెంకటేశ్వరరావు గారు ఇన్నర్ వీల్ ప్రెసిడెంట్ జయలక్ష్మి సెక్రటరీ మనోజ్ మరియు కార్యక్రమానికి చైర్మన్గా సింగారావు మరియు మారెళ్ళ ఇందిరా వ్యవహరించారు కార్యక్రమంలో ఇన్నర్ వీల్ మెంబర్స్ మరియు రోటరీ మెంబర్స్ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు టీచర్స్ అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




# పల్నాడు జిల్లా వార్త



## వెల్దుర్తి ఎస్టీ కాలనీలో సిమెంటు రోడ్లకు శంకుస్థాపన

వెల్దుర్తి, జనవరి 22 ప్రభాతవార్త: వెల్దుర్తి ఎస్టీ కాలనీలో గురువారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి గురువారం మాచర్ల ఎమ్మెల్యే సతీమణి జూలకంటి శోభారాణి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.20 లక్షలతో రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎస్టీ కాలనీలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## కొండవీడు ఉత్సవాలకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించండి : కలెక్టర్

యడ్లపాడు, జనవరి 22, ప్రభాతవార్త : కొండవీడు ఉత్సవాలకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించలాని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా. ఫిబ్రవరి 7,8 తేదీల్లో నిర్వహించనున్న కొండవీడు ఉత్సవాల కోసం కార్యక్రమాల జాబితా రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కొండవీడు ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఉత్సవాల గురించి ప్రజల్లో ముందస్తుగా అవగాహన కల్పించేందుకు చేపట్టాల్సిన ప్రచార కార్యక్రమాలపై చర్చించారు. మున్సిపాలిటీల్లో ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు కొండ వీడు చరిత్ర గురించి వ్యాస రచన పోటీలు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సాహపూరిత వాతావరణంలో ఫెస్ట్ నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యాటకుల సంఖ్యకు తగినవిధంగా ఫుడ్ కోర్ట్ లు, స్టాల్స్, త్రాగునీరు, టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు. కొండవీడు ఫెస్ట్ నిర్వహణకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి నోడల్ అధికారిగా జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ ప్రియను నియమించారు. కొండవీడు కోటకు చేరే రహదారులకు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. పర్యాటకులను ఆకర్షించే కార్యక్రమాలు రూపొందించాలని ఈవెంట్ మేనేజర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కృష్ణప్రియ, డిఆర్వో మురళి, ఆర్డీవో మధులత, మండల స్థాయి అధికారుల తదితరులు పాల్గొన్నారు.



## 'సమాజాభివృద్ధికి చేయూత అభినందనీయ'

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: సమాజ అభివృద్ధికి సహాయం చేయటం గొప్ప విషయమని అందుకు దోహదపడుతున్న ఒయాసిస్ సంస్థ చేస్తున్న సేవలో అభినందించ దగినవని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. గురువారం పట్టణములోని నన్నపనేని కన్వెన్షన్ హాల్ నందు ఒయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే కందిమళ్ల జయమ్మ అధ్యక్షత వహించిన సంస్థ 19వ వార్షికోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ కృతిక శుక్లా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి ,చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా సుమారు 10కోట్ల రూపాయలు వెచ్చించి సేవా కార్యక్రమలు నిర్వహించటం గొప్పవిషయమని అన్నారు. మురికిపూడి గ్రామం వద్ద ఒయాసిస్ వారు వృద్ధాశ్రమము నిర్మిస్తున్నారని,దానికి నా పూర్తి సహకారం ఉంటుందని అన్నారు. అనంతరం రెండు లక్షల రూపాయల విలువ చేసే 8 మందికి కుట్టు మిషన్లు, 5 మందికి ట్రై సైకిల్స్, ముగ్గురు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్ లు, 50 మంది పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు ముఖ్య అతిధులు అందజేశారు.ఈ కార్యక్రమమానికి విశిష్ట అతిథులుగా జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్, కమీషనర్ శ్రీహరిబాబు తదితరులు హాజరయ్యారు.సంస్థ సెక్రటరీ కరణం విజయలక్ష్మి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఎండి కరీమ,కోలా విజయలక్ష్మి, పుప్పాల రమ, డాక్టర్ శారదాంబ, డాక్టర్ ప్రపూల, సుమిత్ర, సుబ్బాయమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.





## రహ-వీర్ స్కీం-2025పై అవగాహన

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: జనవరి 1 వ తేది నుండి జరుగుచున్న 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం నరసరావుపేట జిల్లా రవాణా శాఖాధికారి సంజీవ్ కుమార్ ఆదేశాల మేరకు చిలకలూరిపేట రవాణా శాఖ ఆధ్వర్యములో రహవీర్ స్కీం2025 గురుంచి అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదములలో తీవ్రంగా గాయపడిన వారికి మొదటి గంట సమయము చాల విలువైనదని, దానినే గోల్డెన్ అవర్ అంటారని, ఈ గోల్డెన్ అవర్ లో తీవ్రంగా గాయపడిన వారిని వైద్యం నిమిత్తం ఆసుపత్రి కి తీసుకువచ్చిన రహ-వీర్ల వ్యక్తిగత సమాచారము తెలుపమని ఒత్తిడి చేయవలసిన అవసరము లేదని, పోలీసు అధికారుల నుండి విచారణ అవసరం ఉండదని, ఇలాంటి రహ్‌వీర్ లకు ప్రోత్సాహక బహుమతిగా కేంద్ర ప్రభుత్వం మోటారు వాహనముల చట్టం, సెక్షన్ 134తి ప్రకారం 25000 రూపాయలు అందిస్తుందని ఇందుకు సంబందించిన గోడ పత్రికలను స్థానిక ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో సిబ్బందికి అందించి గోడలపై అతికించినారు. ఈ కార్యక్రమములో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన కు ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జిల్లాఎస్పీ కృష్ణారావు

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: సబ్ జూనియర్స్ విభాగంలో గెలుపొందిన విజేతలకు పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతికా శుక్లా, గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావులు మాజీమంత్రి ప్రత్తిపాటితో కలిసి సంయుక్తంగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. బహుమతులు అందించిన అనంతరం ఎమ్మెల్యే ప్రత్తిపాటి.. ప్రత్తిపాటి ఫౌండేషన్ నిర్వాహకులు, ఎడ్ల పందేల నిర్వాహకులు ముగ్గురు ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి మొమెంటోలు అందజేశారు. మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నేతృత్వంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శనలో భాగంగా 5వ రోజు జరుగుతున్న పోటీలకు వారు ప్రత్యేక అతిథులుగా విచ్చేశారు. 9 మంది విజేతలకు బహుమతులు అందజేతమొదటి బహుమతి విజేత గరికపాటి లక్ష్మయ్య చౌదరి (పెదగొట్టిపాడు, ప్రత్తిపాడు మండలం), రెండో బహుమతి అత్తోట శిరీష చౌదరిశివకృష్ణ చౌదరి (వేటపాలెం, చుండూరు మండలం, బాపట్ల జిల్లా), సంపటి వీరబ్రహ్మం నాయుడు (ఉయ్యందన, క్రోసూరు మండలం, పల్నాడుజిల్లా) మూడో బహుమతి విజేత కొణిగల గాయత్రి (పొట్లపాడు, కురిచేడు మండలం, ప్రకాశం జిల్లా) వారితో పాటు. మరో 6 జతల ఎడ్ల యజమానులకు బహుమతుల్ని ప్రదానం చేశారు. బహుమతులు అందించిన అనంతరం ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావులు ఎడ్లను పట్టుకొని ఫోటోలు దిగారు. పోలీస్ వారి సహాయ సహకారాలు, నిబద్ధత..క్రమశిక్షణ కలిగిన విధినిర్వహణ వల్లే గత 5 రోజులుగా భారీస్థాయిలోజరుగుతున్న ఎడ్ల బలప్రదర్శన పోటీలు విజయవంతం అయ్యాయని, వారికి ఈ సంద్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని నిర్వాహకులు తెలియచేశారు.




## 24న ఉచిత మెగా వైద్యశిబిరం

సత్తెనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా ఉద్యమ నిర్మాత మోటూరు ఉదయం ట్రస్టు , పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో కిమ్స్ శిఖర హాస్పిటల్స్ గుంటూరు సౌజన్యంతో ఈనెల 24న పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా) పట్టణ కార్యదర్శి గద్దె ఉమాశ్రీ, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పొట్టి సూర్యప్రకాశరావు గురువారం తెలిపారు. శిబిరంలో రోగులకు బిపి, ఆర్ బి ఎస్(షుగర్), ఈసీజీ, 2డి ఎకో, పి ఎఫ్ టి ( ఊపిరితిత్తులు), వంటి వైద్య పరీక్షలు జరిపి డాక్టర్ల సలహా మేరకు ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ ఆకుల శివప్రసాద్ ఎండి డిఎం, మెదడు నరముల వైద్య నిపుణులు డాక్టర్ సుర ప్రదీప్ కుమార్ రెడ్డి ఎండి డిఎం(న్యూరో) ఊపిరితిత్తులు, శ్వాసకోశ నిపుణులు, ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్ డాక్టర్ అనుష మోదేపల్లి, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఎం ఎల్ వి సాయికృష్ణారెడ్డి ఎం ఎస్ ఆర్థో(జిప్ మర్), షుగర్ మరియు సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ సాంబశివరావు గుంటుపల్లి ఎండి జనరల్ మెడిసిన్ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. కావున సత్తెనపల్లి పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరానికి వచ్చే రోగులు మీ పాత రిపోర్టులు మరియు ప్రస్తుతం వాడుతున్న మందులు లేదా డాక్టర్ రాసిన మందుల చీటీలు తీసుకొని రావాల్సిందిగా నిర్వాహకులు తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల అరెస్టు హేయం: 'జొన్నలగడ్డ'

సత్తెనపల్లి, జనవరి 22, ప్రభాతవార్త: ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఇవ్వాల్సిన రాయితీలను ప్రభుత్వం విడుదల చేయాలని నిరసన తెలుపుతున్న వారిని అరెస్ట్ చేయటం హేయమైన చర్యని లోక్ జనశక్తి పార్టీ ( రామ్ విలాస్ ) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్.. పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో అయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఎనిమిది వేల మంది పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వాలు నాలుగేళ్లుగా రాయితీయులు మంజూరు చేయలేదని చెప్పారు. దింతో వీరు ఆర్థిక ఇబ్బందులతో పాటు పరిశ్రమలు కుదేలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరికీ రావాల్సిన న్యాయమైన నిధుల కోసం కొన్ని నెలలుగా నిరసన తెలుపుతున్నారని వీరికి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోగా బుధవారం ఏపీ ఐఐసీ వద్ద నిరసన తెలుపుతున్న వారిని మంగళగిరి, తాడేపల్లి పోలీస్ లు అరెస్ట్ చేసి స్టేషన్ కు తీసుకెళ్లారని చెప్పారు. 2013 నుంచి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలులోకి వచ్చినప్పటికీ ఆయా పారిశ్రామిక వేత్తలకు వెతలు మాత్రం తిరటం లేదని పేర్కొన్నారు. బడా పారిశ్రామిక వేత్తలకు భూములు, అనేక అంశాల్లో రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం వీరి విషయంలో మాత్రం సీత కన్ను వేయడం శోచనీయమన్నారు. ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేస్తామని సర్కార్ చెబుతున్న మాటలను ఆచరించకపోగా వారిని ఇలా అరెస్ట్ చేయటం తగదన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వారికి రావాల్సిన న్యాయమైన నిధులను వెంటనే విడుదల చేసిన వారిని ఆదుకోవాలని ఆయన సూచించారు.



## సంచలన దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

### 13 కిలోల వెండి, రూ.30 లక్షల నగదు స్వాధీనం అయిదుగురు నిందితుల అరెస్టు

కారంపూడి, జనవరి 22 ప్రభాతవార్త: కారంపూడి మండల పరిధిలోజరిగిన భారీ దోపిడీ కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. దోపిడీలో 13 కేజీల వెండి, రూ.30 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో అయిదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ శరత్‌బాబు, ఎస్సై వాసు గురువారం వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నరమాలపాడు గ్రామశివారులో ఈ నెల 17న దోపిడీ జరిగింది. నిందితులు రాడ్లు, బీరు సీసాలత దాడి చేసి 13 కేజీల వెండి, 30 లక్షల నగదును అపహరించి పరారయ్యారు. బాధితుడు దుర్గి గ్రామానికి చెందిన వ్యాపారి కపిలవాయి నాగసాంబశివరావు ఫిర్యాదు మేరకు కారంపూడి పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేయగా నాగసాంబశివరావు దగ్గర గుమస్తాగా పనిచేసిన వ్యక్తే ప్రధాన నిందితుడని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో అయిదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఆధునిక సాంకేతికత సాయంతో పోలీసులు ఈ కేసును ఛేదించారు. వెండిని, నగదును బాధితునికి అప్పగించారు. సమావేశంలో సీఐతోపాటు ఎస్సైలు, పోలీసులు ఉన్నారు. ఈ కేసులో పోలీసుల వేగవంతమైన దర్యాప్తు, సమన్వయంతో భారీ దోపిడీ కేసును ఛేదించడంతో స్థానికులు పోలీసులను అభినందించారు.




## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ముప్పాళ్ల నాగేశ్వరరావు



కారంపూడి, జనవరి 22 ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టుపార్టీ సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ ముప్పాళ్ల నాగేశ్వరరావును కారంపూడి సీపీఐ నేతలు అభినందనలు తెలిపారు. ఆయనను కలిసి అభినందనలు తెలిపిన వారిలో నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్‌సైదా, రెంటచింతల మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు, మాచర్ల పట్టణ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు, దుర్గి మండల కార్యదర్శి శివయ్య, కారంపూడి మండల సహాయ కార్యదర్శి మేకపోతు చిన్నకోటిరెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి తదితరులు ఉన్నారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి

గురజాల, జనవరి 22 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తూ కాలువలో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. దుర్గి మండలం అడిగొప్పుల గ్రామానికి చెందిన ఆరికట్ల వెంకట్రామయ్య పురుగుల మందు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. వృత్తి రీత్యా గురువారం గురజాలకు వస్తుండగా మాడుగుల గ్రామ శివారులోని జనార్ధనపురం మేజర్ కాలువ వద్ద పొలాన్ని పరిశీలించేందుకు కాలువ దాటుతూ ప్రమాదవశాత్తూ కాలు జారి కాలువలో పడిపోయాడు. సమీపంలోని రైతులు గమనించి గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. గురజాల పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## క్షేత్రస్థాయిలో ఈ-పంట నమోదు పరిశీలించిన జిల్లావ్యవసాయాధికారి

యడ్లపాడు, జనవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని మైదవోలు గ్రామ పరిధిలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ-పంట నమోదు ప్రక్రియను పలనాడు జిల్లా వ్యవసాయ అధికారి ఎమ్ జగ్గారావు గురువారం తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రైతులను ఉద్దేశించి అయన మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే ప్రభుత్వం అందించే అన్ని రకముల పథకములు వర్తిస్తాయని తెలియజేశారు. ఈ సందర్భముగా క్షేత్రస్థాయి సిబ్బంది పంట నమోదును వేగవంతం చేయాలని అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. పంట నమోదు ప్రక్రియతో పాటు అగ్రి స్టాక్ పోర్టల్ నందు ఫార్మర్ రిజిస్ట్రేషన్, ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్ మరియు పంట కోత ప్రయోగాలను ఎటువంటి అలసత్వం చూపకుండా సకాలంలో పూర్తిచేయాలని సూచించారు. అలాగే గ్రామంలోని రైతులు కూడా స్వచ్ఛందంగా రైతు సేవ కేంద్రాలకు వచ్చి వివరములు తెలియజేసి పంట నమోదు ప్రక్రియలో పాల్పంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ హరి ప్రసాద్, లింగారావుపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు యూ గోపి, ఉప్పలపాటి శ్రీనివాసరావు, కల్లూరు రామారావు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సిఎం పవన్‌కు ఘనస్వాగతం పలికిన నేతలు

చిలకలూరిపేట, జనవరి 22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కళ్యాణ్ ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండను సందర్శించారు. త్రికోటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, రాష్ట్ర ప్రజల క్షేమం కోసం స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా కోటప్పకొండ పరిసర ప్రాంతాలు జనసైనికుల కోలాహలంతో సందడిగా మారాయి. ఆత్మీయ ఆలింగనం పవన్ కళ్యాణ్ రాకనుపురస్కరించుకుని, జనసేన పార్టీ చిలకలూరిపేట నియోజకవర్గ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ కొండపైకి చేరుకోగానే చరణ్ తేజ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ క్రమంలో యువ నాయకుడి ఉత్సాహాన్ని, పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధతను గుర్తించిన పవన్ కళ్యాణ్, చరణ్ తేజను ఆత్మీయంగా హత్తుకున్నారు. ఈ దృశ్యం అక్కడ ఉన్న కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. జ్ఞాపిక బహుకర ణస్వామివారి దర్శనం అనంతరం, చరణ్ తేజ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు తనకి ఇష్టమైన దైవం వారాహి అమ్మవారి విగ్రహాన్ని బహుకరించి గౌరవించారు. తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు పవన్ కళ్యాణ్ సంతోషం వ్యక్తం చేస్తూ, చరణ్ తేజను అభినందించారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి యువత పోషిస్తున్న పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు.భక్తిభావం మరియు రాజకీయ ఉత్సాహం కలగలిసిన ఈ పర్యటన, చిలకలూరిపేట జనసేన శ్రేణుల్లో పెద్ద ఎత్తున జోష్ నింపింది. ముఖ్యంగా యువ నాయకత్వానికి పవన్ కళ్యాణ్ ఇస్తున్న ప్రాధాన్యతను ఈ భేటీ మరోసారి చాటిచెప్పింది.



23-1P8exHMNWJQE 8 VJA_23-1P8exHMNWJQE.qxd 23/Jan/26 12:21 AM Page 1





# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**హెల్త్ ఎడ్యుకేటర్స్, మీడియా ఆఫీసర్స్**

**డైరీ ఆవిష్కరణలో వైద్య, ఆరోగ్య మంత్రి రాజనర్సింహ**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యసేవలను, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్స్ అందిస్తున్న సేవలను మంత్రి అభినందించారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న వైద్య సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ఉద్యోగులు శాఖ పరమైన పలు అంశాలను మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. హెల్త్ ఎడ్యుకేటర్స్ సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ సమస్యల పరిష్కారానికి తనవంతు సహాయం చేస్తానని, త్వరితంగా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు కొప్పు ప్రసాద్, జక్కుల రాములు, వెంకటేశ్వర్లు, కే. శ్రీనివాసులు, ఎం. శ్రీ నివాస్, రేష్మ, కటుకం శంకర్, జె. శ్రీనివాసులు, శ్రీనివాసరావు, పుష్ప, నర్సింహులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా మరో అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 22, ప్రభాతవార్త :** తెలుగు రైల్వే ప్రయాణికులకు శుభవార్తను అందించింది దక్షిణ మధ్యరైల్వే. రైల్వే ప్రయాణికులకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు తెలుగు రాష్ట్రాలకు అందుబాటులోకి రానుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ అమృత్ భారత్ రైలు తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రయాణించనుంది. ఈ రైలును జనవరి 23న కేరళలోని తిరువనంతపురం నుంచి ఈ రైలును ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఇప్పటికి చర్లపల్లి ముజఫర్ పూర్ (భీహార్) మధ్య ఒక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నడుస్తోంది. తిరువనంతపురం....చర్లపల్లి మధ్య నడిచే ఈ రైలు తెలంగాణకు కేటాయించిన రెండో అమృత్ భారత్ రైలు. ఈ రెలు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి ఉదయం 7.15కు బయలు దేరి తరువాతి రోజు తిరిగి బుధవారం సాయంత్రం 5.30 గంటలకు బయలు దేరి తర్వాత రోజు రాత్రి 11.30 గంటలకు చర్లపల్లికి చేరకుంటుంది. ఆధునిక సదుపాయాలతో, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా ఈ రైలును రూపొందించారు. మధ్యతరగతి, సాధారణ ప్రయాణికులకు అందుబాటు ధరల్లో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడం ఈ రైలు ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్ల ప్రారంభంతో తెలుగు రాష్ట్రాల్లో రైల్వే కనెక్టివిటీ మరింత మెరుగవుతుందని, ప్రయాణ సమయం తగ్గడంతో పాటు భద్రత, సౌకర్యాలు పెరుగుతాయని రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ రైలు తెలంగాణలోని పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగనుంది. ముఖ్యంగా నల్గొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, ఖమ్మం, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట తదితర స్టేషన్లలో ఈ రైలు నిలుస్తుందని అధికారులు తెలిపారు. అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రయాణం మరింత సులభం కానుందని, సాధారణ ప్రయాణికులకు వేగవంతమైన, సౌకర్యవంతమైన రైల్వే సేవలు అందుబాటులోకి వస్తాయని రైల్వే అధికారులు పేర్కొన్నారు.

### మేడారం జాతరకు 28 జన సాధారణ ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 22, ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే కీలక ప్రకటన జనవరి 22:మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షి ణ మధ్య రైల్వే మొత్తం 28 జనసాధారణ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు జనవరి 28 నుంచి ఫిబ్రవరి 1 వరకు వివిధ మార్గాల్లో అందుబాటులో ఉంటాయి. సికింద్రాబాద్- మంచిర్యాల మధ్య (07495/07496) మొత్తం 6 సేవలు, సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య (07497/07498) 4 సేవలు, నిజామాబాద్- వరంగల్ మధ్య (07499/07500) 8 సేవలు, కాజీపేట-ఖమ్మం మధ్య (07504/07503) 8 ట్రిప్పులు, ఆదిలాబాద్-కాజీపేట మధ్య (07501/ 07502) 2 ట్రిప్పులు నడపనున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మౌలాలి, చర్లపల్లి, ఘట్‌కేసర్, బీబీనగర్, భువనగిరి, జనగాం, వరంగల్, కాజీపేట, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, రామగుండం, పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్ తదితర ప్రధాన స్టేషన్లలో ఆగుతాయని రైల్వే అధికారులు తెలిపారు. ఈ రైళ్లన్నీ పూర్తిగా సెకండ్ జనరల్ కోచ్‌లతో నడుస్తాయని, మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ప్రయాణ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ వెల్లడించారు.

# విద్యార్థుల్లో ఉపాధి నైపుణ్యాలు, నాయకత్వం పెంపొందించేలా అవగాహన కార్యక్రమాలు

**నిర్మాణ్ సంస్థతో బిసి గురుకులాల ఒప్పందం**

**బిసి గురుకుల కార్యదర్శి బడుగు సైదులు**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పూలేబీసీ గురుకుల విద్యాలయ సంస్థల్లో చదివే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా, ఉపాధి నైపుణ్యాలు మెరుగు పరిచే లాగా అవగాహన కల్పించేందుకు వీలుగా నిర్మాణ్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకోసం నిర్మాణ్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల కార్యదర్శి బడుగు సైదులు అన్నారు. బీసీ గురుకుల విద్యార్థుల్లో విద్యా నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే లక్ష ్యంతో నిర్మాణ్ ఎన్‌జీవో సంస్థతో ఒక అవగాహన ఒప్పందం(ఎంవోయు) కుదుర్చుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. నిర్మాణ్ సంస్థ అందించే సహకారంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు, ఉపాధి నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని సమగ్రాభివృద్ధి సాధించాలని ఆకాంక్షి ంచారు. 2005లో బిట్స్ పిలానీలో చదివిన నవిద్యార్థులచే స్థాపించబడిన లాభాపేక్షలేని సంస్థ నిర్మాణ్ ఆర్గనైజేషన్ అని.. గత రెండు దశాబ్దాలుగా ఈ సంస్థ జాతీయ స్థాయిలో విద్య, నైపుణ్య అభివృద్ధి, ఆరోగ్యం, మానసిక వికాసం, సామాజిక నాయకత్వం వంటి రంగాల్లో పనిచేస్తుందన్నారు. దేశంలోని 26 రాష్ట్రాల్లో లక్షలాది మంది విద్యార్థులను ప్రభావితం చేసిందని నిర్మాణ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు సిఈవో మయూర్ పట్నాల అన్నారు. బీసీ గురుకుల విద్యార్థుల శ్రేయస్సు కోసం పనిచేసే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. అవగాహన ఒప్పందంపై సంతకం చేసే కార్యక్రమంలో డాక్టర్ సుచిత్ర, శాంత కుమార్ చిలుముల, ఉషాకర్ కీర్తి పాల్గొన్నారు.

# రాత్రి చలి.. పగలు ఎండ

**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వింత వాతావరణం**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** తెలంగాణలో వింత వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఒకవైపు పగటిపూట భానుడు తన ప్రతాపాన్ని చూపుతుంటే, మరోవైపు రాత్రి సమయాల్లో చలి పులి పంజా విసురుతోంది. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో సూర్యుడు సుర్రుమనిపిస్తున్నాడు. ఇక్కడ సాధారణం కంటే 4.2 డిగ్రీలు అధికంగా నమోదై 34.3 డిగ్రీల సెల్సియస్‌కు చేరుకుంది. ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్ జిల్లాల్లో కూడా పగటి పూట ఎండ తీవ్రత సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరగడం విశేషం. జనవరి మూడవ వారంలోనే ఈ స్థాయిలో ఎండలు ఉండటం చూస్తుంటే, ఫిబ్రవరిలో అది కాస్తా పెరిగి మార్చిలోనే ప్రజలు మాడు పగిలేలా ఉష్ణోగ్రతలు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో రాబోయే వేసవి రోజుల్లో ఎంత తీవ్రంగా ఉండబోతుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు 27 డిగ్రీలు దాటి అధికంగా ఉంటున్నాయి. మరోవైపు రాత్రివేళల్లో చలితో పాటు, చల్లని గాలులు వీస్తుండగా, ఉదయం మంచు ఎక్కువగా ఉంటోంది. రాష్ట్రంలో కొన్నిచోట్ల ఎండ, మరికొన్నిచోట్ల వర్షాలు, ఇంకొన్నిచోట్ల చలి వంటి విభిన్న పరిస్థితులు ఒకేసారి కనిపిస్తున్నాయి. ఇదే సమయంలో రాత్రి పూట చలి తీవ్రత తగ్గడం లేదు. కోస్తా, రాయలసీమలో చలి తీవ్రత పెరిగింది. అరకు లోయలో 5.7 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. గిమలో రెండు రోజుల పాటు తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు పొగమంచు కురుస్తోంది. కొన్ని చోట్ల విజిబిలిటీ వంద మీటర్ల కంటే తక్కువగా నమోదవుతోందని తెలిపారు. దీని కారణంగా ప్రమాదాలు జరిగే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరిస్తున్నారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. మరో రెండు రోజుల పాటు ఇక్కడ చలితీవ్రత ఉంటుందని భారత వాతావరణశాఖ తెలిపింది.

# ఉన్నత విద్యలో ప్రాంతీయ సహకారం బలోపేతం

**విద్యారంగ అభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం**

**తెలంగాణ, ఎపి ఉన్నత విద్యామండళ్ల చైర్మన్ల సమావేశంలో నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్నత విద్యలో ప్రాంతీయ సహకారాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్లు అభిప్రాయ పడ్డారు. రాబోయే రోజుల్లో రెండు రాష్ట్రాల మధ్య ఉన్నత విద్యలో ప్రాంతీయ సహకారం ఉండాలన్నారు. గురువారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె మధుమూర్తితో మంగళగిరిలోని ఏపీ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఏపి ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్లు ప్రొఫెసర్ ఎస్ విజయభాస్కర్ రావు, ప్రొఫెసర్ కె రత్నశీల మణి, కార్యదర్శి ప్రొఫెసర్ బి తిరుపతి రావు పాల్గొన్నారు. ఉన్నత విద్యా రంగంలో కొనసాగుతున్న కార్యక్రమాలకు సంబంధించిన కీలక అంశాలపై సమావేశంలో చర్చించారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు. విద్యా నైపుణ్యాన్ని పెంచడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్స హించాలన్నారు. సంస్థాగత భాగస్వామ్యాలను పెంపొందించడంతోపాటు రెండు రాష్ట్రాలలో విద్యార్థుల అభివృద్ధి కార్యక్రమాలను మెరుగు పరచడంపై చర్చించారు. చర్చల సందర్భంగా ఏపి ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె. మధు మూర్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఏపి ఉన్నత విద్యా మండలి చేపడుతున్న వివిధ విద్యా కార్యక్రమాల గురించి తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డికి వివరించారు. క్వాంటం టెక్నాలజీస్‌లో చొరవలు, బోధన అభ్యాస ప్రక్రియల నాణ్యతను మెరుగుపరచడం, విద్యార్థులు, అధ్యాపకులకు అధికనాణ్యత ఆన్‌లైన్ కోర్సులకు ప్రాప్యతను విస్తరించడం లక్ష్యంగా ఏపి ఉన్నత విద్యా మండలి చేపడుతున్న కార్యక్రమాల విస్తృత అమలు కార్యక్రమాల గురించి వివరించారు. ప్రపంచ విద్యా, పరిశ్రమ అవసరాలను తీర్చడానికి రెండు రాష్ట్రాలలోని విద్యార్థులను సిద్ధం చేస్తూ, అభివృద్ధి చెందుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలలో నైపుణ్యాలతో సన్నద్ధం చేయవలసిన అవసరాన్ని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్ట రెడ్డి నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఉన్నత విద్య నాణ్యతను పెంచడానికి రెండు కౌన్సిల్‌లు నైపుణ్యం, ఉత్తమ పద్ధతులు, వనరులను చురుకుగా పంచుకోవాలని సూచించారు. విద్యా విధానాల అభివృద్ధి, సంస్థలు, అధ్యాపకులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే ఉమ్మడి చొరవలను అన్వేషించడం, తద్వారా రెండు రాష్ట్రాలలో ఉన్నత విద్యారంగాన్ని మెరుగు పరచడమే లక్ష్యంగా ముందుకుసాగాలని నిర్ణయించారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతి

**100 మందికిపైగా ప్రమోషన్లు**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి టిజిసిటిఏ కృతజ్ఞతలు**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పిస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పని చేస్తున్న వారికి కెరీర్ అడ్వాన్స్‌మెంటన స్కీమ్ (సీఏఎస్) కింద అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పిస్తూ కళాశాల విద్య కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని 104 ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతిలభించింది. వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న 100 మందికి పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్లకు గురువారం అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి లభించింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు 14 సంవత్సరాల బోధన సేవలను, పరిశోధనా అనుభవాన్ని గుర్తించి ఇచ్చే అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతికి అన్ని సబ్జెక్టులలో కలిపి మల్టీ జోన్-1 నుండి 50 మంది అధ్యాపకులు, మల్టీజోన్-2 నుండి 54 మంది అధ్యాపకులు ఎంపికయ్యారు. బోధనా రంగంలో ఉన్నతమైన అధ్యాపక వృత్తిలో అసోసియేట్ ప్రొఫెసర్ అనేది ఉన్నతమైన పదోన్నతి అని, 100మందికి పైగా ప్రభుత్వ అధ్యాపకులు ఈ ప్రమోషన్ పొందడం పట్ల తెలంగాణ రాష్ట్ర డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం(టిజిసిటిఏ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎరుగు బ్రిజేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం విద్యార్థుల, కళాశాల అభివృద్ధికైపాటు పడుతన్న అధ్యాపకులకు సకాలంలో అసోసియేట్ ప్రొఫెసర్ పదోన్నతి అందించిన ముఖ్యమంత్రి ఎను ముల రేవంత్‌రెడ్డికి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్య కమిషనర్ ఏ శ్రీదేవసేనకు పదోన్నతుల విషయంలో భాగస్వాములైన ఇతర అధికారులకు, బోధనేతర సిబ్బందికి టిజిసిటిఏ రాష్ట్ర భాధ్యులు డాక్టర్ సౌందర్య జోసెఫ్, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ అమరేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# 27న దేశవ్యాప్తంగా బ్యాంక్‌ల సమ్మె




ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ కె.ఆంజనేయప్రసాద్ తదితరులు

**ఐదు రోజుల పనివిధానం అమలు కోసం డిమాండ్**

**యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ వెల్లడి**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రభుత్వరంగ బ్యాంకులకు ఐదు రోజుల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె పాటించనున్నట్టు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) వెల్లడించాయి. ఈమేరకు గురువారం హైదరబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ తొమ్మిది బ్యాంకు, అధికారుల సంఘాల ఆధ్వర్యం లో జరిగిన మీడియా సమావేశంలో యుఎఫ్‌బియు తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కె.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడారు. 2015లో ప్రభుత్వం ప్రతి నెల 2వ, 4వ శనివారాలు సెలవ దినాలు ప్రకటించిందని గుర్తుచేశారు. బ్యాంకు ఉద్యోగులకు పని సమయం పెంచడం, మిగిలిన శని వారాలు పని దినాలుగా ప్రకటించేందుకు ప్రభుత్వం, యునైటెడ్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో చర్చకు నిర్ణయించినట్లు తెలిపారు. తర్వాత, 2023లో శుక్రవారం వరకు పని సమయాన్ని 40 నిమిషాలు పెంచి, మిగిలిన శనివారాలను సెలవు లుగా ప్రకటించాలని అంగీకరించి, ప్రభుత్వానికి సిఫారసు కూడా చేశారన్నారు. కానీ, రెండేళ్లుగా అది ఆమోదం పొందకుండా పెండింగ్ లోనే ఉందని కావున ప్రభుత్వ నిరక్ష్య వైఖరిని నిరసిస్తూ 2025 మార్చి 24, 25న రెండు రోజులు బ్యాంకుల సమ్మెకు పిలుపు నిచ్చామన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తమ హామీలను పరిశీలి స్తుందని చెప్పగానే సమ్మెను వాయిదా వేశామ న్నారు. బ్యాంకింగ్ రంగంలో 98శాతం కంటే ఎక్కువ లావాదేవీలు డిజిటల్ ద్వారానే జరుగుతు న్నందున ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని కావున ఐదురోజుల పనిదినాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఫెడరేషన్ ప్రతినిధులు డి.ఎస్. రాంబాబు, శాండిల్య, కుమార్, సతీశ్, అర్జున్, సతీష్‌రెడ్డి, రాజేష్‌కుమార్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

**వరుసగా నాలుగురోజులు బ్యాంక్‌లకు సెలవు**

అయితే ఈ నెల 24 నాలుగో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవాలు, 27న బ్యాంక్‌ల సమ్మెతో వరుసగా నాలుగు రోజులపాటు బ్యాంక్‌లకు సెలవు రానుంది.

# కోర్టు కేసు తేలకుండా మున్సిపల్ ఎన్నికలకు ఎలా వెళతారు?

**42 శాతం బిసి రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు జరపడం బిసిలను దగా చేయడమే**

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** కోర్టు కేసు తేలకుండా మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు ఎలా వెళతారని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 42శాతం బి.సి రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు జరుపడం బీసీలను దగా చేయడమే అవుతుందని, స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచిన కేసు హైకోర్టును నడుస్తుంది. గత నవంబర్ లో హైకోర్టులో ఫుల్ బెంచ్ మీదకు రావలసిన కేసు ఇంతవరకు కోర్టు బెంచ్ కూడా రాకుండా వాదించకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుంది. బీసీ బంద్ తర్వాత రాజకీయ పార్టీలు రాజ్యాంగ వ్యవస్థలని బీసీలకు అన్యాయం చేయడానికి సాహసం చేయడం లేదని అన్నారు. దీనిపై "స్టే" ఉంది. పంచాయతీ ఎన్నికలు జరిపే సమయంలో ఎన్నికలు జరగకపోతే కేంద్రం నుంచి వచ్చే 3000 కోట్లు గ్రాంట్ రాదని అందుకు ఎన్నికలు జరపాలని జరిపారన్నారు. ఎందుకు మున్సిపల్ ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలకు తొందర. కోర్టు కేసు న్యాయపరంగా, చట్టపరంగా, రాజ్యాంగపరంగా బలంగా ఉంది. ఎన్ని కోణాల్లో చూసిన కేసు గెలుస్తుంది. గెలిపించడానికి సర్వశక్తులు ఒడిపోరాడుతున్నాం. ఇలాంటి పరిస్థితులలో ప్రభుత్వం కేసు గెలిపించడానికి గట్టిగా ప్రయత్నం చేయకుండా ఎన్నికలకు తొందరపడడం దేనికి? కోర్టులో బీసీల కేసు అంటే ఒడిపోతుంది. కొట్టివేస్తారు. అనేది ఒక ఫ్యాషన్ గా తయారయిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 డిజి టిసి ప్రకారం స్థానిక సంస్థలోని బీసీ రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ అధికారం ఇచ్చింది. దీనికి రాజ్యాంగ బద్ధత యుంది. అలాగే చట్టబద్ధత కల్పించారు. కావున అసెంబ్లీ చట్టం చేశారు. 50 శాతం సీలింగ్‌ను న్యాయపరమైన వాటిని అధిగామించామని, బీసీలు కేసులు గెలిచే అవకాశం ఉందని, చట్ట ప్రకారం, న్యాయప్రకారం రాజ్యాంగపరమైన అవరోధాలు లేనందున జనాభా లెక్కలు ఉన్నప్పటికీ కోర్టులో కేసు గెలుస్తుందని అన్నారు. రిజర్వేషన్లు పెంచడానికి కులాల వారీగా లెక్కలు తీశారు. అసెంబ్లీలో చట్టం చేశారన్నారు. కేసు గెలవాలి. న్యాయం ముందు ఎలా గెలవదో చూస్తామని హెచ్చరించారు. బీసీల జీవితాలతో బీసీ ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుతుంది. ప్రభుత్వం ఈ వైఖరి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు జరుగుతాయని హెచ్చరించారు.

# విద్యుత్ బకాయిలు చెల్లించాల్సిందే

**గీతం వర్సిటీకి హైకోర్టు ఆదేశాలు**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు బకాయిలను మూడు వారాల్లోగా చెల్లించాలని గీతం యూనిర్సిటీని హైకోర్టు ఆదేశించింది. ఇందుకు గాను బకాయిలు కింద 54 కోట్ల రూపాయలను డిపాజిట్ చేయాలని స్పష్టం చేసింది. రాష్ట్రంలోని సంగారెడ్డి సర్కిల్ పరిధిలోని రుద్రారం సెక్షన్ ఉన్న గీతం యూనివర్సిటీ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థకు 118 కోట్ల రూపాయల విద్యుత్ బకాయి పడిన విషయం తెల్సిందే. సంస్థ పరిధిలో వివిధ సర్కిళ్ల నుండి డిస్కం కు దాదాపు 2,400 కోట్ల రూపాయలు కోర్టు కేసులతో లింక్ అయివున్నాయి. ఈ మొండి బకాయిల వసూళ్ళలో భాగంగా గత ఏడాది జులై లో బకాయిలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. దానిలో భాగంగా బకాయిదారులందరికి డిస్కనెక్షన్ నోటీసులు జారీ చేసారు. కొంత మంది వినియోగదారుల నుండి దాదాపు 500 కోట్ల రూపాయిల మేర వసూలయ్యాయి. అయితే గీతం యూనివర్సిటీ మాత్రం బకాయి చెల్లించకుండా హైకోర్ట్‌ను ఆశ్రయించింది. కేసును విచారించిన ఇద్దరు న్యాయ మూర్తులతో కూడిన హై కోర్ట్ ధర్మాసనం మూడు వారాల్లోగా 54 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయాల్సిందిగా గురువారం యూనివర్శిటీ యాజమాన్యాన్ని ఆదేశించింది.



# పామాయిల్ లక్ష్యాలు చేరని కంపెనీల రద్దు

**వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఆయిల్ పామ్ సాగు ఆశించిన స్థాయిలో లేదని, వెంటనే అక్కడ ఉన్నటువంటి ఆయిల్ పామ్ కంపెనీల జోన్లను రద్దు చేసి, ఆసక్తి కలిగిన ఇతర కంపెనీలకు ఇవ్వాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఈ మేరకు హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ లక్ష్యాల్లో వెనుకబడిన కరీంనగర్, ఆసిఫాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలోని ప్రైవేట్ ఆయిల్ పామ్ కంపెనీల జోన్లను ఇప్పటికే రద్దు చేశామన్నారు. వాటిని ఆయిల్ ఫెడ్ సంస్థకు అప్పగించినట్లు చెప్పారు. నిర్దిష్ట లక్ష్యాలను చేరుకోవడంలో ఆయిల్ ఫెడ్ సంస్థ కూడా విఫలమైతే వాటిని కూడా రద్దు చేస్తామన్నారు. ఆయిల్ పామ్ విస్తరణ కోసం ఔట్ సోర్సింగ్‌లో ఉద్యోగులను చేర్చుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్‌లో వచ్చే వ్యర్థాల నుండి ఉప ఉత్పత్తులను తయారుచేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. దిగుబడి పెంచేందుకు రైతులకు ట్రైకోడర్మా, గానోడెర్మా నిరోధక బయో ఫర్టిలైజర్లు 50 శాతం సబ్సిడీతో అందించాలని పేర్కొన్నారు. పామ్ ఆయిల్ సాగులో యంత్ర సేవల కోసం కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. కాగా మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసిన జొన్న, మొక్కజొన్న, ధాన్యానికి టెండర్లు పిలవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో పాడవకముందే మంచి రేటుకు అమ్ముకోవాలని చెప్పారు. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యత, అధిక దిగుబడి వచ్చే విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రైవేట్ కంపెనీలకు ధీటుగా విత్తనాభివృద్ధి సంస్థ కూడా విత్తనాలను ఉత్పత్తి చేయాలన్నారు. సీజన్ కు ముందే రైతు సాగు చేసే విస్తీర్ణాన్ని అంచనా వేసి, అందుకు అనుగుణంగా విత్తనాలను కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ డైరెక్టర్ డాక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పేరెంట్-టీచర్ సమావేశం

**430 ప్రభుత్వ జూ. కాలేజీల్లో ఒకేరోజు ఏర్పాటు**

**వార్షిక పరీక్షలు, విద్యార్థుల స్థితిగతులే ప్రధాన అజెండా**

**హైదరాబాద్, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నేడు(శుక్రవారం) పేరెంట్ టీచర్ మీటింగ్(పిటిఎం)ను నిర్వహించనున్నారు. రాష్ట్రంలో ఉన్న 430కిపైగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పిటిఎంను నిర్వహించాలని ఇంటర్ విద్య డైరక్టర్ కృష్ణ ఆదిత్య జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారు(డిఐఈవో)లను ఆదేశించారు. బుధవారం, గురువారం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించగా.. నేడు జరగాల్సిన ఎథిక్స్ పరీక్షను రేపటి(శనివారం) జరగనుంది. పరీక్షను రద్దు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పి వారిని సమావేశంలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని డైరక్టర్ ఆదేశించారు. వాస్తవానికి నేడు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పిటిఎం మీటింగ్‌లో భాగంగా ఒకచోట రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మీటింగ్ పెట్టించాలని ఇంటర్ విద్యాశాఖ అధికారులు తొలుత భావించినప్పటికీ .. సీఎం దావోస్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆయన లేకుండానే సమావేశాలను నిర్వహిస్తున్నారు. నేడు జరిగే పిటిఎం సమావేశంలో ప్రధానంగా రాబోయే ఫిబ్రవరిలో జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు ఎలా చదువుకుంటున్నారు.. వారి పిల్లలకు వస్తున్న ఇబ్బందులేమిటీ.. ఆయా కాలేజీల్లో ఉన్న సమస్యలేంటి, విద్యార్థులు తల్లిదండ్రులతో చెప్పిన ఇబ్బందులు, సమస్యలను పిటిఎంలో చర్చించనున్నారు. పిటిఎంలో చర్చించిన అంశాలపై దృష్టి పెట్టి రానున్న రోజుల్లో వాటిని అధిగమించి రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు అనుకున్నదానికంటే ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించేలాగా ప్రణాళికలను రూపొందించుకోవాలని ఇంటర్ విద్య డైరక్టర్ డిఐఈవోలు, ప్రిన్సిపాల్స్‌కి సూచించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని మౌలిక వసతులపై కూడా ఇదే సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంచడంతోపాటు విద్యార్థులు సామర్థ్యస్థాయిని పెంచడం కోసం 90 రోజుల ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే దానిపై కూడా ఇదే పిటిఎంలో చర్చించే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# మల్టీజోన్-2 పరిధిలో 14 మంది పోలీసు అధికారుల బదిలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 22:** రాష్ట్రంలోని పోలీసు ఉద్యోగుల మల్టిజోన్2 పరిధిలో పనిచేస్తున్న 14 మంది పోలీసు అధికారులను బదిలీ చేస్తూ అడిషనల్ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. జోన్ పరిధిలోని మహబూబ్‌నగర్ జిల్లాలో సీసీఎస్‌లో పనిచేస్తున్న కె. సుగంధ రత్నంను వనపర్తి జిల్లాకు బదిలీ చేశారు. వనపర్తి సర్కిల్‌లో పనిచేస్తున్న ఎం. కృష్ణయ్యను, మహబూబ్‌నగర్ డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఎండీ మగ్దూం అలీని, వికారాబాద్ టౌన్ పీఎస్‌లో పనిచేస్తున్న బి. భీంకుమార్‌ను, నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండలో సర్కిల్‌లో పనిచేస్తున్న డి.విష్ణువర్ధన్ రెడ్డిని, నల్గొండ జిల్లా నకిరేకల్ పీఎస్‌లో ఎస్‌హెచ్‌వోగా పనిచేస్తున్న జి.రవిబాబును మల్టిజోన్2లో రిపోర్టు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. నల్గొండలో వేయిటింగ్‌లో ఉన్న సీహెచ్ మోతీరాంను మహబూబ్‌నగర్ సీసీఎస్‌కు, ఎం.నర్సింహులును మహబూబ్‌నగర్ డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. హైదరాబాద్‌లో వేయిటింగ్‌లో ఉన్న కె.రఘుకుమార్‌ను వికారాబాద్ టౌన్ పీఎస్, నారాయణపేట జిల్లా మరికల్ సర్కిల్‌లో పనిచేస్తున్న కె.రాజేందర్ రెడ్డిని మహబూబ్‌నగర్ ట్రాఫిక్ పీఎస్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లా ట్రాఫిక్ పీఎస్‌లో ఉన్న ఎం. భగవంత రెడ్డిని నారాయణపేట జిల్లా మరికల్ సర్కిల్‌కు, నల్గొండ డీసీఆర్‌బీలో పనిచేస్తున్న ఈ. రఘువీరారెడ్డిని నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండకు బదిలీ చేశారు. హైదరాబాద్ సిటీలో వేయిటింగ్‌లో ఉన్న వి. ప్రదీప్ కుమార్‌ను గద్వాల జిల్లా ఆలంపూర్ సర్కిల్ ఎస్‌హెచ్‌వోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

23-1Pg5 9_23-1Pg5.qxd 22/Jan/26 10:37 PM Page 1



# కర్ణాటకలోనూ గవర్నర్ సీన్ రిపీట్

### రెండు వ్యాక్యాలు చదివి అసెంబ్లీ నుంచి వాకౌట్

### బడ్జెట్ సమావేశాలకు ముందు కీలక పరిణామం



**బెంగళూరు, జనవరి 22:** కర్ణాటక అసెంబ్లీలో ఇవాళ గందరగోళం నెలకొన్నది. గవర్నర్ థావర్‌చాంద్ గెహ్లాట్ కేవలం రెండు లైన్ల ప్రసంగాన్ని మాత్రమే చదివి వినిపించారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనపై విమర్శలు చేసింది. కేవలం ప్రారంభ పంక్తులు మాత్రమే చదవి గెహ్లాట్ తన ప్రసంగాన్ని ముగించేశారు. ఆర్థికంగా, సామాజిక అభివృద్ధి పరిచేందుకు తన రాష్ట్రం కట్టుబడి ఉందని, జై హింద్ జై కర్ణాటక అని ఆయన హిందీలో ప్రసంగాన్ని చదివి వినిపించారు. గవర్నర్ థావర్‌చాంద్ తన ప్రసంగాన్ని అర్ధాంతరంగా ముగించడంతో కాంగ్రెస్ సభ్యులు విస్మయం వ్యక్తం చేశారు. షేమ్ షేమ్ అని కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని గవర్నర్ గెహ్లాట్ ఉల్లంఘించారని సిఎం సిద్ధరామయ్య అన్నారు. ప్రభుత్వం రాసిచ్చిన పూర్తి ప్రసంగాన్ని ఆయన చదవలేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా గవర్నర్ గెహ్లాట్ మారినట్లు పేర్కొన్నారు. గవర్నర్ ప్రవర్తన పట్ల సుప్రీంకోర్టును ఆశ్రయించే ఆలోచనలో ఉన్నట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. కర్ణాటక సర్కారు రూపొందించిన ప్రసంగంలోని 11 పేరాలపై గవర్నర్ థావర్‌చాంద్ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

గవర్నర్ గెహ్లాట్ తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మండిపడుతుండగా బిజెపి ఎమ్మెల్యేలు గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ సమర్థిస్తున్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ ప్రసంగించాల్సి ఉంది. సాధారణంగా ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగం కాపీని గవర్నర్ సభలో చదువుతారు. ఈ సంప్రదాయం మేరకు సిద్ధరామయ్య ప్రభుత్వం గవర్నర్‌కు ప్రసంగం కాపీ అందించింది. అయితే, అందులో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేసిన మార్పులను వ్యతిరేకించింది. కేంద్రం తీరుకు నిరసనగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని ఈ ప్రసంగం కాపీలో ప్రస్తావించింది.

దీనిని చదివేందుకు నిరాకరించిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ సింపుల్‌గా రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా అంటూ ప్రసంగాన్ని ముగించేశారు. ఆపై సభలో నుంచి వెళ్లిపోతుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయనను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇది రాజ్యాంగ వ్యతిరేక చర్య అని సిఎం సిద్ధరామయ్య కూడా గవర్నర్‌పై మండిపడ్డారు. అయితే, కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని చదవకూడదని గవర్నర్ సరైన నిర్ణయం తీసుకున్నారంటూ బిజెపి ఎమ్మెల్యేలు సమర్థించారు. కేంద్ర ప్రభుత్వాన్ని అవమానించాలన్న కాంగ్రెస్ కుటిల ప్రయత్నాన్ని సరిగ్గా తిప్పికొట్టారంటూ గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బీవై విజయేంద్ర కొనియాడారు. గవర్నర్ పట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనకు సిఎం సిద్ధరామయ్య క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సిక్కు అల్లర్ల కేసులో సజ్జన్ కుమార్ నిర్దోషి

### ఢిల్లీ కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, జనవరి 22:** సిక్కు వ్యతిరేక అల్లర్లకు సంబంధించిన మరో రెండు కేసులలో కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు ఊరట లభించింది. ఆయనను నిర్దోషిగా ఢిల్లీ కోర్టు గురువారం ప్రకటించింది. ప్రత్యేక న్యాయమూర్తి దిగ్ వినయ్ సింగ్ ఈ తీర్పును వెల్లడించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య తర్వాత సిక్కు వ్యతిరేక అల్లర్లు జరి గాయి. 1984 నవంబర్ 1న ఢిల్లీలోని జనక్‌పురిలో జరిగిన హింసలో సోహన్ సింగ్, ఆయన అల్లుడు అవతార్ సింగ్ హత్యకు గురయ్యారు. నవంబర్ 2న వికాస్‌పురిలో గురుచరణ్ సింగ్‌ను నిప్పంటించి చంపారు. నాడు ఢిల్లీలో కీలక కాంగ్రెస్ నేత, ఎంపీ అయిన సజ్జన్ కుమార్ సిక్కు వ్యతిరేక అల్లర్లకు కారణమని ఆరోపణలు వచ్చాయి. 2015 ఫిబ్రవరిలో ఈ రెండు కేసుల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు చేశారు. 2023 ఆగస్ట్‌లో అల్లర్లకు పాల్పడటం, శత్రుత్వాన్ని ప్రోత్సహించడం వంటి అభియోగా లను కోర్టు సమర్థించింది. అయితే హత్య, నేరపూరిత కుట్ర నేరాల నుంచి ఆయనకు విముక్తి కల్పించింది. తాజాగా ఈ రెండు కేసుల్లో సజ్జన్ కుమార్ నిర్దోషిగా ఢిల్లీ కోర్టు పేర్కొంది. మరోవైపు ఢిల్లీలోని సరస్వతి విహార్ ప్రాంతంలో 1984 నవంబర్ 1న జస్వంత్ సింగ్, ఆయన కుమారుడు తరుణ్‌దీప్ సింగ్ హత్యలకు సంబంధించిన కేసులో గత ఏడాది ఫిబ్రవరి 25న ట్రయల్ కోర్టు సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు విధించింది. అలాగే ఢిల్లీలోని పాలం కాలనీ ప్రాంతంలో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్లలో ఐదుగురి మరణానికి కారణమైనందుకు సజ్జన్ కుమార్‌ను దోషిగా ఢిల్లీ హైకోర్టు నిర్ధారించింది. 2018 డిసెంబర్ 17న జీవిత ఖైదు విధించింది. దీంతో ప్రస్తుతం ఆయన జైలు శిక్ష అనుభవిస్తున్నారు. హైకోర్టు తీర్పుపై ఆయన దాఖలు చేసిన అప్పీల్ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నది.

# భోజ్‌శాలలో హిందూ, ముస్లింలు ప్రార్థనలు చేసుకోవచ్చు



**దార్(ఎంపి),జనవరి 22:** సుప్రీంకోర్టు ఇవాళ కీలక తీర్పు ఇచ్చింది. మధ్యప్రదేశ్‌లోని దార్ జిల్లాలో ఉన్న భోజ్‌శాలకమల్ మోలా మసీదులో హిందువులు, ముస్లింలు కలిసి పూజలు, ప్రార్థనలు చేసుకోవచ్చు అని పేర్కొన్నది. శుక్రవారం వసంత పంచమి రానున్నందున కోరు తీర్పును వెలువరించింది. వసంత పంచమి రోజున సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు హిందువులు పూజలు చేసుకోవచ్చు అని, అలాగే ఆ రోజు మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య ముస్లింలు ప్రార్థనలు చేసుకోవచ్చు అని సుప్రీం పేర్కొంది. నమాజ్‌కు వచ్చే ముస్లింలు జిల్లా యాజమాన్యం వద్ద తమ పేర్లను నమోదు చేయాల్సి ఉంటుందని కోర్టు ఆదేశించింది. వసంత పంచమి సందర్భంగా శుక్రవారం భోజ్‌శాలలో సరస్వతీదేవి పూజ నిర్వహించనున్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ పాంచోలితో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. రెండు వర్గాల ప్రజలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, రాష్ట్ర, జిల్లా ప్రభుత్వ యాజమాన్యానికి సహకరించాలని కోర్టు పేర్కొన్నది. వసంత పంచమి సందర్భంగా దార్‌లో సుమారు 8వేలమంది పోలీసుల్ని మోహరించారు. అవాంఛిత సంఘటనలు జరగకుండా ఉండేందుకు చర్యలు చేపడుతున్నారు. విష్ణు శంకర్ జైన్ అనే వ్యక్తి పిల్ దాఖలు చేశారు. 2003లోనే ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ముస్లింల ప్రార్థనల విషయంలో ఆదేశాలు ఇచ్చింది. శుక్రవారం రోజు మధ్యాహ్నం 1 నుంచి 3 మధ్య ప్రార్థనలు చేసుకోవడానికి వీలు కల్పించింది. వసంత పంచమి రోజున హిందువులు పూజలు చేసుకోవచ్చు అని, మంగళవారం కూడా పూర్తి స్థాయిలో పూజలు చేసుకునేందుకు ఏఎస్ఐ అనుమతి ఇచ్చింది.

# లోయలో పడ్డ ఆర్మీ వాహనం

### 10 మంది సైనికులు మృతి, మరో ఆరుగురికి గాయాలు

**శ్రీనగర్, జనవరి 22:** జమ్మూకశ్మీర్‌లోని దోడా జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భద్రతా సిబ్బందితో వెళుతున్న ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో 10 మంది ఆర్మీ సిబ్బంది ప్రాణాలు కోల్పోగా మరి కొందరు గాయపడ్డారు. భదేర్వాహ్ – చంబా రోడ్డులోని ఖన్నీ పర్వత ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. లోయలో పడిపోయిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో 17 మంది భద్రతా సిబ్బంది ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వెంటనే రంగంలోకి దిగిన ఆర్మీ, పోలీసులు సంయుక్తంగా రెస్క్యూ ఆపరేషన్ చేపట్టాయి. గాయపడిన వారిని ఉధంపూర్ మిలిటరీ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు పేర్కొన్నారు.



# గాజా శాంతి మండలి

## దావోస్ వేదికగా ట్రంప్ ప్రకటన

## సభ్య దేశంగా పాకిస్థాన్!

**వాషింగ్టన్, జనవరి 22:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గాజా శాంతి మండలిని ప్రారంభించారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో దీనిని అధికారికంగా ప్రకటించారు. 'ప్రతి ఒక్కరు ఈ మండలిలో భాగం కావాలని కోరుతున్నాను. ఐరాసతో సహా అందరితో కలిసి పనిచేస్తాను' అని ఆయన వ్యాఖ్యానించారు. మండలి సభ్య దేశాల్లో పాకిస్థాన్ ఉండటం గమనార్హం. గాజా పునర్నిర్మాణాన్ని, పాలనను పర్యవేక్షించడం కోసం కొన్ని రోజుల క్రితం అధ్యక్షుడు దీని ఏర్పాటు గురించి ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్. ఆ హోదాలో ఆయన కొంతమంది సభ్యులను మాత్రమే నియమిస్తారని తొలుత అంతా భావించారు. కానీ ఇప్పటివరకు ఆయన 50 మందికిపైగా దేశాధినేతలకు ఆహ్వానాలు పంపారు. ఇందులో భారత ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సహా పలు దేశాల అధినేతలు ఉన్నారు. ఐరాస స్థానంలో ట్రంప్ ఈ గాజా శాంతి మండలిని తీసుకువస్తున్నారనే చర్చ నడుస్తోంది. 'ఐరాస ఎంతో చేయాల్సి ఉందన్నది నా భావన. అలా చేసుంటే ఈ శాంతి మండలి అవసరమే ఉండేది కాదు' అని ఆయన చేసిన వ్యాఖ్యలతో ఇది గాజాకు పరిమితమైన మండలి కాదన్న విషయం స్పష్టమవుతోంది. ఇందులో శాశ్వత సభ్యత్వం పొందాలనుకునే దేశం ఒక బిలియన్ డాలర్లు (రూ. 9 వేల కోట్లకు పైగానే) చెల్లించాల్సి ఉంటుంది.

గాజా శాంతిమండలికి సంబంధించి ట్రంప్ ఆధ్వర్యంలో పలువురు నేతలు సంతకాలు చేశారు. వారిలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. మిలిటెంట్ గ్రూప్ హమాస్‌కు వార్నింగ్ ఇచ్చారు. 'వారు ఆయుధాలు విడనాడేందుకు అంగీకరించకపోతే.. వారి అస్తిత్వానికే నష్టం' అని హెచ్చరించారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య ట్రంప్ కుదిర్చిన 20 సూత్రాల కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా దీనిని ఏర్పాటు చేశారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో బోర్డ్ ఆఫ్ పీస్ ఏర్పాటుపై ట్రంప్ ముఖ్య ప్రకటన చేశారు. ప్రపంచ దేశాధినేతలతో కలిసి ఆయన మీటింగ్ ఏర్పాటు చేశారు. బోర్డ్ ఆఫ్ పీస్ ఏర్పాటుపై గత ఏడాది ఆలోచనపుట్టింది. వాస్తవానికి గత సెప్టెంబర్‌లో గాజా యుద్ధం కోసం 20 సూత్రాల శాంతి ఒప్పందాన్ని ఆయన క్రియేట్ చేశారు. ఆ ప్లాన్‌కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆమోదం తెలిపింది. ఆ ప్రణాళికకు యూఎన్ అంతర్జాతీయ గుర్తింపు ఇచ్చింది. గాజా నుంచి మిలిటరీని వెనక్కి పంపేందుకు, ఆ పట్టణాన్ని మళ్లీ పునర్ నిర్మించేందుకు బోర్డ్ ఆఫ్ పీస్ అవసరమని పేర్కొన్నారు. ఈనేపథ్యంలోనే బోర్డ్ ఆఫ్ పీస్‌ను ఏర్పాటు చేశారు. బోర్డ్ ఆఫ్ పీస్‌ను అంతర్జాతీయ సంస్థగా గుర్తిస్తున్నారు. సంక్షోభ ప్రదేశాల్లో స్థిరత్వం, శాంతి, సుపరిపాలన లక్ష్యంగా ఆ బోర్డును ఏర్పాటు చేయాలని ట్రంప్ భావిస్తున్నారు. ఆ బోర్డుకు నిరవధిక ఛైర్మెన్‌గా ట్రంప్ వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. ఆ బోర్డు క్రియేట్ చేసుకున్న తీర్మానం ప్రకారం ఆయన సుదీర్ఘంగా ఆ పదవిలో కొనసాగే అవకాశాలు ఉన్నాయి. బోర్డ్ ఆఫ్ పీస్‌లో అల్లుడు జేర్డ్ కుష్నర్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్, బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ఉంటారు. బోర్డ్ ఆఫ్ పీస్ ప్రతిపాదనకు యుఎఇ, సౌదీ అరేబియా, ఈజిప్ట్, ఖతార్, బహరెయిన్, పాకిస్థాన్, టర్కీ, హంగేరీ, మొరాక్కో, కొసావో, అర్జెంటీనా, పరాగ్వే దేశాలు ఆమోదం తెలిపాయి. కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఇండోనేషియా, వియత్నం దేశాలు కూడా ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

ఆ బోర్డులో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమన్ నెతన్యూ ఉన్నారు. అర్మేనియా, అజర్‌బైజాన్ కూడా అమెరికా ప్రతిపాదిత శాంతి ఒప్పందాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. బెలారస్ నేత అలెగ్జాండర్ లుకషెంకో, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇప్పటికే సంతకం చేశారు. బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరేందుకు పుతిన్ అప్పుడే బిలియన్ డాలర్ల ఫీజు చెల్లించేందుకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిసింది. కొన్ని షరతులతో ఆ బృందంలో కలిసేందుకు కెనడా ప్రధాని మార్క్ కార్నే అంగీకరించారు. బోర్డ్ ఆఫ్ పీస్‌లో చేరేందుకు ఫ్రాన్స్, నార్వే దేశాలు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. చైనాకు ఆహ్వానం వెళ్లినా ఆ దేశం ఇంకా ఏమీ వెల్లడించలేదు. రష్యా మాకు శత్రువుకాబట్టి, ఆ బోర్డులో ఉండేది డౌటే అని జెలెన్‌స్కీ అన్నారు. బోర్డు మీటింగ్‌కు హాజరుకావడం లేదని ఇటలీ ప్రధాని మెలోనీ తెలిపారు. ట్రంప్ ఏర్పాటు చేసిన బోర్డ్ ఆఫ్ పీస్‌పై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కొత్త బోర్డు వల్ల యూఎన్‌కు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నట్లు కొందరు విమర్శిస్తున్నారు. సభ్యత దేశాలు పర్మనెంట్ సీటు కోసం బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది.

వసూల్ చేసిన నిధుల్ని గాజా పునర్ నిర్మాణానికి వినియోగించనున్నారు. బోర్డ్ ఆఫ్ పీస్ వల్ల ఐక్యరాజ్యసమితికి ఎటువంటి ప్రమాదం వాటిల్లదని ట్రంప్ అన్నారు. కానీ కొందరు నేతలు మాత్రం ఆ టెన్షన్‌లోనే ఉన్నారు. ఐక్యరాజ్య సమితికి ప్రత్యామ్నాయంగా బోర్డ్ ఆఫ్ పీస్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బోర్డ్ ఆఫ్ పీస్ సంతకాల సెర్మనీ దావోస్‌లో జరిగింది. అర్జెంటీనా ప్రెసిడెంట్ జావియర్ మిలే, హంగేరి ప్రధాని విక్టర్ ఓర్బన్ పేపర్లపై సంతకాలు చేశారు. ఐక్యరాజ్యసమితి విధివిధానాలనే ట్రంప్ ప్రతిపాదిత బోర్డ్ ఆఫ్ పీస్ నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ముసాయిదా ద్వారా తెలుస్తోంది.

**బోర్డ్ ఆఫ్ పీస్‌లోకి ఏడు ముస్లిం దేశాలు!**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు పాకిస్తాన్ బహిరంగంగా మద్దతు ప్రకటించింది. తాజాగా చోటు చేసుకున్న పరిణామాలతో ట్రంప్ వైపు నిలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్కడితో దీనికి బ్రేకులు పడలేదు. మరో ఏడు దేశాలు ట్రంప్ కు జిందాబాద్ కొట్టాయి. గాజాలో శాశ్వత కాల్పుల విరమణ, పునర్నిర్మాణం, ప్రాంతీయ శాంతిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో డొనాల్డ్ ట్రంప్ ఏర్పాటు చేయతలపెట్టిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరడానికి చేరాయి ఆయా దేశాలన్నీ కూడా. అందులో చేరికకు ఎనిమిది ఇస్లామిక్ దేశాలు మనస్ఫూర్తిగా అంగీకరించాయి.

సంపూర్ణ మద్దతు తెలిపాయి. గాజాలో శాంతి స్థాపన కోసం ట్రంప్ చేస్తోన్న ప్రయత్నాలను స్వాగతించడంతో పాటు అందులో తాము కూడా భాగస్వామ్యులు కానున్నట్లు పేర్కొన్నాయి. పాకిస్తాన్, సౌదీ అరేబియా, ఖతార్, టర్కీ, ఈజిప్ట్, జోర్డాన్, ఇండోనేషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ విదేశాంగ మంత్రులు సంయుక్త ప్రకటన విడుదల చేశారు.

# యూరోప్ సుంకాలపై వెనక్కి తగ్గిన ట్రంప్!

**దావోస్, జనవరి 22:** గ్రీన్‌ల్యాండ్‌ను తమదేశంలో విలీనంచేసుకునే విషయంలో తీవ్రంగా ప్రయత్నించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్యంగా వెనక్కితగ్గారు. గ్రీన్‌ల్యాండ్‌ను తమకు అప్పగించాలంటూ యూరప్ మిత్రదేశాలను బెదిరించిన ఆయన, ఇప్పుడు తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఆర్కిటిక్ భద్రతకు సంబంధించి నాటోతో ఒక భవిష్యత్ ఒప్పందానికి మార్గం సుగమమైందని, ఈ నేపథ్యంలో యూరప్ దేశాలపై విధించాలనుకున్న టారిఫ్‌లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనతో నాటో కూటమిలో తలెత్తిన తీవ్ర సంక్షోభానికి తాత్కాలికంగా తెరపడినట్లయింది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సులో ట్రంప్ మాట్లాడుతూ గ్రీన్‌ల్యాండ్ 'హక్కు, టైటిల్, యాజమాన్యం' తమకు కావాలని, అయితే దాని కోసం సైనిక బలగాలను ఉపయోగించబోమని స్పష్టం చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా వల్లే యూరప్ నిలబడిందని, దశాబ్దాలుగా తాము చేసిన సాయంతో పోలిస్తే గ్రీన్‌ల్యాండ్‌ను అడగటం చాలా చిన్న విషయమని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్ మాటలు నాటో కూటమి పునాదులను కదిలించేలా ఉండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైంది. ఆర్కిటిక్ మహాసముద్రంలో రష్యా, చైనాల నుంచి ఎదురవుతున్న ముప్పును ఎదుర్కోవాలంటే ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపమైన గ్రీన్‌ల్యాండ్ తమ నియంత్రణలో ఉండటం అత్యవసరమని ట్రంప్ చాలాకాలంగా వాదిస్తున్నారు. ఈ క్రమంలోనే గ్రీన్‌ల్యాండ్‌ను అప్పగించని పక్షంలో డెన్మార్క్‌తో పాటు మరో ఏడు మిత్రదేశాలపై వచ్చే నెల నుంచి 10 శాతం, జూన్ నాటికి 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. అయితే, డెన్మార్క్ ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో మొదటి నుంచి గట్టిగా నిలబడింది. అమెరికా భద్రతాపరమైన ఆందోళనలపై చర్చకు సిద్ధమే కానీ, గ్రీన్‌ల్యాండ్ సార్వభౌమాధికారం విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. ట్రంప్ బెదిరింపులతో గ్రీన్‌ల్యాండ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తాజా పరిణామాలతో ట్రంప్ టారిఫ్‌ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నప్పటికీ, ఆర్కిటిక్ ప్రాంతంపై పట్టుసాధించాలన్న వ్యూహం మారలేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# చంద్రునిపై హోటల్ నిర్మించేందుకు యుఎస్ స్టార్టప్ రెడీ!



**కాలిఫోర్నియా,జనవరి 22:** చంద్రునిపై ప్రపంచ దేశాలు అనేక ప్రయోగాలు చేస్తున్న తరుణంలో ఓ కంపెనీ చంద్రునిపై హోటల్ నిర్మించేందుకు రెడీ అయ్యింది. ఏకంగా హోటల్‌లో బస చేసేందుకు బుకింగ్స్‌ను కూడా ప్రారంభించింది. చంద్రునిపైకి వెళ్లగలమా అనే అనుమానాలకు ఫుల్ స్టాప్ పడనున్నట్లే అనిపిస్తుంది. ఒకప్పుడు సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో మాత్రమే సాధ్యమని భావించినది ఇప్పుడు వాస్తవంగా మారడానికి దగ్గరగా ఉంది. ఒక అమెరికా స్టార్టప్ చంద్రునిపై హోటల్ బసల కోసం బుకింగ్‌లు తీసుకోవడం ప్రారంభించింది. చంద్రునిపై నివసించాలనే కల నెరవేరబోతున్నట్లు ఈ కంపెనీ తీరు చెపుతోంది. కానీ హోటల్ బుక్ చేసుకుంటే లక్షలాది రూపాయలు ఖర్చవుతుంది. కాలిఫోర్నియాకు చెందిన గెలాక్టిక్ రిసోర్స్ యుటిలైజేషన్ స్పేస్ అనే స్టార్టప్ 2032 నాటికి చంద్రుని ఉపరితలంపై మానవ స్థావరాన్ని నిర్మించాలని యోచిస్తున్నట్లు ప్రకటించింది. గత సంవత్సరం స్థాపించబడిన ఈ సిలికాన్ వ్యాలీ స్టార్టప్, ల్యూనార్ ఎకానమి ప్రారంభించడానికి చంద్ర పర్యాటకం మొదటి, అత్యంత ప్రభావవంతమైన మార్గం అని నమ్ముతున్నది. ఈ చంద్ర యాత్రకు చాలా డబ్బు అవసరం. కంపెనీ వెబ్‌సైట్ ప్రకారం, హోటల్ రిజర్వేషన్లు రూ.2.2 కోట్ల నుండి రూ.9 కోట్ల వరకు ఉండనున్నట్లు సమాచారం. ఇది కేవలం రిజర్వేషన్ మొత్తం మాత్రమే. మీరు నిజంగా చంద్రునిపైకి ప్రయాణించినప్పుడు, మొత్తం ప్రయాణానికి అయ్యే మొత్తం ఖర్చు రూ.90 కోట్లు దాటవచ్చని కంపెనీ అంచనా వేసింది. అదనంగా తిరిగి చెల్లించని దరఖాస్తు రుసుము 1,000డాలర్లు అవసరం. మీరు కొద్దిపాటి రుసుము చెల్లించడం ద్వారా చంద్రునిపైకి వెళ్లవచ్చని అనుకుంటే పొరపాటే. కంపెనీ ప్రయాణికులపై కఠినమైన బ్యా గ్రౌండ్ చెకప్స్‌ను నిర్వహిస్తుంది. ఈ సవాలుతో కూడిన ప్రయాణానికి మీరు శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉన్నారని నిర్ధారించుకోవడానికి మిమ్మల్ని వైద్య నివేదికలు, ఆర్థిక పత్రాలు అడగవచ్చు. చంద్రునిపై హోటల్ ఎలా నిర్మిస్తారు ఇటుకలను చంద్రుడికి రవాణా చేయడం అసాధ్యం, కాబట్టి జిఆర్‌యు స్పేస్ ఒక ప్రత్యేకమైన సాంకేతికతపై పనిచేస్తోంది. వారు చంద్రుని ధూళిని ఇటుకలుగా మార్చాలని యోచిస్తున్నారు. కంపెనీ మొదటి పేలోడ్ 2029 లో చంద్రునిపై దిగుతుంది. చంద్రుని దుమ్ముతో తయారు చేసిన ఈ ఇటుకలను హోటల్‌ను రేడియేషన్, అక్కడి ప్రమాదకరమైన ఉష్ణోగ్రతల నుండి రక్షించడానికి ఉపయోగిస్తారు. ఇప్పటివరకు, 12 మంది మానవులు మాత్రమే చంద్రుని ఉపరితలంపై నడిచారు. ఈ ప్రాజెక్ట్ సాధారణ ప్రజలకు ఆ ఉన్నత సమూహంలో చేరడానికి అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## వెనిజులా దాడిలో రహస్య ఆయుధం వాడాం: ట్రంప్

**దావోస్, జనవరి 22:** వెనెజులా అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించేందుకు చేపట్టిన ఆపరేషన్ అబ్సల్యూట్ రిజాల్వ్‌లో రహస్య ఆయుధాన్ని వాడినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. అమెరికా బలగాలు కారకాస్‌లోని మదురో నివాసంపై దిగి ఆయనను, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను బంధించి అమెరికాకు తరలించారు. ఈ సందర్భంగా మదురో భవనంలో భద్రతా విధులు నిర్వర్తిస్తున్న గార్డులకు భయానక పరిస్థితి ఎదురైందని, అమెరికా సైనికులపై తలపడే శక్తిలేక నిర్వీర్యమయ్యారని అప్పట్లో వార్తలు వెలువడ్డాయి. అమెరికా రహస్య ఆయుధం ప్రయోగించడంతో మాలో చాలామంది నిర్వీర్యమయ్యారు. కొంతమందికి ముక్కు నుంచి రక్తం కారింది. మరికొందరు వాంతులు చేసుకుంటూ కుప్పకూలిపోయారు అంటూ ఓ గార్డు చెప్పిన మాటలు మీడియాలో వైరల్‌గా మారాయి. తాజాగా ఈ విషయంపై డొనాల్డ్ ట్రంప్ వాస్తవాలను వెల్లడించారు.వెనెజువెలా అధ్యక్షుడి నివాసంపై జరిపిన దాడిలో రహస్య ఆయుధం వాడిన విషయం నిజమేనని చెప్పారు. అయితే, అదేమిటనే విషయం మాత్రం ట్రంప్ వెల్లడించలేదు. అదొక్కటే కాదు.. అలాంటి రహస్య ఆయుధాలు తమ వద్ద చాలా ఉన్నాయని, వాటి గురించి ప్రపంచానికి తెలియకపోవడమే మంచిదని ఆయన అన్నారు.

# సంక్షిప్తంగా..

## మణిపూర్‌లో మెయిటీ యువకుడి కాల్చివేత

**ఇంఫాల్, జనవరి 22:** మణిపూర్‌లో మరో ఘోరం చోటుచేసుకుంది. మెయిటీలు, కుకీ తెగల మధ్య దాడులు ఆగడంలేదు. కుకీ తెగకు చెందిన తన భార్యను కలుసుకోవడానికి వెళ్లిన మెయిటీ యువకుడిని దుండగులు కాల్చి చంపారు. ఈ నెల 21న యువకుడిని కిడ్నాప్ చేసి అనంతరం హత్య చేశారు. దీనికి సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. మృతుడు నేపాల్‌లో పనిచేస్తున్నాడని, ఇటీవల రాష్ట్రంలో జరిగిన అల్లర్లతో అతడికి సంబంధం లేదని కుటుంబ సభ్యులు తెలిపారు. మెయిటీ సామాజిక వర్గానికి చెందిన మయాంగ్లబామ్ రిషికాంత సింగ్ అనే యువకుడు కుకీ సామాజిక వర్గానికి చెందిన యువతిని పెళ్లి చేసుకున్నాడు. మణిపూర్‌లో ఇటీవలి అల్లర్లకు ముందు వీరి వివాహం జరిగింది. కాక్చింగ్ ఖునో గ్రామానికి చెందిన రిషికాంత కొంతకాలంగా నేపాల్‌లో పనిచేస్తున్నాడు. ఇటీవల సెలవుపై గ్రామానికి వచ్చిన రిషికాంత పుట్టింట్లో ఉన్న భార్యను కలుసుకోవడానికి చురచంద్ పూర్ జిల్లాలోని గ్రామానికి వెళ్లాడు.

## విమానాశ్రయంలో మహిళ పట్ల అసభ్యప్రవర్తన

**బెంగళూరు, జనవరి 22:** బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. సెక్యూరిటీ చెక్ పేరుతో ఓ కొరియా మహిళపై లైంగిక దాడికి పాల్పడిన గ్రౌండ్ స్టాఫ్ సభ్యుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికుల భద్రతకే ముప్పు కలిగించిన ఈ ఘటన కలకలంరేపింది. ఈ నెల 19న ఓ కొరియా మహిళ తన స్వదేశానికి వెళ్లేందుకు విమానాశ్రయానికి వచ్చారు. ఇమ్మిగ్రేషన్ తనిఖీలు పూర్తి చేసుకుని టెర్మినల్ వైపు వెళ్తుండగా, ఎయిర్ ఇండియా శాట్స్ గ్రౌండ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న మహమ్మద్ అఫాన్ అనే ఉద్యోగి ఆమెను అడ్డగించాడు. ఆమె ఫ్లైట్ టికెట్ పరిశీలించి, చెక్‌ఇన్ లగేజీ నుంచి బీప్ సౌండ్ వస్తోందని, సమస్య ఉందని చెప్పాడు. తిరిగి స్క్రీనింగ్ కౌంటర్‌కు వెళితే విమానం మిస్సయ్యే ప్రమాదం ఉందని, తాను ప్రత్యేకంగా తనిఖీ చేస్తానని నమ్మించాడు. అనంతరం ఆమెను పురుషుల వాష్‌రూమ్‌సమీపంలోకితీసుకెళ్లి, అభ్యంతరాలు పెడుతున్నావినకుండా అసభ్యంగాతాకాడు. ఆమె ప్రతిఘటించడంతో ఆమెను కౌగిలించుకుని, థ్యాంక్యూఅని చెప్పి వెళ్లిపోయాడు. ఈ ఘటనతో షాక్‌కు గురైన ఆ మహిళ వెంటనే విమానాశ్రయ భద్రతా సిబ్బందికి ఫిర్యాదు చేసింది. వారు వెంటనే స్పందించి నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.

## పెంపుడు కుక్క కోసం స్టేడియం ఖాళీచేయించిన ఐఎఎస్

**న్యూఢిల్లీ, జనవరి 22:** పెంపుడు కుక్క నడక కోసం ఒక ఐఎఎస్ అధికారి ఏకంగా స్టేడియాన్ని ఖాళీ చేయించడంపై విమర్శలు రావడంతో ఆయనను బదిలీ చేశారు. తాజాగా ఆ ఐఎఎస్ అధికారికి ఢిల్లీలో మళ్లీ కీలక పోస్ట్ దక్కింది. ఎంసిడి అని పిలిచే ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఐఎఎస్ అధికారి సంజీవ్ ఖిర్వార్ నియమితులయ్యారు. ఆయన భార్య రింకు కూడా ఐఎఎస్ అధికారిణి. 2022 మే 26న భార్య, పెంపుడు కుక్కతో కలిసి వాక్ చేసేందుకు ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియాన్ని ఖాళీ చేయించారు. రాత్రి 8 గంటలకు పైగా శిక్షణ పొందే యువ క్రీడాకారులను రాత్రి 7 గంటలలోపు స్టేడియం నుంచి పంపించి వేశారు. దీనితో ఐఎఎస్ అధికారి తన పెంపుడు కుక్క వాకింగ్ కోసం కొన్ని రోజులుగా స్టేడియాన్ని ముందుగా ఖాళీ చేయించడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

## ముంబయి మేయర్‌గా మహిళ.. ఎంపిక వివాదాస్పదం



**ముంబయి, జనవరి 22:** ముంబయికి ఓ మహిళ మేయర్‌గా రానున్నారు. అయితే ఈ ఎంపిక ప్రక్రియ మాత్రం వివాదాస్పదమైంది. ఈ పోస్టును ఏ కేటగిరికి కేటాయించాలనే దానిపై లాటరీ తీశారు. ఫలితాల్లో జనరల్ మహిళ కేటగిరీ ఎంపికైంది. ఈ లాటరీ ప్రక్రియ, ఫలితంపై ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది గందరగోళ పరిస్థితులకు దారి తీసింది. మేయర్ పదవిని ఏకేటగిరీకి కేటాయించాలనే దానిని నిర్ణయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం లాటరీ సిస్టమ్‌ను అనుసరిస్తుంది. ఈ లాటరీ ప్రక్రియ తర్వాత పుణె, ధూలే, బిఎంసి, నాందేడ్, నవీ ముంబయి, మాలేగావ్, మీరాభయందర్, నాసిక్, నాగ్‌పూర్ మేయర్ పోస్టులు మహిళలకు రిజర్వ్ అయ్యాయి. అయితే ముంబయి మేయర్ పదవిపై మాత్రం ఉద్ధవ్ శివసేన అభ్యంతరం వ్యక్తంచేసింది. బిఎంసిని ఒబిసి కేటగిరీ కింద ఎందుకు పరిగణించలేదని మాజీ మేయర్ కిశోరి ఫడ్నేకర్ ప్రశ్నించారు. గతంలో రెండు దఫాలుకూడా ఈ పోస్టు ఓపెన్ కేటగిరీలోనే ఉందని గుర్తు చేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన తెదేపా నాయకులు

**తెనాలి టౌన్ జనవరి22(ప్రభాతవార్త):** అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన



తెలుగుదేశం నాయకులు.మానవత్వమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత కల్పిస్తున్న వైనం. తెనాలి మండలం పెదరావూరు గ్రామానికి చెందిన మునిపల్లి పద్మ వైద్య చికిత్స కోసం, తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రివర్యులు ,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) నుంచి రూ. 1,58,138/, (ఒక లక్ష ఏభై ఎనిమిది వేల నూట ముప్పై ఎనిమిది రూపాయలు) మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) గురువారం, మునిపల్లి పద్మ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి, బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీపై ఐన మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం

**తెనాలి మున్సిపాలిటీ జనవరి22(ప్రభాతవార్త):** తెనాలి పురపాలక సంఘం నందు వివిధ శాఖల నుంచి పదవోన్నతులపై బదిలీ అవుతున్న సిబ్బందికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామప్ప నాయుడు,హెల్త్ ఆఫీసర్ ఏసుబాబు,అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి,మరియు ఆంధ్ర పారిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతతో తమ విధులు నెరవర్తిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని అలాగే తమ ఉద్యోగ ధర్మం లో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా అధికారుల మన్ననతో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.



## మంగళగిరిలో టీకేఆర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం

**మంగళగిరి, జనవరి 22, ప్రభాతవార్త**

మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా మంగళగిరి పట్టణంలోని గౌతమ బుద్ధా రోడ్ లోని టి కే ఆర్ ఫుడ్ కోర్ట్ లో జనసేన పార్టీ సీనియర్ నేత తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించబడింది. అనంతరం, అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ సమాజ సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిదాయకంగా ఉన్నారని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు సేన ప్రధాన కార్యదర్శి మొహమాటం అనిల్ బాబు, కేఎస్ఆర్ సుధీర్, టిడిపి నాయకులు జై చందు, మంగళగిరి టీడీపీ రూరల్ బీసీ సెల్ అధ్యక్షులు కటారి అప్పారావు, జనసేన నాయకులు మక్కే మస్తాన్ రావు, వెంకట శివప్రసాద్ రావు, సోమిశెట్టి ప్రసాద్, కట్ట కృష్ణ, రఘుబాబు మూవీ ప్రొడ్యూసర్, సత్యాల బాల శౌరి అడ్వకేట్ వినయ్ హరిబాబు నాగేశ్వరరావు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలి

## -విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రారంభమైన ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్-2026

**పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త:** అంతరిక్ష రంగంలో స్టార్టప్‌ల విప్లవం రావాలని హైదరాబాద్ ఎన్ఆర్ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతరిక్ష సాంకేతిక రంగంలో గ్లోబల్ హబ్‌గా ఎదగడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, అమరావతి ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్




అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్-2026 గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఏపి స్పేస్ టెక్ సమ్మిట్‌ను లెవరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్-2047అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అంతరిక్ష సాంకేతిక రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమ-అకాడెమ కలయికలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సమ్మిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపి స్పేస్ టెక్ అకాడమీ ఆధ్వర్యంలో పబ్లిష్ చేసిన మొట్టమొదటి స్పేస్ టెక్ స్పెక్ట్రమ్ జర్నల్‌ను అతిథులందరూ కలిసి ఆవిష్కరించారు. ఈ జర్నల్ అంతరిక్ష రంగంలో జరుగుతున్న తాజా పరిశోధనలు, రాష్ట్రంలో స్పేస్ ఎకానమీ అభివృద్ధికి ఉన్న అవకాశాలను ప్రతిబింబించనుంది.

**ప్రారంభమైన సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్-2026పోటీలు:**

అమరావతిలోని సైన్స్ సిటీ ఆఫ్ ఏపి ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా నిర్వహిస్తున్న సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్-2026పోటీలను ఘనంగా ప్రారంభించారు. ఇందులో కాలేజీ స్థాయి విద్యార్థులకు కెమికల్ రాకెట్రీ, స్కూల్ స్థాయి విద్యార్థులకు హైడ్రో రాకెట్రీ పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ మాట్లాడుతూ దేశంలో అంతరిక్ష సాంకేతిక రంగం వేగంగా అభివృద్ధి చెందోతందని, ప్రభుత్వాలు అనుమతులు త్వరితగతిన మంజూరు చేయడం వల్లే ప్రస్తుతం సుమారు 300 స్టార్టప్‌లు ఈ రంగంలో ఏర్పడి వేగంగా ముందుకు సాగుతున్నాయన్నారు. మూడేళ్ళ క్రితం వరకు మన దేశంలో కేవలం 3నుండి 4స్పేస్ స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, నేడు ఆ సంఖ్య 300కు చేరడం విశేషమన్నారు.2040నాటికి ప్రపంచ అంతరిక్ష ఉత్పత్తిలో భారత్ వాటా 10శాతానికి చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పరిమాణాలతో భారత్ స్పేస్ యుబిక్విటీ దిశగా దూసుకెళ్తోందని చెప్పారు. దేశంలో అంతరిక్ష సాంకేతిక అభివృద్ధిలో తెలుగు రాష్ట్రా పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోనే అంతరిక్ష సాంకేతిక రంగానికి పునాదులు పటిష్టంగా ఉన్నాయన్నారు.శ్రీహరికోట వంటి ప్రపంచ స్థాయి ప్రయోగ కేంద్రం ఉండడం, పరిశోధన, విద్య, పరిశ్రమల మధ్య సమన్వయం ఉండడం రాష్ట్రానికి ప్రత్యేక బలమని చెప్పారు. విపత్తు నిర్వహణంలో అంతరిక్ష సాంకేతికత కీలక ఆయుధంగా మారిందన్నారు. వరదలు, తుఫానుల వంటి సహజ విపత్తులను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడంలో ఉపగ్రహాల ద్వారా లభించే సమాచారం ఎంతో ఉపయోగపడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య సమన్వయం మరింత బలపడితే ప్రపంచస్థాయిలో భారత్ అంతరిక్ష రంగంలో అగ్రగామిగా నిలుసు ఒదన్నారు.

**యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు: ప్రధానకార్యదర్శి క్రిష్ణబాబు**

కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపి ప్రభుత్వ మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టీ.కృష్ణబాబు మాట్లాడుతూ అంతరిక్ష రంగంలో ప్రవేశించే యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు ఎదురుచూస్తున్నాయన్నారు. దేశంలోని టెక్నాలజీ పూల్‌లో ఏపీ వాటా 20శాతం ఉందని, ఇది మన రాష్ట్ర యువత ప్రతిభకు నిదర్శనమన్నారు. ఆపరేషన్ సింధూర్ వంటి కీలక ఘట్టాలను ఆయన ఉదహరిస్తూ, అంతరిక్ష విజ్ఞానం దేశ భద్రతకు ఏ విధంగా తోడ్పడుతుందో వివరించారు. అంతరిక్ష సాంకేతిక రంగం అనేక విభాగాలకు సేవలందించే అత్యంత కీలక రంగంగా మారిందన్నారు. ఈ రంగంలో ఉన్న అవకాశాలను యువత పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పరిశోధన, ఇంజనీరింగ్, డేటా విశ్లేషణ, సాఫ్ట్‌వేర్, ఉపగ్రహాల తయారీ, ప్రయోగ సాంకేతికత వంటి విభాగాల్లో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కేరళలోని తుంబా కేంద్రం నుంచి తొలి రాకెట్ ప్రయోగం జరిగిన నాటి నుంచి నేటి వరకు భారత్ సాధించిన పురోగతి అత్యంత విశేషమని చెప్పారు. చంద్రయాన్, గగన్‌యాన్ వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు దేశానికి గర్వకారణమన్నారు. మానవ సహిత అంతరిక్ష యాత్ర లక్ష్యంగా సాగుతున్న గగన్‌యాన్ ప్రణాళిక దేశ శాస్త్రీయ సామర్థ్యానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. కొత్త ఆలోచనలు, వినూత్న సాంకేతికతతో ముందుకు వచ్చే యువ పారిశ్రామిక వేత్తలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి మద్దతు అందిస్తున్నాయన్నారు. రాకెట్ తయారీ నుంచి కౌంట్‌డౌన్, ప్రయోగం, కక్ష్యలో ప్రవేశం వరకు ప్రతిక్షణం, ప్రతి అడుగు అత్యంత కీలకమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంతరిక్ష సాంకేతిక రంగాన్ని భవిష్యత్ అభివృద్ధికి ప్రథమ ప్రాధ్యాంగా తీసుకొంటుందన్నారు.

**స్పేస్ టెక్ ఉంటేనే దేశం అభివృద్ధి: డాక్టర్ లావు రత్తయ్య**

విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన ఉన్న చోట ఆ దేశం అభివృద్ధి చెందుతుందనే ఒక నానుడిని గుర్తు చేస్తూ, స్పేస్ టెక్నాలజీ కేవలం శాస్త్రవేత్తలకే పరిమితం కాకుండా సమాజ అభివృద్ధికి ఉపయోగపడే సాధనంగా మారిందన్నారు. రైతులకు పంట అంచనాలు, వాతావరణ హెచ్చరికలు నీటి వినియోగంపై స్పష్టత ఇవ్వడంలో ఉపగ్రహ డేటా కీలకంగా మారిందన్నారు. ఈ విధంగా స్పేస్ టెక్నాలజీ సమాజానికి నేరుగా ఉపయోగపడుతున్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయన్నారు. అధ్యాపకులే భవిష్యత్ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దే బాధ్యత వహిస్తారని చెప్పారు.స్పేస్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీల కలయిక అత్యంత శక్తివంతమైన సమ్మేళనమని అభివర్ణించారు. ఈ మూడు రంగాలు ఆంధ్రప్రదేశ్‌లో అందుబాటులో ఉండటంతో రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రొజెక్టు చేయవచ్చని విశ్వాసం వ్యక్తం చేశారు.

**విజ్ఞాన్స్‌లోనే ఉపగ్రహం తయారు చేయాలి: డాక్టర్ పావులూరి**

మరో ముఖ్య అతిథి హైదరాబాద్ అనంత్ టెక్నాలజీస్ సీఎండి, విజ్ఞాన్స్ యూనివర్సిటీ చాన్స్‌లర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు మాట్లాడుతూ విజ్ఞాన్స్ స్వయంగా ఉపగ్రహం తయారు చేయాలన్నారు. అంతరిక్ష సాంకేతికత ప్రతి సామాన్యుడికి చేరాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థులే సొంతంగా ఒక శాటిలైట్‌ను తయారు చేసి ప్రయోగించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. 5జి సేవలు మొదటగా విజ్ఞాన్స్ క్యాంపస్ వడ్లమూడి ప్రాంతానికి రావడం గర్వకారణమని చెప్పారు. అనంతరం అమరావతికి ఈ సేవలు విస్తరించడం రాష్ట్రంలో సాంకేతిక పురోగతికి నిదర్శనమన్నరు. స్పేస్ టెక్నాలజీ దేశఅభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు.

**ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుంది: డాక్టర్ వి.శేషగిరిరావు**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటే చంద్రుడు, అంగారకుడు వంటి గ్రహాలపై లభించే వనరులను కూడా భవిష్యత్తులో వినియోగించుకోవచ్చని ఏపీ స్పేస్ టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి.శేషగిరిరావు అన్నారు. భారత్ ఒకప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశంగా గుర్తింపు పొందినా, నేడు అంతరిక్ష రంగంలో సాధించిన పురోగతితో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తోందని చెప్పారు. దేశంలో ఉన్న అపారమైన విద్యావంత యువతే భారత్‌ను నిజమైన సూపర్ పవర్‌గా మార్చిందని వ్యాఖ్యానించారు. యువతలో ఉన్న ప్రతిభను సరైన దిశలో వినియోగిస్తే అంతరిక్ష రంగంలో మరింత అద్భుతమైన విజయాలు సాధించవచ్చన్నారు.

**సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్-2026 ప్రధాన ఆకర్షణ:**

సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన సౌత్ ఇండియా రాకెట్రీ చాలెంజ్-2026 దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్, డిగ్రీ, స్కూల్ పాలిటెక్నిక్ విద్యార్థి బృందాలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో భాగంగా విద్యార్థులు స్వయంగా చిన్న రాకెట్ల నమూనాలను రూపకల్పన చేసి, తయారు చేసి లాంచ్ చేయడం ద్వారా రాకెట్ డిజైన్, ఏరోడైనమిక్స్, ప్రొపల్షన్, ఫ్లైట్ స్టెబిలిటీ వంటి అంశాలపై ప్రాయోగిక అవగాహనను పెంపొందించారు. రాకెట్ యొక్క రేంజ్, ఎత్తు, స్థిరత్వం, డిజైన్ ఇన్నోవేషన్, సేఫ్టీ ప్రోటోకాల్ వంటి ప్రమాణాల ఆధారంగా విజేతలను నేడు ఫైనల్ ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రత్యే ట్రోఫీలు, సర్టిఫికెట్లు, నగదు బహుమతులు, ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోఏపీ సైన్స్ ఇటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ ఇంచార్జి వీసి ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, వర్సిటీ అడ్వైజర్ మాజీ డీజీపి మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా ఎస్పీ

**గుంటూరు క్రైమ్, జనవరి22,ప్రభాతవార్త:** సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు.ఆధునిక సైబర్ మోసాలు రోజున్నంత వేగంగా పెరుగుతున్నాయి.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాల నివారణ, డిజిటల్ అరెస్ట్లకు సంబంధించిన మోసాలతో బాధపడకుండా ఉండేంతగా ప్రజలలో అవగాహన కల్పించడం కోసం వివిధ స్థాయిలలో ప్రచారాలు, శిక్షణలు నిర్వహిస్తున్నారు.వృద్ధుల (సీనియర్ సిటిజన్) మందిరం/ఇంకొకరి ఫోన్‌కి వచ్చిన జ్యూప్తుత్స్పు కాల్స్ ద్వారా"మీపై మనీ లాండరింగ్ / డ్రగ్స్ / హ్యూమన్ ట్రాఫికింగ్ కేసు ఉంది" అంటూ బెదిరించి డబ్బు డిపాజిట్ చేయమని చెప్పితే వెంటనే కాల్ కట్ చేసి సైబర్ పోలీసులను సంప్రదించండి.ఎవ్వరు అయినా పోలీస్, కోర్టు, కస్టమ్స్ , టెలికాం లేదా దితీ। అని చెప్పి డబ్బు కోరితే అది అధికంగా మోసం. పోలీసులు ఫోన్ ద్వారా డబ్బులు అడగరు.సందేశంగా ఉన్న లింకులు లేదా తిశిరీ ఫైళ్లు ఎప్పుడూ ఓపెన్ చేయకండి. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే కట్ చేసి స్థానిక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించండి లేదా 1930కు కాల్ చేయాలన్నారు.నకిలీ నీ౹ళిలు, స్క్రీన్షాట్లు చూపించి"డిజిటల్ అరెస్ట్" అంటూ భయపెట్టి డబ్బు అడగటానికి ఎప్పటికీ లేపించవద్దు.ముఖ్య సూచనలు (సారాంశంగా):ఫోన్లో డబ్బులు అడిగితే ఇవ్వొద్దు.సంకేత సందేశాలు, తెలియని లింక్‌లు తెరవద్దని తెలిపారు. వివరాలు, వీగిశిలను ఎవరితోనైనా షేర్ చేయవద్దు.ఏదైనా మోసం జరిగినట్టు అనిపిస్తే వెంటనే సైబర్ పోలీసు స్టేషన్/1930 సంప్రదించండి అని ఎస్పీ తెలియజేశారు.సైబర్ హెచ్చరిక: ఫోన్/జ్యూప్తుత్స్పు ద్వారా మీపై కేసు ఉందని చెప్పి డబ్బు అడిగితే ఇవ్వొద్దని,వెంటనే కాల్ కట్ చేసి సైబర్ పోలీసు లేదా 1930కి తెలియపర్చాలని ఎస్పీ కోరారు.

## డాక్టరేట్ గోల్డ్ మెడల్ పొందిన సుబ్రహ్మణ్యం స్రవంతి దంపతులు మన ఆర్యవైశ్య సంఘానికె గర్వకారణం : అరవపల్లి కృష్ణ

పెదనందిపాడు జనవరి 22 (ప్రభాతవార్త) మన పెదనందిపాడు నివాసి గుంటూరు చౌడవరంలోని ఆర్విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న



కూనిశెట్టి సుబ్రహ్మణ్యం కు. ఎన్ హేన్సింగ్ ఇమేజ్ రిట్రైవల్ విత్ ఇండెంట్ బెస్ట్ డై మినేషన్ రీడక్షన్ సెమీ సూపర్ వెస్ట్ లెర్నింగ్ అండ్ మల్టీ లేబుల్ న్యూరల్ నెట్వర్క్ అన్నో టేషన్ అని అంశంపై డాక్టర్ సుభాన్ పర్యవేక్షణలో తమిళనాడు చిదంబరంలోని అన్నామలై యూనివర్సిటీలో డాక్టరేట్ అందుకోవడం తో పాటు. వారి ధర్మపత్ని కూనిశెట్టి స్రవంతి మైసూర్ దత్తపీఠము వారు నిర్వహించే భగవద్గీత ఆన్లైన్ పరీక్షలో గోల్డ్ మెడల్ పొందిన సందర్భంగా. ఈ దంపతులు మన ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణం అని పెదనందిపాడు ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు. విద్యాదాత. పారిశ్రామికవేత్త అరవపల్లి కృష్ణ. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్త శ్రీధర్ లు అన్నారు. పెదనందిపాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో అవార్డులు పొందిన సుబ్రహ్మణ్యం స్రవంతి దంపతులను అరవపల్లి కృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పట్టు శాలువలతోఘనంగా సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమంలో పారిశ్రామికవేత్తలు. ఆర్యవైశ్య ప్రముఖులు దాసరి శేషగిరిరావు. పొత్తూరి కృష్ణ కిషోర్. దాసరి సత్యనారాయణ. అరవపల్లి రాంబాబు దీప. దాసరి వాసుదేవరావు.సాయి మందిర్ సెక్రెటరీ అరవపల్లి రామ సుబ్బారావు. సాయి అన్నపూర్ణాలయం సెక్రటరీ సకలా వీరేంద్ర గుప్తా. దాసరి శివ.శ్రీరా0 నాగేశ్వరరావు. పోలిశెట్టి సాంబశివరావు. నాగలక్ష్మి. పరమేశ్వరి. శ్రీలక్ష్మి. సత్యనారాయణ హరిప్రియ. చంద్రిక. ప్రతిమ. మణిమాల. తదితరులు పాల్గొన్నారు.

## పెదనందిపాడు సాయి అన్నపూర్ణాలయంకు 76. 236 రూ విరాళం అందజేసిన దాతలు

**పెదనందిపాడు జనవరి 22 (ప్రభాతవార్త)** పెదనందిపాడు శ్రీ సాయి అన్నపూర్ణాలయం లో ప్రతి గురువారం క్రమం తప్పకుండా






జరుగుతున్న అన్నదానం కార్యక్రమానికి తమ వంతు సహకారంగా పెదనందిపాడుకు చెందిన కోడూరి గోపాలరావు రమాదేవి. వెంకటేష్ సాహిత్య దంపతులు 51. 116 రూపాయలు. కాకుమాను మండలం రేటూరు గ్రామానికి చెందిన ప్రత్తిపాటి రామాంజనేయులు వాణి. కారుమంచి సాంబశివరావు నాగరాజా దంపతులు 25.120 రూపాయలు విరాళాలను సాయి మందిర్ నిర్వాహ కమిటీ సభ్యులు. అరవపల్లి కృష్ణ .కొత్త శేషగిరిరావు. కొల్లిపర శ్రీనివాసరావు. గొల్లపూడి శ్రీనివాసరావు. పెద్ది శ్రీనివాసరావు. సకల వీరేంద్ర గుప్తా. రావిపూడి అర్జున్ రావు. సాయి మందిర్ అర్చకులు గౌతమ్ పాండే లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతలను పట్టు శాలువలతో ఘనంగా సత్కరించి స్వామివారి ప్రతిమలను అందజేశారు.

## సిసిటివి కెమెరాలన్నీ సక్రమంగా పని చేయాలి

గుంటూరు వెస్ట్, జనవరి 22, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వపరంగా వివిధ ముఖ్య కూడళ్ళు, ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలు తదితర చోట్ల ఏర్పాటు చేసిన 14వేల సిసిటివి కెమెరాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. సిసిటివి ప్రాజెక్టు, డాక్యుమెంట్ అప్లోడ్ ఫర్ ఏజెంట్ స్పేస్, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్సన్ అంశాలపై గురువారం ఎపి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతి భద్రతలను కాపాడేందుకు ముఖ్యంగా నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ట్రాఫిక్ ఉల్లంఘనలు తదితరం అందుపు చేసేందుకు సిసిటివి కెమెరాలను రియల్ టైం గవర్నెస్ కేంద్రంతో అనుసంధానించి నిరంతరం పర్యవేక్షించడం జరుగుతోందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్



అన్సారియా, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కె.మయూరి, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి పి.మురళీధర్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, ఎం.టి.ఎం.సి అదనపు కమిషనర్ హేమ మాలిని తదితరులు పాల్గొన్నారు.


## సీనియర్ అసిస్టెంట్ సేవలు ప్రశంసనీయం

**అర్జీదారుల సమస్యలను పరిష్కరించడంలో దిట్ట.ఎల్లవేళలా ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉంటూ.**

**వట్టిచెరుకూరు, జనవరి 22, ప్రభాతవార్త:** ఉద్యోగంలో అలసత్వం లేకుండా తన విధుల పట్ల



బాధ్యతగా నడుచుకుంటూ ఉద్యోగ ధర్మాన్ని పాట ిస్తున్న అధికారిని మండల ప్రజలు మెచ్చుకుంటు న్నారు. వట్టిచెరుకూరు త ా న ే ల ్ద ా ర ్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా కొప్పుల విజయ్ కుమార్ విధులు నిర్వహిస్తున్నాడు. ఈ అధికారి ప్రతి విషయంలోనూ బాధ్యతగా వ్యవహరిస్తుంటారని మండల ప్రజలు ఈ విధంగా తెలియ జేస్తున్నారు..ప్రభుత్వ కార్యాలయానికి సంబంధిత సిబ్బంది కూడా సమయానికి హాజరుకాని సమయం అది. అయితే ఈ ఉద్యోగి మాత్రం ప్రభుత్వ కార్యాలయానికి రావాల్సిన సమయానికి అర గంట ముందుగానే హాజరవుతాడు. కార్యాలయం తెరువబడే నిర్ణీత సమయం చూసుకొని తానే స్వయంగా ఆఫీస్ తాళం తీసి విధులు ప్రారంభిస్తాడు. వివిధ పనుల్లో భాగంగా మండల కార్యాలయానికి వచ్చే వారితో శ్రద్ధగా మాట్లాడి, వారు ఏ పని నిమిత్తం వచ్చారో తెలుసుకుని స్థానిక తహసిల్దార్ ఆదేశాలతో వారికి చేయవలసిన పనిని వెంటనే చేసి పంపిస్తాడు. లేదంటే తగు సమయం కోరి అర్జీదారులు నిరుత్సాహ పడకుండా తర్వాత పనిచేసి పంపించడం ఇతని నైజం. వివిధ పనులపై అతని వద్దకు వచ్చిన మండల ప్రజలు అసహనానికి గురికాకుండా సంతోషంగా వెళుతుంటారు. ప్రజలతో మృదువుగా మాట్లాడుతూ, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చెబుతూ తాను చేయాల్సిన పని మిగిలి ఉంటే దానిని త్వరితగతిన చేసి పంపటంతో అతనిని ప్రజలు పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. మండల పరిధిలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీలో ఎక్కడ జాప్యం లేకుండా పారదర్శకమైన సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన వెబ్ ల్యాండ్, మ్యూటేషన్ ప్రక్రియలను క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వేగవంతం చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాడు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ గడువులోగా పరిష్కరించడంలో తహసిల్దారుకు సహాయపడుతూ సమస్యను పరిష్కరిస్తున్నారు. ఇలాంటి వ్యక్తి మా మండల తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తించడానికి రావడం చాలా గర్వంగా ఉందని మండల ప్రజలు అంటున్నారు.



గురువారం గుంటూరు కు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ని బొమ్మిడాల నగర్ లో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్ద కలిసి ఘన స్వాగతం పలికిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దేగల ప్రభాకర్.
**(గుంటూరు వెస్ట్, జనవరి 22, ప్రభాతవార్త)**

## ఎల్‌జి నుంచి 2026 బీఈఈ స్టార్ రేటెడ్ ఏసిలు

**విజయవాడ, జనవరి 22, ప్రభాతవార్త :**

2026 బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫీషియన్సీ స్టార్ రేటింగ్ ప్రమాణాలను పూర్తిగా పాటించే ఎయిర్ కండీషనర్ల శ్రేణిని ప్రవేశపెట్టినట్లు ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా లిమిటెడ్ కోఛీఫ్ సేల్స్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ సంజయ్ ఛిత్కారా తెలిపారు. అధునాతనమైన ఎయిర్ కండిషనింగ్ సొల్యూషన్ తో వినియోగదారులకు అత్యుత్తమ కూలింగుతో పాటు విద్యుత్తు, సొమ్ము ఆదా అవుతుందన్నారు.

## ఆధునిక తెలుగుభాషకు పునాదివేసిన గిడుగు రామ్మూర్తి

**తెనాలి టౌన్ జనవరి22(ప్రభాతవార్త):** తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు, భాషా వేత్త, సంఘసంస్కర్త,దివంగత గిడుగు రామ్మూర్తి 86వ వర్ధంతిని అభ్యుదయ కళాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఇస్కఫ్ కార్యాలయంలో నిర్వహించిన గిడుగు రామ్మూర్తి వర్ధంతి కార్యక్రమంలో పలువురు తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు




ప్రసంగిస్తూ, గిడుగు రామ్మూర్తి తెలుగుకు వెలుగునిచ్చిన మహనీయుడని,తెలుగు భాషకు దశ,దిశా నిర్దేశించిన భాషా వైతాళికులు గిడుగు రామ్మూర్తిఅని కొనియాడారు. దర్శకులు దేవిశెట్టి క్రిష్ణారావు మాట్లాడుతూ,తెలుగు రాష్ట్రాల్లో తెలుగు భాషకు పెను ప్రమాదం పొంచి ఉందనీ, తెలుగు భాషను బతికించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సూచించారు.సోమారౌతు శ్రీనివాసరావు మాట్లాడుతూ,మాతృభాష తీయ్యదనం, తెలుగు భాషలో ఉన్న సొగసులు,పద్య నాటికలు,భాషాప్రక్రియలు, అష్టావధానాలు మరే భాషలోనూ లేవని, మాతృభాషలో పట్టుఉంటే ఇతర భాషలు తేలిగ్గా వస్తాయని, భాష పై ఉద్యమాలు తేవాలని ప్రతి ఒక్కరు భాష కోసం నడుము కట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు.తెలుగు భాష గేయాలను బెల్లంకొండ వెంకట్ ఆలపించారు.ఈకార్యక్రమంలో బొల్లిముంత కృష్ణ మాష్టర్, మార్కండేయులు ఒతుకోలు, రామరాజు,రీహన్ తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు

కాకుమాను జనవరి22(ప్రభాతవార్త ): మండల పరిధి కొండపాటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవస్థాన హుండీల లెక్కింపు గురువారం దేవదాయ శాఖ బాపట్ల ఇన్స్పెక్టర్ ఎమ్. గోపి, ఇ ఓ జక్కా. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది.గత నాలుగున్నర నెలల రూ. 5,27,530/ ఆదాయం వచ్చినట్లు ఇఓ శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి మువ్వా నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ మరియు సభ్యులు, గ్రామ పెద్దలు తోట. ఫణి, రామినేని. రాంబాబు, భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ కి చెందిన బి.వి. బాపారావు మరియు సి జి జి బి బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## దంత సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

### -డాక్టర్ రవి రాకేష్ దేవ్

పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త: ప్రతి వ్యక్తి దంత సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ సూచించారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో గురువారం మిస్సింగ్ టీత్ పరిష్కార సేవలు-దంత ప్రతిష్ఠాపన ఇంప్లాంట్ సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాకేష్ దేవ్ మాట్లాడుతూ




దంతాలకు సంబంధించి ఏ ఇబ్బంది కలిగినా తక్షణమే వైద్యుల సలహా తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత ఆరోగ్యంలో దంత సంరక్షణ ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. నోటీ ఆరోగ్యం మొత్తం ఆరోగ్యంతో ముడిపడి ఉంటుందని పలువురు నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైనట్లు చెప్పారు. దంతాలు లేకపోవడం వల్ల ఆహారాన్ని నమిలే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. తద్వారా భవిష్యత్తులు జీర్ణ క్రియ సమస్యలు ఏర్పడతాయన్నారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. స్థానిక రవి దంత వైద్యశాలలో నిరుపేద వృద్ధులు 11మందికి ఉచితంగా కట్టుడుపళ్ళు అమర్చేందుకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ముందుకు వచ్చినట్లు నిర్వాహకులు చెప్పారు. వీరికి కొలతలు తీయడం జరిగిందన్నారు. మరో వారం, పది రోజుల్లో దంతాలను అమర్చనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి యాసం వీరయ్య, నన్నపనేని బాలకృష్ణ, అంబటి వెంకటేశ్వరరావు, కొత్తమాసు రామకృష్ణ, నారాయణం మేఘనాథ్, నన్నపనేని రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### -తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్

పొన్నూరు, జనవరి 22,ప్రభాతవార్త: మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ కోరారు. మండలంలో మొదటి విడత రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు డ్రాఫ్ట్ పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ స్వయంగా పాల్గొని పరిశీలించారు. మొదటి విడత రీ సర్వే జరిగిన గ్రామాలైన దండ మూడి(514), పచ్చలతాడిపర్రు(543) డ్రాఫ్ట్ పాసుపుస్తకాలు ప్రభుత్వం నుంచి వచ్చాయన్నారు. వీటిని ఆయా రైతులకు అందజేసి డ్రాఫ్ట్ పాసుపుస్తకంలో రైతులు వివరాలను సక్రమంగా



ఉన్నాయా...?లేదా...?అనే విషయాలను సరిచూసి రైతుల యొక్క ఈకెవైసి ద్వారా అన్నీ సక్రమంగా ఉంటే ఈపాసుపుస్తకానికి సిఫారసు చేసి ఈ పాసుపుస్తకాన్ని తెప్పించి అందించడం జరుగుతుందన్నారు. రైతులు కూడా తమ సిబ్బంది మీ ఇంటికి వచ్చినప్పుడు సహకరించి వివరాలను సరిచూసుకొనే విధంగా సహకరించాలని తహశీల్దార్ కోరారు. వచ్చే నెల ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా పట్టాదారు పాసుపుస్తకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ ఆలేటి మాధవి, మండల సర్వేయర్ అడపాల సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, విఆర్వో శ్రీనివాసరావు తదితరులున్నారు.

# ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో దూసుకుపోతున్న అల్కరాజ్

## బాంబ్రీ జోడీ నిష్క్రమణ




**న్యూఢిల్లీ:** కెరీర్ గ్రాండ్‌స్లామ్‌ను పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రపంచ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో యానిక్ హాన్ఫ్‌మాన్‌తో జరిగిన ఉత్కంఠభరితమైన 78 నిమిషాల ప్రారంభ సెట్‌లో బ్రేక్ డౌన్ నుండి బయటపడి తన రెండవ వరుస సెట్ల విజయాన్ని నమోదు చేశాడు. ఇదే సమయంలో మిక్స్‌డ్ డబుల్స్‌లో యుకీ భాంబ్రి జోడీ తొలి రౌండ్‌లోనే నిష్క్రమించింది. పురుషుల డబుల్స్‌లో శ్రీరామ్ బాలాజీ రెండో రౌండ్‌కు చేరుకున్నాడు. అల్కరాజ్ గురువారం మెల్‌బోర్న్‌లో హాన్ఫ్‌మాన్‌పై 2 గంటల 44 నిమిషాల్లో 7-6 (4), 6-3, 6-2 తేడాతో తన రెండవ విజయాన్ని సాధించాడు. హాన్ఫ్‌మాన్ మొదటి సెట్‌లో 3-1తో ఆధిక్యంలో ఉండి, 5-5తో రెండు బ్రేక్ పాయింట్ల్లోతో ఉండగా, అల్కరాజ్ తన కెరీర్‌లో అత్యంత కఠినమైన మొదటి సెట్‌ను ఆడాడు. తరువాత రాడ్ లావర్ అరీనాలో అల్కరాజ్ నాలుగు వరుస పాయింట్లను సాధించే ముందు టైబ్రేక్‌లో 4/3 ఆధిక్యాన్ని సాధించాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కు చెందిన భాంబ్రీ-నికోల్ మెలిచార్ మార్టినెజ్ జోడీ తొలి రౌండ్‌లోనే ఓడిపోయింది. ఈ ఇండోఅమెరికన్ ద్వయం ఆరో సీడ్ టిమ్ పుట్జ్-జాంగ్ షుయ్ జోడీపై 4-6, (3) 6-7 తేడాతో ఓడిపోయింది. ఇక శ్రీరామ్ బాలాజీ కూడా పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌కు భాగస్వామి నీల్ ఒబెర్లీట్నర్‌తో కలిసి దూసుకెళ్లాడు. ఇండోఆస్ట్రేలియా జంట జోర్డాన్ థాంప్సన్ మరియు పియరీ హెర్బెట్‌పై 7-6 (4), 3-6, 7-6 (8) తేడాతో విజయం సాధించింది.

# టాటా స్టీల్ చెస్ టోర్నీలో గుకేశ్ తొలి విజయం

## అర్జున్ మొదటి ఓటమి




**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ టోర్నమెంట్ 2026లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ రౌండ్ 5లో మొదటి విజయాన్ని నమోదు చేయగా, ఐదవ రౌండ్‌లో ఎరిగైసి అర్జున్ తన తొలి ఓటమిని చవిచూశాడు. ఓడించి, గుకేష్ గురువారం 51 ఎత్తుగడల పాటు జరిగిన ఈ పోరులో గుకేష్ తన ప్రత్యర్థి డైవాన్ న్గుయెన్ చేసిన తప్పిదాన్నే సద్వినియోగం చేసుకుని అతన్ని ఓడించి ఐదు రౌండ్లలో 3 పాయింట్లకు చేరుకున్నాడు. గత సంవత్సరం టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలిచిన గుకేష్, టోర్నమెంట్‌లో వరుసగా నాలుగు డ్రాలతో తన ప్రచారాన్ని ప్రారంభించాడు. అతను జావోఖిర్ సిందరోవ్, జోర్డెన్ వాన్ ఫారెస్ట్, అర్జున్ ఎరిగైసి, ప్రజ్ఞానంద రమేష్‌బాబులతో ఒక్కొక్కటి డ్రాగా ఆడాడు.

ఐదవ రౌండ్‌లో గుకేష్ ఒక ముఖ్యమైన విజయాన్ని నమోదు చేశాడు. ఐదవ రౌండ్‌లో హోమ్ ఫేవరెట్ అనిష్ గిరి చేతిలో ప్రజ్ఞానంద వైట్ పావులతో డ్రాగా ముగిసింది. అలాగే అర్జున్ నోడిర్బెక్ అబ్దుసత్తోరోవ్‌లపై వరుసగా రెండు ఓటములతో తన ప్రచారాన్ని ప్రారంభించిన ఇప్పుడు వరుసగా మూడు గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. అర్జున్ ఐదవ రౌండ్‌లో తెల్లటి పావులతో వ్లాదిమిర్ ఫెడోసీవ్ చేతిలో తన తొలి ఓటమిని చవిచూశాడు.











## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# రన్స్ మోనార్క్‌లు


## టాప్ 5 లో స్మృతి మంధాన

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో పరుగుల వరద పారించడం అతి కొద్ది మందికే సాధ్యపడుతుంది. డబ్ల్యూపిఎల్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన పలువురు బ్యాటర్లు తమ తమ జట్ల గెలుపునకు కీలకమయ్యారు. ఇటువంటి టాప్ 5 జాబితాలో భారత్‌కు చెందిన స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన కూడా ఉంది. డబ్ల్యూపిఎల్ చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించి అగ్రస్థాయిలో ఉన్న రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన జార్జియా వోల్ పేరిట ఉంది. లక్నోలో (2025) రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో యుపి వారియర్జ్ తరపున ఆమె 56 బంతుల్లో అజేయంగా 99 పరుగులు చేసి 12 పరుగుల తేడాతో మ్యాచ్‌ను గెలిపించింది. ఆమె ఇన్నింగ్స్‌లో 17 ఫోర్లు మరియు ఒక సిక్సర్ ఉన్నాయి. బ్రాబోర్న్ స్టేడియంలో గుజరాత్ జెయింట్స్‌తో (2023) జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడుతున్నప్పుడు న్యూజిలాండ్ ఆల్ రౌండర్ సోఫీ డివైన్ కేవలం ఒక పరుగు తేడాతో సెంచరీ మిస్ చేసుకుంది. 189 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, డివైన్ కేవలం 36 బంతుల్లో 99 పరుగులు చేసింది. ఆమె తొమ్మిది ఫోర్లు, ఎనిమిది సిక్సర్లతో బెంగుళూరు ఎనిమిది వికెట్ల తేడాతో విజయం సాధించడంలో సహాయపడింది. ముంబైలోని బ్రాబోర్న్ స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో (2023) జరిగిన మ్యాచ్‌లో యుపి వారియర్జ్ తరపున ఆస్ట్రేలియా ప్లేయర్ అలిస్సా హీలీ 47 బంతుల్లో 96 పరుగులు చేసి అజేయంగా నిలిచింది. ఆమె 18 ఫోర్లు మరియు ఒక సిక్సర్‌తో యుపి వికెట్ కోల్పోకుండా 139 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో యుపి వారియర్జ్‌తో (2025) జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ తరపున ఆస్ట్రేలియా ప్రొఫెషనల్ క్రికెటర్ బెత్ మూనీ 59 బంతుల్లో అజేయంగా 96 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఐదు వికెట్లకు 186 పరుగుల భారీ స్కోరు చేసింది. మూనీ 17 ఫోర్లు కొట్టి కేవలం నాలుగు పరుగుల తేడాతో తన సెంచరీని కోల్పోయింది. గుజరాత్ 81 పరుగుల తేడాతో గెలిచినందున ఆమెను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేశారు. డబ్ల్యూపిఎల్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ల జాబితాలో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కెప్టెన్ స్మృతి మంధాన ఐదవ స్థానంలో ఉంది. నవీ ముంబైలో ఢిల్లీ క్యాపిటల్స్‌తో (2026) జరిగిన మ్యాచ్‌లో ఆమె 96 పరుగులు చేసి 74 నిమిషాలు అద్భుతంగా ఆడింది. బెంగుళూరు గ్రేస్ హారిస్‌ను ఒక పరుగు కోసం ప్రారంభంలోనే కోల్పోయింది. కానీ మంధాన మరియు జార్జియా వోల్ కలిసి జట్టును పెద్ద విజయానికి నడిపించారు.

## ఇండోనేసియా మాస్టర్స్

# క్వార్టర్స్‌లోకి సింధు, లక్ష్య






**న్యూఢిల్లీ:** రౌండ్‌ఆఫ్16 మ్యాచ్‌లలో వరుస గేమ్‌ల విజయాలు సాధించడం ద్వారా భారత షట్లర్లు పివి సింధు, లక్ష్య సేన్ ఇండోనేషియా మాస్టర్స్ 2026 క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించారు. జకర్తాలో గురువారం నాడు అరగంటకు పైగా జరిగిన పోటీలో లక్ష్య 21-10, 21-11 తేడాతో హాంకాంగ్‌కు చెందిన జాసన్ గుణవన్‌పై విజయం సాధించాడు. అలాగే రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత అయిన సింధు 43 నిమిషాల్లోనే ముగిసిన ప్రీక్వార్టర్ ఫైనల్‌లో సుపరిచితమైన ప్రత్యర్థి డెన్మార్క్‌కు చెందిన లైన్ క్జెర్‌ఫెల్ట్‌పై 21-19, 21-18 తేడాతో విజయం సాధించింది. ఇప్పటివరకు జరిగిన ఆరు హోరా హోరీ మ్యాచ్‌ల్లో డేన్ క్రీడాకారిణిపై సింధు ఐదవ విజయం సాధించింది. ఈ ఫలితంతో సింధు ఆరో మహిళా సింగిల్స్ క్రీడాకారిణిగాను, మరియు కెరీర్‌లో500 విజయాలు సాధించిన తొలి భారతీయురాలిగా నిలిచింది. ఇప్పటివరకు 732 మ్యాచ్‌లు ఆడిన ఆమె విజయ శాతం 68.3 గా ఉంది. సింధు తదుపరి టోర్నమెంట్ టాప్ సీడ్ మరియు ప్రపంచ 4వ ర్యాంక్‌లో ఉన్న చైనాకు చెందిన చెన్ యు ఫీతో తలపడనుంది. సింధు మరియు ఫీ ఇప్పటివరకు 13 సార్లు తలపడ్డారు. మరియు మొత్తం రికార్డులో 7-6తో స్వల్ప ఆధిక్యంలో ఉన్నారు. ఫీ పై భారత క్రీడాకారిణి చివరి విజయం 2019లో సాధించింది.



# అఫ్ఘాన్‌దే టి20 సిరీస్

## వెస్టిండీస్‌పై 39 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** వచ్చే నెలలో జరిగే టీ20 ప్రపంచ కప్ కోసం అఫ్ఘానిస్తాన్ జట్టు సిద్ధమవుతున్న సమయంలో మిస్టరీ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రెహమాన్ హ్యాట్రిక్ సాధించాడు. వెస్టిండీస్ పై జరిగిన మ్యాచ్ లో 39 పరుగుల తేడాతో గెలుపొందింది. తొలి మ్యాచ్‌లో 38 పరుగుల తేడాతో ఓడిపోయిన వెస్టిండీస్ 18.5 ఓవర్లలో 150 పరుగులకే ఆలౌటైంది. ముజీబ్ 21 పరుగులకు 4 వికెట్లు పడగొట్టి టీ20ల్లో హ్యాట్రిక్ సాధించిన మూడో అఫ్ఘన్ బౌలర్‌గా నిలిచాడు. వెస్టిండీస్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న తర్వాత, దర్విష్ రసూలి తన అర్ధ సెంచరీని 39 బంతుల్లో 68 పరుగులు చేయగా, సెదికుల్లా అటల్ 53 పరుగులు చేశాడు. దీంతో అఫ్ఘనిస్తాన్ 4 వికెట్లకు 189 పరుగులకు పరిమితమైంది. ముజీబ్ ఎవిన్ లూయిస్‌ను లెగ్‌బిఫోర్ వికెట్‌కు ట్రాప్ చేసి, జాన్సన్ చార్లెస్‌ను అవుట్ చేశాడు. దీంతో వెస్టిండీస్ 8 ఓవర్లలో మూడు వికెట్లకు 38 పరుగులు మాత్రమే చేసింది. టాప్ స్కోరర్ కెప్టెన్ బ్రాండన్ కింగ్ (50) లాంగ్‌ఆన్‌లో ఔట్ అయ్యాడు. తర్వాత క్వెంటిన్ సాంప్సన్‌ను క్లీన్ బౌల్డ్ చేయడం ద్వారా 4 వికెట్లు పడగొట్టాడు. షిమ్రాన్ హెట్మేయర్ (46) రాణించాడు. అయితే ఫజల్హాక్ ఫరూఖీ (2) భారీ షాట్ కొట్టడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. ఫాస్ట్ బౌలర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ 20 పరుగులకు 2 వికెట్లు పడగొట్టగా, ఫరూఖీ 11వ ర్యాంకర్ రామన్ సిమండ్స్‌ను అవుట్ చేసి, ఇంకా ఏడు బంతులు మిగిలి ఉండగానే అఫ్ఘనిస్తాన్‌కు సిరీస్‌ను కైవసం చేసుకున్నాడు. అలాగే అఫ్ఘనిస్తాన్ ఓపెనింగ్ జోడీ రహ్మానుల్లా గుర్బాజ్ (1), ఇబ్రహీం జాద్రాన్ (22) పవర్ ప్లేలోనే నిష్క్రమించారు. కానీ రసూలి, అటల్ పేస్, స్పిన్ రెండింటిలోనూ ఆధిపత్యం తో 115 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఒమర్జాయ్ అజేయంగా 26 పరుగులు చేయగా, స్పిన్నర్ గుడకేష్ మోతీ చివరి ఓవర్లో 19 పరుగులు చేశాడు.

# 78% క్షీణించిన ఇండిగో నికర లాభం




**న్యూఢిల్లీ,జనవరి 22:** ఇండిగోమాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ రూ.549.1 కోట్ల నికరలాభం సాధించింది. గత ఏడాది ఇదేకాలంలో రూ.2448.8 కోట్ల లాభంతో పోలిస్తే 78శాతం క్షీణించింది. కొత్తగా వచ్చిన లేబర్‌కోడ్‌లు గత ఏడాది డిసెంబరులో తలెత్తిన విమాన సర్వీసుల లోటుపాట్లు వంటివి నికరలాభాలపై ప్రభావంచూపించాయి. కొత్త కార్మికచట్టాల అమలుకు రూ.969కోట్లు కార్యకలాపాల అంతరాయాల కారణంగా రూ.577 కోట్లు ఖర్చుయిందని కంపెనీ ఎక్స్ఛేంజిలకు నివేదికిచ్చింది. ఈ త్రైమాసికంలో రూ.1546 కోట్లు అదనపు భారంపడిందని కంపెనీ వెల్లడించింది.ఇక కరెన్సీ లావాదేవీలకు సంబంధించి డాలర్‌ఆధారిత భవిష్యత్తు చెల్లింపులకోసం రూ.1035కోట్లను డిసెంబరు త్రైమాసికంలో మినహాయించినట్లు ఇండిగో వెల్లడించింది. మొత్తం రాబడులు రూ.24,540.6 కోట్లుగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో రూ.22,992.8 కోట్లతోపోలిస్తే కొంతమేర మెరుగుపడింది. ప్రయాణీకులకు గుడ్‌విల్ గెశ్చర్‌కింద టికెట్‌కు పదివేలు చెల్లించింది. డిజిసిఎ ఇండిగోకు రూ.22 కోట్ల జరిమానా విధించడంతోపాటు రూ.50 కోట్లు బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని ఆదేశించింది. ఫిబ్రవరి 10వరకూ శీతాకాలం షెడ్యూలులో 10శాతం కోతపెట్టింది. ఈ ప్రభావం డిసెంబరుత్రైమాసిక ఫలితాల్లో కనిపించింది. మరో త్రైమాసికంలోకూడా ఈ ప్రభావం కనిపిస్తుందని ఇండిగో మాతృసంస్థ ప్రకటించింది.



## రికార్డు పతనం నుంచి

# స్వల్ప రికవరీ

## 91.60కి చేరిన డాలర్ వర్సెస్ రూపాయి

**ముంబయి, జనవరి 22:** రికార్డు స్థాయి కనిష్టంనుంచి నుంచి భారత రూపాయి గురువారం రికవరీ అయింది. గ్రీన్‌లాండ్‌కు సంబంధించిన అంతర్జాతీయ ఉద్రిక్తతలు తగ్గడంతో మార్కెట్ సెంటిమెంట్‌కు కొంత ఊరట లభించింది. ఫలితంగా డాలర్‌తో రూపాయి మారకం విలువ 11 పైసలు బలపడి 91.60 వద్ద ట్రేడ్ అవుతోంది. సమీప భవిష్యత్తులో రూపాయి ఒడిదొడుకులు కొనసాగే అవకాశం ఉన్నప్పటికీ, ఇటీవలి కాలంలో ఉన్నంత వేగంగా పతనం ఉండకపోవచ్చని డీబీఎస్ బ్యాంక్ అంచనా వేసింది. డీబీఎస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ ఎకనమిస్ట్ రాధికా రావు మాట్లాడుతూ అంతర్జాతీయ, దేశీయ అంశాలు కలిసి రూపాయిపై ఒత్తిడి పెంచాయని తెలిపారు. ప్రపంచ మార్కెట్లలో భయాలను సూచించే వీఐఎక్స్ సూచీ పెరగడం, అంతర్జాతీయంగా భౌగో ళిక రాజకీయ ఉద్రిక్తతలు, బాండ్ ఈల్డ్స్ పెరగడం వంటివి రూపాయిని బలహీనపరిచాయి. ఈ నేపథ్యంలో గ్రీన్‌లాండ్ ఉద్రిక్తతలు తగ్గడం మార్కెట్లకు ఊరటనిచ్చే అంశంఅని ఆమె వివరించారు. మరోవైపు యూరోపియన్ యూనియన్‌తో కీలక వాణిజ్య ఒప్పందం వచ్చే వారం ఖరారయ్యే అవకాశం ఉండటం, దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో అమెరికాతో వాణిజ్య చర్చలపై సానుకూల సంకేతాలు రావడం కూడా మార్కెట్లకు కలిసొచ్చే అంశాలుగా ఉన్నాయి. దేశీయంగా ఆర్థిక వృద్ధి బలంగా ఉన్నప్పటికీ రూపాయి ఒత్తిడికి గురవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు త్రైమాసికాల్లో సగటు వృద్ధి 8 శాతంగా నమోదైంది. మొత్తం ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 7.5 శాతానికి పైగా ఉంటుందని అంచనా. విదేశీ పెట్టుబడులు తరలిపోవడం ప్రధాన ఆందోళనగా మారింది. ఈక్విటీ మార్కెట్ల నుంచి ఈ ఏడాది ఇప్పటికే 3 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెనక్కి వెళ్లాయి. దీంతో కరెంట్ అకౌంట్ లోటు జీడీపీలో 1.01.2 శాతం వద్ద అదుపులోనే ఉన్నప్పటికీ, మూలధన ప్రవాహాలపై ఒత్తిడి తప్పదని డీబీఎస్ అంచనావేసింది.

# బ్యాంకులకు 4 రోజులు సెలవులు!

**న్యూఢిల్లీ, జనవరి 22:** కొత్త ఏడాది ప్రారంభమైంది. జనవరి మాసంలో ఏదైనా వస్తువులు కొనుగోలు చేయాలంటే సంక్రాంతి పండగకు ఊరు వెళ్లి వచ్చిన తర్వాత చూసుకోవచ్చని భావించే వారికి బ్యాంకులనుంచి వరుస సెలవులు కొంత ఆటంకం కలిగిస్తున్నాయి.




ఎందుకంటే బ్యాంకులకు వరుసగా నాలుగు రోజులు సెలవులు రానున్నాయి. జనవరి 24 నుంచి 27వ తేదీ వరకు వరుసగా బ్యాంకులు మూతపడనున్నాయి. ఈనెల 24న నాలుగో శనివారం, 25న ఆదివారం, 26న గణతంత్ర దినోత్సవం, 27న సమ్మె కారణంగా బ్యాంకులు బంద్. ఆర్థిక లావాదేవీల నిమిత్తం వినియోగదారులు కాస్త అలర్ట్ అయి బ్యాంక్ పనులను చూసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. 24 నుంచి 26వ వరకు బ్యాంకు సెలవులంటే ఒకే.. కానీ 27న బ్యాంకుల బంద్ ఎందుకనే ప్రశ్న సర్వత్రా ఉత్పన్నమవుతోంది. తమకు వారంలో ఐదు పనిదినాలు కల్పించాలని బ్యాంక్ సిబ్బంది కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నారు. అందులో భాగంగా ఆరోజున దేశవ్యాప్తంగా బ్యాంక్‌ల బంద్‌కు పిలుపునిచ్చాయి బ్యాంకింగ్ సంఘాలు. ఈ విషయమై గతంలోనే బ్యాంక్ ఉద్యోగులు పలుమార్లు సమ్మె చేపట్టారు. చర్చలు జరిగినా వారి డిమాండ్ మాత్రం నేటికీ నెరవేరలేదు. ఈక్రమంలోనే మంగళవారం మరోసారి సమ్మెకు దిగనున్నారు. విదేశీ మారక ద్రవ్య మార్కెట్, ద్రవ్య మార్కెట్, స్టాక్ ఎక్స్ఛేంజీలు శనివారాల్లో పని చేయవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు సైతం శనివారం పని చేయవు. ఈ నేపథ్యంలో బ్యాంకులు వారంలో ఐదు రోజులు పని దినాలను ఎందుకు అమలు చేయవని కేంద్రాన్ని యఎఫ్‌బీయూ(యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్) సూటిగా ప్రశ్నిస్తోంది.

# డిఎల్‌ఎఫ్ నికరలాభం 1203.36 కోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 22:** రియాల్టీ దిగ్గజం డిఎల్‌ఎఫ్ గురువారం మూడోత్రైమాసికంలో నికరలాభం రూ.1203.36 కోట్లు ఆర్జించినట్లుప్రకటించింది. గత ఏడాది 1058.73 కోట్లకంటే 14శాతంపెరిగినట్లు ప్రకటించింది. త్రైమాసికం వారీగాకూడా




రెండుశాతంపెరిగింది. కంపెనీ రాబడులు కూడా 32శాతంపెరిగి 1528.71 కోట్లనుంచి 2020.22కోట్లకు చేరాయి. రాబడులు క్రమానుగతంగా రాబడులు 23 శాతంపెరిగినట్లు ప్రకటించింది. మంచి బిజినెస్ జరగడంతోపాటు రికార్డు వసూళ్లు ఈత్రైమాసికంలో సంస్థను పటిష్టంచేసింది. తొమ్మిదినెలల కాలంలో పటిష్టమైన ప్రగతినిసాధించినట్లుప్రకటించింది నగదు మిగులు రూ.3876 కోట్లుగా ఉందని ఈత్రైమాసికంలో మేం లక్ష్యాలు సాధించామన్నారు. స్థూల రుణస్థాయి కూడా జీరో చేసుకోగలిగామన్నారు. నికరంగా మా నగదు స్థాయి రూ.11,660 కోట్లుగా ఉందని కంపెనీ బిఎస్‌ఇ ఫైలింగ్‌లో తెలిపింది. ఈత్రైమాసికంలోనే కొత్తగా రూ.419 కోట్ల అమ్మకాల బుకింగ్‌లు జరిగాయని, వార్షిక లక్ష్యాలను కూడా సులువుగా సాధించుకోగలమన్న ధీమాను కంపెనీ ప్రకటించింది. కొత్త ఉత్పత్తుల ఆఫర్లతోపాటు ఉన్న వాటిని మరింత సమర్థవంతంగా క్లియర్‌చేస్తున్నట్లు డిఎల్‌ఎఫ్ వెల్లడించింది.

## వాణిజ్యం




# 300% పెరిగిన ఎన్పీసిఐ 'భీమ్' యాప్ లావాదేవీలు

**న్యూఢిల్లీ, జనవరి 22:** ప్రభుత్వ స్థాయిలోపని చేస్తున్న చెల్లింపుల యాప్ భీమ్‌పై ప్రజల నమ్మకం పెరుగుతోంది. నెలవారీ లావాదేవీలు గత ఏడాది 300శాతం వృద్ధిని నమోదు చేసాయి. జాతీయ చెల్లింపులసంస్థనుంచి విడుదలయిన భీమ్ సర్వీసెస్ డేటా ప్రకారం భీమ్ యాప్‌లో నెలవారీ లావాదేవీలు గత ఏడాది 165.1 మిలియన్లకు పెరిగింది. గత ఏడాది భీమ్ సగటు నెలవారీ లావాదేవీల పెరుగుదల 14శాతం ఉంది. డిసెంబరు నాటికి మొత్తం రూ.20,854కోట్లపైచిలుకు లావాదేవీలు చేసింది. అంతకుముందు ఏడాదితోపోలిస్తే లావాదేవీల సంఖ్య 390శాతంపెరిగితే లావాదేవీల విలువల్లోకూడా 120శాతానికి పెరిగింది. కస్టమర్లు రోజువారి చిన్నచిన్న చెల్లింపులకు మాత్రమే కాకుండా అధిక విలువలున్న లావాదేవీలకు కూడా భీమ్‌ను ఎక్కువ ఉపయోగిస్తున్నారని తెలుస్తోంది. ఎన్‌పిసిఐ భీమ్ సర్వీసెస్ ఎండి సిఇఒ లలిత్‌నటరాజ్‌మాట్లాడుతూ భీమ్ చెల్లింపుల యాప్ అందరికీ సురక్షితమైన సౌకర్యవంతమైన లావాదేవీలతో అందుబాటులోకి వచ్చిందని, మరింత మెరుగ్గా సెక్యూరిటీ భరిత డిజిటల్ చెల్లింపులుందించేందుకు భీమ్‌ను అప్‌డేట్‌చేసామని,ఇంటర్నెట్ కనెక్టివిటీ తక్కువ ఉన్న ప్రాంతాల్లోకూడా భీమ్ సులువుగా వినియోగించుకోవచ్చని సిఇఒ తెలిపారు.




# నష్టాల నుంచి లాభాల్లోకి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, జనవరి 22:** స్టాక్ మార్కెట్లలో మూడు రోజుల నష్టాలకు గురువారం బ్రేక్ పడింది. దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు, తగ్గుముఖం పట్టిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 397.74 పాయింట్లు పెరిగి 82,307.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 132.4 పాయింట్లు లాభపడి 25,289.9 వద్ద ముగిసింది. యూరోపియన్ యూనియన్ దేశాలపై ఫిబ్రవరి 1న టారిఫ్‌లు విధించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం మార్కెట్లకు కలిసొచ్చింది. గ్రీన్‌లాండ్‌పై నాటోతో భవిష్యత్ ఒప్పందానికి ఒక ఫ్రేమ్‌వర్క్ కుదిరిందని, భారత్‌తో గొప్ప వాణిజ్య ఒప్పందం కుదురుతుందని ఆయన చేసిన వ్యాఖ్యలు కొనుగోళ్లను ప్రోత్సహించాయి. బీఎస్ఈలో అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎస్బీఐ, టాటా స్టీల్ వంటి హెవీవెయిట్ షేర్లలో కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. మరోవైపు, ఇటర్నల్, టైటాన్, మారుతీ సుజుకీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాలతో ముగిశాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ రియల్టీ, కన్జ్యూమర్ డ్యూరబుల్స్ మినహా అన్ని రంగాల సూచీలు లాభాల్లోనే ఉన్నాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్, నిఫ్టీ మీడియా సూచీలు 2 శాతానికి పైగా పెరిగి టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ ఇదే సానుకూల ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 1.34 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.76 శాతం చొప్పున పెరిగాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 1.28శాతం,స్మాల్‌క్యాప్‌సూచీ 1.13శాతం చొప్పున పెరిగాయి. బిఎస్‌ఇలో 2951 కంపెనీలషేర్లు పెరిగాయి. 1280 షేర్లు క్షీణించాయి. 161 కంపెనీలషేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 91.60గా కొనసాగింది. అంతకుముందురోజు 90.65తో పోలిస్తే స్వల్పంగా బలపడింది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఫిబ్రవరి ఐదునాటి సెటిల్మెంట్లు రూ.1,51,469గా నిలిచాయి. కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు ఫ్యూచర్స్ 71స ఎంట్లు నష్టపోయి బ్యారెల్‌కు 64.53 డాలర్లుగా కొనసాగింది. ఫార్మారంగంలో డా.రెడ్డి ల్యాబ్స్ 5.34శాతంపెరిగింది. కంపెనీ నికరలాభం క్షీణించినా షేర్లు దూసుకుపోయాయి. ర్యాడికో ఖైతాన్‌కూడా 5.69శాతం, బ్యాంక్ ఆఫ్ ఇండియా 5.62శాతం, జీ ఎంటరటైన్‌మెంట్స్ 3.86శాతం చొప్పున పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14